# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూన్ 28, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III నంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 7

## MONDAY, THE 28th JUNE, 2004

**12 L.A. I (II) S. VOL-- III No. - 5**

7 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఐదవ రోజు )

## సోమవారము, జూన్ 28, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**28-6-2004**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. ప్రకటన

శ్రీ డి.నాగేందర్‌గారు తన శాసన సభ్యత్వానికి (ఆసిఫ్ నగర్ నియోజకవర్గము) రాజీనామా చేయుట గురించి

5. జీరో అవర్

6. సభా సమక్షములో ఉంచిన పత్రములు

7. సభా కార్యక్రమము

8. 2004 – 2005వ సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ (బడ్జెట్) పట్టికపై సాధారణ చర్చ (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the World Bank's intention to stop the loans in view of State Government policy to completely waive the arrears of loans and the electricity charges to farmers which would burden the Government to the tune of Rs.7500 crores is disallowed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్)Constitution of the Constitution of the: అధ్యక్షా, మేము కూడా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మీ వాళ్లు దానిని డిలేడ్ టైంలో వచ్చింది అన్నారు. But it is purely on time.

MR.SPEAKER: I am sorry, I have not received any more Adjournment Motion. If there is anything you would like to have to say, you can mention in the zero hour.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేము ఆల్‌రెడీ తమకు అడ్జర్న్‌మెంట్ మోషన్ పంపించాము. మీ ఆఫీసు వాళ్లు తీసుకోలేదు. అసెంబ్లీలో కనీసం అడ్జర్న్‌మెంట్ మోషన్స్ కూడా తీసుకోకపోతే ఎలా?

MR.SPEAKER: Devender Goud garu, you are a senior Member. You know the Rules and Regulations. సమయం అనేది ఉంటుంది. సమయంలో మీరు ఇవ్వలేదు. మీకు తెలుసు we will not accept the notice received after 7.30 a.m.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వాచ్ చెక్ చేయించండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్): అధ్యక్షా, అది 5 నిమిషాలు ఫాస్ట్ ఉంది. వెరిఫై చేయించండి.

మిస్టర్ స్పీకర్ : రూల్స్ చాలా క్లియర్ గా ఉన్నాయి. ఉ. 7.30 లోపు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వాలి. అది దాటితే స్టాఫ్ తీసుకోరు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : మూడు నిమిషాల ముందే ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ : సమయం ప్రకారం మీరు ఇచ్చినట్లైతే తప్పనిసరిగా అడ్మిట్ అవుతుంది. I shall look into it. Somebody can come and meet me. I will look into it. Now, I am going on to Question Hour.

(INTERRUPTIONS)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము నిర్ణీత సమయంలోనే ఇచ్చాము. మీరు కావాలంటే వెరిఫై చేయించండి.

MR.SPEAKER: Devender Goud Garu, this is not fair. You have to regulate your office. We have to run the House with some Rules and Regulations. Let us not deviate. Now I am going on to Question Hour.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Rules are very clear. Notice should be given before 7.30 a.m. I am sorry. You cannot insist like that. Devender Goud Garu, this is not fair. I will not allow. You cannot question the Chair. It is not listed. I am sorry. You cannot hold the House like this. You have other avenues.

(INTERRUPTIONS FROM SRI G.KISHAN REDDY)

MR.SPEAKER: Kishan Reddy Garu, you come in a different form. I will allow you. Now, I am going on to the Question Hour.

DR.N.JANARDHANA REDDY: You have to come to our rescue.

MR.SPEAKER: Now, I am going on to the Question Hour. మీరు ఉ. 7.30 లోపు నోటీసు ఇచ్చి ఉంటే నేను తప్పక ఎలవ్ చేసి ఉండేవాడిని.

DR.N.JANARDHANA REDDY: You have to come to our rescue.

MR.SPEAKER: Your Adjournment Motion is disallowed. These are the issues which cannot be discussed here. You could have come to my office.

(INTERRUPTIONS)

MR.SPEAKER: I am sorry. Somebody from your office came and told me పది నిమిషాలు ఆలస్యం అయిందని, నోటీస్ ఎలవ్ చేయాలని చెప్పారు. You could have come and met me. I would have sorted it out. You came late and so you missed the opportunity. I cannot do anything now. We have to follow certain Rules and Regulations. You can raise it in some other form.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: I cannot be blamed for the delay on your part. Please Janardhana Reddy Garu sit down. మీ స్టాఫ్ అక్కడ ఒక మాట చెప్పారు, మీరు ఇక్కడ ఇంకొకటి చెబుతున్నారు. I am not allowing. This is an issue which is purely before the Chair. I am sorry. You have given after the time is over. I cannot help you. Somebody from the TDLP office came and met me. I was here from 7.40 a.m. None of you came and met me. Your office staff came and met me and said that they were late by ten minutes. We have to follow the Rules. Therefore, I did not allow. I am sorry. You cannot do like this. I have to run the House. We have to run the House with certain Rules and Regulations. Do not make this an issue. You try to regulate your office. You could have given notice in time. I would have definitely allowed. One of your Deputy leaders or the whip could have met me.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ఇది చాలా అన్యాయం సార్. మీరు వాచ్ తెప్పించి వెరిఫై చేయండి.

MR.SPEAKER: I am sorry. This cannot be done. ఇది తప్పు. Everything cannot be made an issue. You should cooperate with the Chair. We have to get on to the Agenda. Why do you want to lose your time? Please Janardhana Reddy Garu take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము ఉ. 7.25కి పంపించాము. మీ స్టాఫ్ దానిని తీసుకోలేదు. అందుకని వారు మీ దగ్గరకు ఉ. 7.50కి వచ్చారు.

మిస్టర్ స్పీకర్ : మీరు టైం ప్రకారం నోటీస్ ఇచ్చి ఉండి ఉంటే, అది తప్పకుండా లిస్ట్‌లో వచ్చేది. మనం అసెంబ్లీ వాచ్ టైమింగ్స్‌నే ఫాలో అవుతాము. . How do I explain it to you? Somebody from your office came and met me. It is unfortunate that none of you had come and met me. If the issue is so important, one of the Deputy leaders could have come and met me in my office. I could have sorted it out. But now I will not allow it. I have to run this House with certain Rules and Regulations. I am sorry. Now, I am going on to the Question Hour.

ఉ.8.40

మీరు టైమ్ ప్రకారం ఇవ్వలేదు. మీ ఆఫీస్ వాళ్లు వచ్చి నాకు వచ్చి చెప్పారు అండీ. మీ ఆఫీస్ వాళ్లు ఒకటి చెబుతారు, మీరు ఇక్కడకు వచ్చి ఒకటి చెబుతారు. What can I do if you have come late? What can I do? లేటు అయింది, అడ్మిట్ చేయండి వాళ్లు చెప్పారు. 7.30 వరకే చేస్తాము, ఆ తరువాత చేయలేనని వారికి చెప్పి పంపించాను. ఇప్పుడు మీరు వచ్చి మళ్లీ టైము ప్రకారం ఇచ్చాము అంటే ఎట్లా అండీ, ఐయామ్ సారీ, I could have relaxed if one of you had come and met me. I would have definitely relaxed.

(అంతరాయం)

మీ ఆఫీస్ వాళ్లు వచ్చి చెప్పారు అండీ, ఈ టైమ్ డిస్‌ప్యూట్‌పైన టైమ్ ఎందుకు వేస్టు చేస్తారు అండీ, I have made myself very clear. 7.30 తరువాత వచ్చామని మీ వాళ్లు చెప్పారు అండీ. You have come in late. So you lost the opportunity. జనార్దనరెడ్డిగారు మీ వాళ్లు వచ్చి ఏమి చెప్పారో ఒకసారి అడగండి. ఒకసారి నా మాట వినండి, మీ పార్టీ ఆఫీసు నుంచి వచ్చారు. మాకు 5, 10 నిముషాలు లేటు అయిందండీ, కాబట్టి మీరు అడ్మిట్ చేయండి, మీ కార్యాలయం నుంచి వచ్చి నాకు కలసి చెప్పారు అండీ. I told them that I am sorry. You can go to your party office and check it up with your staff. I am sorry. I will not allow this. You cannot make this an issue here. ఇది జరిగింది మీ పార్టీ ఆఫీసు వాళ్లు వచ్చి చెప్పారు. What can I do if you are late? I am not responsible. ఎ ఒక్క సభ్యుడు కూడా వచ్చి నన్ను కలువ లేదు. You have to listen to me. I have made myself very clear as to what has happened. ఇక్కడకు రాకముందు ఏమేమి జరిగిందో నాయుడుగారు నేను క్లియర్‌గా చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, 7.25కు మా వాళ్లు వచ్చారు,మీ స్టాఫ్ తీసుకోలేదు. మీరు 7.50కి వస్తే మీ దగ్గరకు వచ్చి చెప్పారు. మీరు కూడా లేటు అన్నారు. మీరు ఆ వాచ్ తెప్పించండి,మేము 7.25కు వచ్చాము,మీ వాళ్లు రెఫ్యూజ్ చేశారు. మీ వాళ్లను చెప్పమనండి, ఏ టైముకి మేము వచ్చాము. దానికి మేము ఎబైడ్ అవుతాము.

మిష్టర్ స్పీకర్: నేను చెబుతున్నాను అండీ.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము బ్రతికి వుంటే ఇక్కడకు వచ్చి మాట్లాడుతాము. మమ్ములందరిని చంపే పరిస్థితిలో వుంటే ఇక్కడ ఏమి మాట్లాడే పరిస్థితి ఉండదు. చాలా ఇంపార్టెంటు.

(అంతరాయం)

MR.SPEAKER:This is not correct. ఇది తప్పు అండీ . There are lot of contradictions coming from your side. Somebody from your party office have come and met me. Please do not make this an issue anymore. I am sorry. మొన్న మిగతా వాళ్లు కూడా వచ్చారు, అప్పుడు కూడా ఎలౌ చేయలేదండి. You cannot go on like this. I am sorry. The Leader of the Opposition has made his stand very clear. I am sorry. I cannot help it. I am sorry. Your office should be regulated.

(INTERRUPTIONS)

I am not allowing it. I have to run the House with certain Rules and Regulations. I am not making any exceptions. Do not make it an issue. You cannot hold this House.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి):అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇచ్చినటువంటి సమస్య ప్రాధాన్యం అయితే కావచ్చు. దానికి సంబంధించి మీరు ఫ్లోర్ లీడర్సును మీ చాంబర్సుకు పిలిపించి దానిపైన చర్చించి తొందరగా అవగాహనకు వస్తే బాగుంటుంది. ఎందుకంటే సమయం వృధా అవుతుంది, క్వొశ్చన్ అవర్ అంతా పోతుంది, మొన్న కూడా పోయింది.అలాగా సభా సమయం వృధా కాకుండా తమరు దీని పైన ఖచ్చితమైన డిసిషన్ తీసుకుంటే బాగుంటుందని నా వైపు నుంచి కోరుతున్నాను.

శ్రీ ఎం .అబ్దుల్ గఫూర్(కర్నూలు): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వారి వాయిదా తీర్మానం అంశం, ముఖ్యమైన విషయం కావచ్చు. ఇక్కడ సమస్య మీరు చెప్పిన మాట మీద విశ్వాసం వాళ్లు ప్రకటించకపోతే.......................

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇవి అన్ని వాస్తవాలు,

శ్రీ ఎం .అబ్దుల్ గఫూర్: అధ్యక్షా, మీరు స్పష్టంగా చెబుతున్నారు, 7.50కి 5, 10 నిముషాలు ఆలశ్యం అయినదని చెప్పారుని మీరు చెప్పారు. చెప్పిన తరువాత కూడా విశ్వాసం ప్రకటించకపోతే, వీరు స్పీకర్‌గారి మీద అవిశ్వాసం ప్రకటించినట్లుగా వుంటుంది, దయచేసి రేపు వాళ్లను ముందుగా ఇవ్వమనండి. తప్పనిసరిగా చర్చిద్దాము అభ్యంతరం లేదు, విషయం మీద మాకు ఏమి డిస్‌ప్యూట్ లేదు. కాని స్పీకర్‌గారు చెప్పిన తరువాత ఇంకా గొడవ చేయడం మాత్రం మంచిది కాదు. చాలా ముఖ్యమైన అంశాలు ఉన్నాయి, ప్రశ్నోత్తరాలు తీసుకోండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, నేను విజయవాడ కళాశాల విద్యార్థిని హత్య విషయంలో నేను ఎడ్జెర్నమెంటు మోషన్ 7, 8 నిముషాలు ముందు ఇస్తే, ఆ రోజు కూడా నేను కార్యదర్శిగారి దృష్టికి తీసుకొని వెళ్లాను. ఇది వాస్తవం, కాబట్టి ఆ రకంగా చేస్తాము, తరువాత విషయం కాని అక్కడ జరిగినటువంటి పొరపాటు .......................

MR.SPEAKER: I have to synchronise your watches with the Assembly watch. I have to go by the Assembly watch.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, హౌస్‌లోని వాచ్‌కి ఆ వాచ్‌కి డిఫరెన్సు వున్నది. ఇది చాలా తీవ్రమైన విషయం, మీరు ఆలోచన చేయండి. వారు ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు, ఈ విషయంలో మీరు అనంతపూర్‌కి ఆల్ పార్టీ డిలిగేషన్ పంపించండి.

MR.SPEAKER: Your point is well taken. I am taking the opinion of Sri Kiran Kumar Reddy.

SRI N.KIRAN KUMAR REDDY(Vayalpadu): Rule 38 of the Rules clearly says first hour is reserved for question and answers. But they are disturbing the House every day. They did not give Notice on time. Instead, they are disturbing the House. It is not a good practice. They also worked as Senior Ministers. This is not a good practice. This is sending a wrong message to the people.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా 7.25కి వచ్చామని క్లియర్‌గా చెబుతున్నాను. హౌస్‌లో టైముకి మీ టైమ్‌కి డిఫరెన్సు వున్నది. సభ్యులు కూడా ఇప్పుడు చెప్పారు. నేను మిమ్ములను అడిగాను, మేము ఎన్ని గంటలకు వచ్చాము మీ స్టాఫ్‌ను వెరిఫై చేయమనండి, ఏ టైముకి మేము నోటీసు ఇచ్చాము, కనీసం నోటీస్ తరువాత టైమ్ వేసి రిజక్టు చేయాలికదండి, రిజక్టు కూడా చేయకుండా, మేము తీసుకోమని అంటే ఏమి చెబుతామండీ ఈ హౌస్‌లో. కనీసం మేము నోటీస్‌లు ఇచ్చే అధికారం కూడా మెంబర్సు లేకపోతే, మేము హౌస్‌లోకి ఎందుకు రావాలని అడుగుతున్నాను.

MR.SPEAKER: I am sorry. Let me clarify.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు కూడా కాన్సిడెన్సులోకి తీసుకోవాలి, మీరు తీసుకుంటే, మేము కూడా మీరుచెప్పినట్టు వింటాము కాని, మేము చెప్పేది, మేము ఏ టైములో వచ్చింది, మీరు కొనుక్కోండి. మేము ఏ టైమ్‌లో వచ్చింది, ఏ టైమ్‌లో నోటీస్ ఇచ్చాము, మీరు 7.50కి వచ్చారు, 7.50కి మీకు చెప్పాము. మేము 7.25కి ఇచ్చాము, మీరు ఇప్పుడు వాచ్

తెప్పించండి, సభ్యుడు యొక్క అనుభవం చెప్పారు. వారు అనుభం చెప్పిన తరువాత, తప్పు అని మీరు అంటున్నారు, మీ స్టాఫ్ చేసిన తప్పుకి మీరు మాట్లాడకుండా వుంటే ఎట్లా సర్? మీరు అడగండి.

మిస్టర్ స్పీకర్: నేను మళ్లీ రిఇటరేట్ చేస్తున్నాను, 7.30కి ఈ రోజు జరిగిన ఇస్యూ, 7.30 a.m. is the last time to receive any Adjournment Motion, one hour before the commencement of the Session. Around 7.40, 7.50, ఆ సమయంలో somebody came from the TDLP Office. మీ ఆ ఫీస్ వాళ్లు వచ్చి చెప్పారు. ఆలశ్యం అయిందండీ అయినా మీరు అడ్మిట్ చేయండని నాకు రిక్వెస్టు చేశారు.

ఉ.8.50

He has told me. I am very clear/ What is this? I am telling you very clearly. Somebody from your party office came and requested and I told him very clearly. If the issue is important one of the Members should have come and requested. Unfortunately, it was not done. Now, you are saying that there is diffierence in various watches. I will get it examined.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): సెక్రటరీగారివద్దకు ఎప్పుడు వెళ్లామో చెప్పమనండి.

MR. SPEAKER: I am sorry your representative came in late. The adjournment motion is rejected. You cannot dictate like this when the issue is so clear. It is not done. I am sorry. Mifnister for Legislative Affairs. We are governed by certain rules and regulations.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను విషయంలోకి పోవటంలేదు. తమరు ( మిస్టర్ స్పీకర్ ) మాట్లాడుతూ వారి పార్టీ ఆఫీసునుండి వారి పార్టీ ప్రతిధి మీవద్దకు వచ్చి 'కొద్దిగా ఆలస్యంగా వచ్చాను, తమరిని రిక్వెస్ట్ చేయమన్నారు' అని మిమ్మల్ని అడిగారనే మాట మీరు హౌస్‌లో చెప్పిన తరువాత కూడా, స్పీకర్‌గారు ఒకటికి నాలుగుసార్లు ఈ మాట చెప్పిన తరువాత కూడా వారి మాటను ఖాతరు చేయకుండా 7.25 నిమిషాలకే మా మనిషి వచ్చాడని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఈ దేశంలోగాని, ఈ ప్రపంచంలోగాని రెండు వాచ్‌లు ఎప్పుడూ ఒకటి కావు. స్పీకర్‌గారివద్ద ఉన్న వాచ్‌లోని టైమ్‌ను స్పీకర్‌గారు పరిగణనలోకి తీసుకుంటారు. స్పీకర్‌గారు ఒకటికి నాలుగుసార్లు మీ మనిషి ఆలస్యంగా వచ్చాడు, మీ మనిషి ఆలస్యంగా వచ్చాడని చెప్పిన తరువాత మీరు మీ మనిషిని కనుక్కోకుండా, విచారించే ప్రయత్నం చేయకుండా, మీ కార్యాలయంలో ఉన్నవారిని అడగండంటే అడగకుండా ఈ విధంగా ప్రవర్తించటం సబబా? ఇది మర్యాదా? ఇది నిబంధనలను పాటించినట్లా? మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు చెప్పిన మాటలు అక్కడకు చేరుకోగానే మరిచిపోతే ఎట్లా? పర్మిషన్ తీసుకుని మాట్లాడమని ఎన్నిసార్లు చెప్పినా వారికి అలవాటు కావటంలేదు.

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట): హత్యా రాజకీయాలు ............. (అంతరాయం)

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు శ్రీ ఇ. దయాకరరావు వెల్‌లోకి వచ్చారు)

శ్రీ కె. రోశయ్య: హత్యా రాజకీయాలపై చర్చ వచ్చినప్పుడు ఎవరు హత్యా రాజకీయాలు చేస్తున్నారనేది తేలుద్దాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు కొందరు వెల్‌లోకి వచ్చారు)

శ్రీ కె. రోశయ్య: మేము మాట్లాడేప్పుడు ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వస్తారా? ఇది సబబా? మీదకు వచ్చి గదుముతారా? హత్యా రాజకీయాలు ఎలా జరుగుతున్నాయో అందరికి తెలుసు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారు చెప్పేది చెప్పనీయండి. Let him complete.

శ్రీ కె. రోశయ్య: ఒక బాధ్యత కలిగిన మంత్రిగా, శాసనసభా వ్యవహారాల మంత్రిగా నేను మాట్లాడుతుంటే వెల్‌లోకి వస్తారా?

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ...............

(అంతరాయం)

MR. SPEAKER: I am sorry. I will not allow anybody to speak on this issue. Leader of the Opposition was very clear. వారు చెప్పారు. Please take your seat.

(ఈ సందర్భంగా వెల్‌లోకి వచ్చిన తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులందరూ వెళ్లి తమతమ సీట్లలో ఆసీనులయ్యారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఒక్కసారి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I am not allowing anybody on this issue. Please take your seat. The Leader of the Opposition was very, very clear. I have taken the opinion of everybody. Now, I am going to question-hour. Q.No. 90. K. Prathap Reddy.

శ్రీ కె. రాములు(మెట్‌పల్లి): హౌస్‌లో దయాకరరావుగారి బిహేవియర్ అభ్యంతరకరంగా ఉంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ..............

(అంతరాయం)

MR. SPEAKER: Janardhana Reddy garu it is not good. Please take your seat. Now, Question No.90, Minister for Rural Development.

(Interruptions)

This is a very bad practice. When the Chair has said very categorically please do not make it an issue. Let us go to question-hour. It is very important. We have to complete the business. Now, the issue is closed. You cannot discuss on what the Chair has said. I am not allowing. When I said I am not allowing I will not allow. Do not make it an issue. I am sorry. Please resume your seat. I have called Prathap Reddy garu. Even if the House is not in order you are compelling me to go ahead with the

business. I am sorry. I have to go ahead with Ithe question-hour. We cannot waste time like this. We are governed by certain rufles and regulations. Please resume your seats. Janardhan Reddy garu, let us not go into technicalities.

(Interruptions)

I request all the Members to resume their seats. I have spoken very clearly. Please do not go into it. The Leader of the Opposition has himself made it very clear. It is the same opinion. All of you resume your seats.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### చేర్యాలకు సామాజిక రక్షిత నీటి పథకం మంజూరు

ప్రశ్న సంఖ్య.31 (90)

సర్వశ్రీ కె. ప్రతాప్‌రెడ్డి(చేర్యాల్), జి. ముకుందరెడ్డి (పెదపల్లి)– గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) వరంగల్లు జిల్లాలోని చేర్యాల నియోజకవర్గానికి 1998వ సంవత్సరంలో రూ.40 కోట్ల అంచనా వ్యయంతో సి.పి.డబ్ల్యు.ఎస్.ను మంజూరుచేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆవిధంగా మంజూరైన మొత్తాన్ని కొన్ని ఇతర పథకాలకు మళ్లించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు ప్రాజెక్ట్‌ను నిర్వహించకపోవడానికిగల కారణాలు ఏమిటి?

**గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):**

అ) లేదండీ. ఎమ్.ఎన్. పి. గ్రాంటు క్రింద రూ.8 కోట్ల మొత్తాన్ని మాత్రమే మంజూరుచేయడమయినది.

ఆ) అవునండీ.

ఇ) నిధుల కొరత మూలంగా ప్రాజెక్ట్‌ను ప్రారంభించటం జరగలేదు.

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి: అధ్యక్షా, చేర్యాల నియోజకవర్గం ...............

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా,.............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్రశ్నోత్తరాల సమయం చాలా ఇంపార్టెంట్. I am sorry Janardhana Reddygaru, please take your seat. నేను క్లియర్‌గా చెప్పాను. I have to go ahead with the Question Hour. క్వశ్చన్ అవర్‌లో అన్నీ ఇంపార్టెంట్ ప్రశ్నలు ఉన్నాయి. సభ్యులు చాలామంది ప్రశ్నలు అడిగారు. దీనిని ఇష్యూ చేయకండి. We are governed by certain rules and regulations. Let us not go into technicalities.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): రోజూ ఇదే గొడవైతే ఎట్లా?

MR. SPEAKER: Everyday we are losing Question Hour. I am sorry, I am helpless. I won't allow anybody on this issue.

(అంతరాయం)

శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి: 1983 నుండి 1999 వరకు ఇదే తెలుగుదేశంపార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాని ఈ తెలుగుదేశం పార్టీవారు......................

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ...............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వివేకానందరెడ్డిగారూ, మీరు కూర్చోండి.

శ్రీ కె. రాములు: అధ్యక్షా, ..............

(అంతరాయం)

MR. SPEAKER: I can not run the House like this. The Leader of the Opposition has himself make it very clear. I have clarified. Please do not make it an issue. There cannot be difference with regard to that. It is not fair. I am not allowing. Please resume your seats.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: టెక్నికాలిటీస్ మీద మాట్లాడనీయండి. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పారు. After that I clarified. Devendar Goudgaru, please take your seat. I am not going to allow anybody on this issue.

ఉ. 9.00

SRI N. CHANDRABABU NAIDU: Sir,

(Interruptions)

MR. SPEAKER: It is not good. Please resume your seats. I have called the Leader of the Opposition. Everybody should facilitate smooth functioning of the House. But, it is not done.

SRI T. DEVENDER GOUD:Sir, మాకు చైర్ పైన అపారమైన గౌరవమున్నది. కాకపోతే ఇక్కడున్న సభ్యులు బయట ప్రజలకు ఎందుకోసం ఈ విధంగా చేస్తున్నారన్న విషయం చెప్పాలి. మేమేదో అల్లరి చేస్తున్నామన్న విషయం మీద ఎందుకు చేస్తున్నామన్న సంగతి ఒక రెండు నిమిషాలు తమరు వింటే అర్థమౌతుంది. సార్ మీరు కూడా అపోజిషన్‌లో వున్నారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏ పార్టీ వారైనా సరే ఇక్కడ ఆఫీసులో తెచ్చి ఇచ్చే సాంప్రదాయముంది. అలాగే మా పార్టీకి సంబంధించిన వ్యక్తి కరెక్ట్‌గా ఉదయం 7.25 కు మీ సెక్రటరీ దగ్గరకు తీసుకొచ్చారు. అప్పుడు వారి దగ్గరున్న వాచ్‌లో టైమ్ 7 గంటల 32

నిమిషాలైందని, నిర్ణీత సమయం ఏడున్నర కంటే రెండు నిమిషాలు ఆలస్యమైనందున దానిని తాము తీసుకోజాలమని, స్పీకర్ గారి అనుమతితో మాత్రమే తాము దానిని తీసుకుంటామని అక్కడి సిబ్బంది చెప్పగా ఆ వ్యక్తి స్పీకర్ గారి ఆఫీసును వెతుక్కుంటు అక్కడికి చేరేసరికి పది నిమిషాల టైమ్ పట్టింది. కేవలం రెండు నిమిషాలు మాత్రమే ఆలస్యమైందన్న సాంకేతిక కారణంతో దానిని తీసుకోకపోవడం సమంజసం కాదు అధ్యక్షా. ఈ విధంగా సాంకేతిక కారణాలతో దానిని రిజెక్ట్ చేయడం మంచిదికాదు.kindly clarify us first sir,

MR. SPEAKER: Even after I clarified it you are telling again.

( ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అభ్యంతరాలు)

MR.SPEAKER: No, No.

SRI T. DEVENDER GOUD: Kindly listen to me.

MR. SPEAKER: You cannot go into the subject.

SRI T. DEVENDER GOUD: I will not go into the subject.మా పార్టీ వ్యక్తి అక్కడికి చేరుకున్నప్పుడు ఏడుగంటల 25 నిమిషాలైంది. కాని అప్పుడు అక్కడున్న వాచ్‌లో ఏడుగంటల 32 నిమిషాలైంది. ఈ విధంగా వాచ్‌ల మధ్య టైమ్ తేడాలున్నాయనే సాంకేతిక కారణంతో రిజెక్ట్ చేయడం సమంజసం కాదు సర్. There are two issues in it. One is that he came on time. రెండవది గతంలో కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌లో వున్నప్పుడు అనేక సార్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఉదయం ఎనిమిది గంటల తరువాత కూడా ఇచ్చిన సందర్భాలున్నాయని మా రామకృష్ణుడు గారు కూడా చెబుతున్నారు.

( అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats now. I will let you know about that also. You have stated and your point is well taken. Please resume your seat. I have given you opportunity. Please resume your seats. I am going to Question-Hour. I want to close the issue and no more on this. The Chair has made its stand very clearly. It is not contradicting each other. Your person came late and it is not admitted. One of you should have come if it is so important and urgent. Because it is late I have not admitted it. You have got other avenues and you can avail them. Now, I am going to Question-Hour. I am sorry. When I said no more there is no more on this.

శ్రీ కె. ప్రతాప రెడ్డిః అధ్యక్షా, మా చేర్యాల నియోజకవర్గం వరంగల్ జిల్లాలో ఒక మారు మూల ప్రాంతం . గత 1983 నుండి 1999 వరకు ప్రజలు తెలుగు దేశం పార్టీకి బ్రహ్మరథం పట్టి గెలిపిస్తే ఆ పార్టీ మా నియోజకవర్గ ప్రజలకు చాలా అన్యాయం చేసింది. ఆ పార్టీ ఆ నియోజక వర్గ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల మా నియోజక వర్గం త్రాగు నీరు, సాగు నీరు విషయంలో పూర్తిగా వెనుకబడింది. సాగునీటి విషయం దేవుడెరుగు కాని కనీసం త్రాగు నీటి విషయంలో కూడా గత తెలుగుదేశం ఏమాత్రం శ్రద్ధ చూపనందువల్ల మా నియోజకవర్గ ప్రజలు అనేక ఇబ్బందులనెదుర్కొన్నారు. అయినప్పటికి ఆ ప్రభుత్వం త్రాగునీటి విషయంలో ప్రజలకు మొండి చేయి చూపించింది. 1996వ సంవత్సరంలో CPWS Scheme ద్వారా కాకతీయ కాలువ నుండి పైపులైనులు వేసి త్రాగునీటి వసతి కల్పించడానికి ఒక ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. కాని మరి కొన్ని సంవత్సరాల తరువాత అంటే 1999లో మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ ద్వారా ఆ పథకాన్ని

చేపట్టడానికి ప్రభుత్వం పంచాయతిరాజ్ డిపార్ట్‌మెంట్ జీఓ ఎమ్ ఎస్ నెం .401, తేది 10,2,1999 ద్వారా రు. 8.00 కోట్లు మంజూరు చేసి తక్షణమే అందులో సగం మొత్తం అనగా రు. నాలుగు కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తూ అప్పటి తెలుగుదేశం పార్టీకి చెందిన జిల్లాపరిషత్తు ఛైర్మన్ ఆ డబ్బును ఆ పథకానికి ఉపయోగించకుండా తన పదవి పోతుందన్న భయంతో ఆ డబ్బును కమీషన్లు సంపాదించాలన్న ఆశతో పూర్తిగా డైవర్ట్ చేసి ఇతర కార్యక్రమాలకు వినియోగించడం జరిగింది. అందువల్ల ఆ పథకం ఇంతవరకు అమలుకు నోచుకోక అలాగే నిలిచిపోయింది.

(Interruptions)

MR. SPEAKER: I made the stand very clear. Please resume your seats. I am going to Question-Hour. Q. No. 401.

(Interruptions)

MR. SPEAKER: I have not allowed it.

(At this juncture, almost all the Hon'ble Members from the TDP were standing near Well of the House and raising the slogan of 'We want justice' repeatedly.)

MR. SPEAKER: Please resume your seats. I have rendered justice. Please resume your seats.

(The Hon'ble Members from TDP continued to raise the slogan of 'We want justice' repeatedly)

MR. SPEAKER: You have come late and I have made it very clear. The stand is very clear. How can I run the House like this? Please resume your seats.
ఉ.9.10.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు We want justice, We want justice ............... అంటూ నినాదాలు చేయసాగారు. )

MR. SPEAKER : You cannot insist the Chair. మీరు ఏ విషయం గురించి అడుగుతున్నారో ఆలోచించండి. ఆలస్యంగా పంపినందువల్ల మీ అడ్జోర్న్‌మెంట్ మోషన్ అడ్మిట్ కాలేదు. ఆవిధంగా ఆలస్యం జరిగినపుడు మీ సీనియర్ మెంబర్స్ ఎవరైనా వచ్చి రిక్వెస్ట్ చేయాలండీ, కాని that is not being done. You cannot hold the House like this. నేను ఇంతకు ముందే స్పష్టంగా చెప్పాను, మళ్లీ ఒకసారి క్లియర్‌గా చెబుతున్నాను. మీ అడ్జోర్న్‌మెంట్ మోషన్ చాలా లేట్‌గా వచ్చింది, కావున అది అడ్మిట్ కాలేదు. మీరే ఆలస్యం చేసి మళ్లీ ఈవిధంగా హౌస్‌లో బిహేవ్ చేయడం మంచి పద్ధతి కాదు.

(ఈ దశలో కూడా తెలుగుదేశం పార్టీ సభ్యులు We want justice, We want justice ............... అంటూ నినాదాలు చేస్తూనే వున్నారు. )

మిస్టర్ స్పీకర్: జస్టిస్ అందరికీ కావాలండీ. దయచేసి కూర్చోండి. You are aware that Question Hour is very implortant. Kindly don't waste the time. You have not been allowed. You cannot go on like this. దయచేసి కూర్చోండి. We are binded by certain principles.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు  అధ్యక్షా, మీరే మమ్ములను కాపాడాలి,  మా హక్కులను తమరే కాపాడాలి .... అని కోరారు. )

It is already  9.15 a.m., ఇప్పటికే 45 నిముషాలు అయిపోయింది, I have made up my stand very clear.   In the tea-break, I will call your leaders.  We will sit together and sort it out.    Please, take you seats.

శ్రీ పి. కేశవ్ః   అధ్యక్షా,  సమస్య లోతులోకి వెళ్లండి.   శాంతిభద్రతలు కరువయ్యాయని, రక్షణ కావాలని కోరుతూ మేమ ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, మీ కార్యాలయం వాళ్లు ఈ విధంగా చేస్తే ఎలా?     రక్షణ లేదని మేము నోటీసు ఇస్తే, సమస్య లోతులను చూడకుండా దాన్ని ప్రక్కన పెడితే  ఇక ఎవరితో చెప్పుకోవాలి అధ్యక్షా?

MR. SPEAKER:  Your Notice was not admitted.  నరసింహయ్యగారూ, దీనిపై  మీ అభిప్రాయం  చెప్పండి.

(హత్యా రాజకీయాలి ఆపాలి,  తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించాలి....... అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

మిష్టర్ స్పీకర్ః   దయచేసి అందరూ కూర్చోండి.   మీకు కూడా అవకాశం ఇస్తాను, అవైల్ చేసుకోండి.   మీరు మరొక ఫార్మ్‌లో వస్తే ఎలౌ చేస్తాను, please resume your seats.

( తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించండి, హత్యా రాజకీయాలు ఆపాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రాజకీయ హత్యలు ఆపాలి .........   అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

మిష్టర్ స్పీకర్ః   దయచేసి ఒక విషయాన్ని మీరు గమనించాలి.   మీరు మొన్నటి వరకు  ఏమేమి అడిగారో    వాటన్నింటినీ ఎలౌ చేశాను.  ఇప్పుడు కూడా మీరు మరొక ఫార్మ్‌లో వస్తే తప్పకుండా ఎలౌ చేస్తాను.   But you cannot demand the Chair like this.    We should act according to the Rules and Regulations.    Let us not violate the Conventions.   Please, take your seats, I am not allowing.

( తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించండి, హత్యా రాజకీయాలు ఆపాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రాజకీయ హత్యలు ఆపాలి .........   అంటూ  తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

మిష్టర్ స్పీకర్ః  నరసింహయ్యగారూ, దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్)ః    అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు హౌస్‌లో వున్నారు.    దయచేసి వారిని కోరేదేమంటే, ఇప్పుఢు వాళ్లు ఇక్కడ చేస్తున్నటువంటి ఆందోళనలాగే గతంలో (తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు) మేము కూడా ఆందోళన చేశాం , ఎడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం,  వాళ్లు మమ్ములను సస్పెండ్ చేసి బయటకు కూడా పంపించారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి.   ప్రభుత్వానికి సంబంధించిన అంశం మీద ఈ విధంగా ఆందోళన చేస్తే దాన్ని కాదనడానికి వీలులేదు.   కాని స్పీకర్‌గారు కేటగారికల్‌గా చెప్పిన తర్వాత కూడా అదే విధంగా చేస్తే అంతకంటె అన్‌పార్లమెంటరీ ప్రాక్టీస్ ఏమైనా వుందా?    దయచేసి గమనించాలి. అధ్యక్షా,  ప్రభుత్వానికి సంబంధించి వాళ్లకు ఏదైనా గ్రీవెన్స్ వుంటే దాన్ని  షార్ట్ నోటీసు క్వశ్చన్ కింద  ఎలౌ చేయండి.  ఎలక్షన్ ఆఫీసర్ తన టైమునే ఫాలో అవుతారు, ఇక్కడ  స్పీకర్‌గారు హౌస్ టైమునే ఫాలో అవుతారు, so

we have to follow the Assembly time. మీరంటుంటారు ఎప్పుడూ ప్రజలు చూస్తున్నారని, అవును, ప్రజలు చూస్తున్నారండీ, ఇదంతా చూసి నవ్వుతున్నారు కూడా. నానిన తర్వాత శనగలు చేదయినట్లుగా వున్నాయి వీళ్లకు . రామకృష్ణుడు గారు అక్కడ వుండి ఏమి చేశారో అడగండి. ప్రభుత్వానికి సంబంధించి మీకేదైనా గ్రీవెన్స్ వుంటే తప్పకుండా పరిష్కారం చేయాలి, కాదనడానికి వీలు లేదు. కాని ఇప్పుడు మీరు కోరుతున్న విషయం మాత్రం అనుమతించదగింది కాదు. నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను, దయచేసి గమనించాలి.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, మేము ఎన్ని గంటలకు సెక్రటరీగారి కార్యాలయానికి వెళ్లామో చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో స్పీకర్‌గా పని చేసిన వారు ఈ హౌస్‌లో వున్నారు. మీరు ఈ మధ్యనే స్పీకర్‌గా వచ్చారు. ఎన్ని ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్ మూవ్ చేయబడ్డాయో, ఎన్ని ప్రాధాన్యతా అంశాలను హౌస్‌లో ఎలా చేశారో మిగతా వారికి కూడా వాళ్లు చెబితే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు సమయాన్ని చాలా జాగ్రత్తగా పాటిస్తారు. ఈరోజు పేపర్లను చూసినట్లయితే, మేము హౌస్‌ను నడవనీయమని వాళ్లు చెప్పడం జరిగింది. గత ఐదు రోజు క్రితం లా అండ్ ఆర్డర్ మీద చర్చ జరిగింది. ఈరోజు నాకు ఒక అనుమానం వస్తున్నది, ఈరోజు హౌస్‌ను నడవనీయకూడదని నిర్ణయించుకుని వచ్చినట్లుంది. They are determined to stall the proceedings of the House.

ఉ.9.20

నీటిని చూసిన తరువాత హౌస్‌ను నడవనిస్తే బాగుంటుంది. లేట్‌గా సబ్‌మిట్ చేసి ఈ విధంగా చేయడం మంచిది కాదు.

MR. SPEAKER : Question Hour is very important. ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. చెప్పిందే చెబితే బాగుండదు. మీరు వేరే ఫార్మ్‌లో వస్తే తప్పనిసరిగా అలా చేస్తాను. స్పీకర్‌కి హౌస్‌లో ఇచ్చి అలా చేయమంటే బాగుండదు. ఇది మంచి సంప్రదాయం కాదు. మీ కార్యాలయం నుండి ఆఫీస్ బాయ్ వచ్చి చెప్పేటప్పటికి టైమ్ ఉ. 7.35 గంటలు అయింది. దటీజ్ ఇన్ఫర్మేషన్ గివెన్ టు మి. సబ్సిక్వెంట్లీ వారు వచ్చి అడిగారు. నేను చెప్పాను.. it has become late. You come in a different form. ఆ సబ్జక్టును చర్చించడానికి మీకు తప్పనిసరిగా అవకాశం ఇస్తాను.

(ఈ సమయంలో తెలుగు దేశం సభ్యులు వారి వారి సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు(కుప్పం)ః శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ నిన్నటి నుండి తెలుగుదేశం పార్టీ వారు హౌస్‌ను స్థంబింప చేస్తామనే విధంగా చెప్పారని అన్నారు. మేము ఆవేదన వ్యక్తం చేసిన మాట వాస్తవము. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను చంపుతున్నారు. ఈ విషయం మీద అసెంబ్లీలో రెయిజ్ చేస్తామని చెప్పిన మాట వాస్తవము.

(అంతరాయం)

వారు ఏ విధంగా అరుస్తున్నారో చూస్తున్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. మేము మీ దృష్టికి తీసుకువచ్చాము.ఇది ఆందోళనను కలిగిస్తుంది. మేము మార్నింగ్ రాగానే ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ఢిల్లీ వెళుతున్నారో కనుక్కొని, ముఖ్యమంత్రిగారి ఇంటర్‌వెన్షన్ అవసరమనే ఉద్దేశ్యంతో ఉ.7.25కి వెళ్లి ఇచ్చాము. కాని తీసుకోలేదు. నిజం, ఇది వాస్తవము. టెక్నికల్‌గా మీ వాళ్లు

తప్పు చేస్తే మీరు కనుక్కోవాలి కాని మేము తప్పు చేశామనే విధంగా మాట్లాడడం బాగాలేదు. మీరు దీని మీద టైమ్‌కూడా వేయలేదు. ఔట్‌రేట్‌గా రిజక్ట్ చేశారు. లేట్‌గా రాలేదని మేము అంటున్నాము. కరెక్ట్ టైమ్‌కి వచ్చాము. హౌస్‌లో టైమ్‌కు, సెక్రటరిగారి టైమ్‌కు తేడా ఉందని అన్నారు. నేను ముఖ్యమంత్రిగా, యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఉ.8 .00 గంటలకు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినా, అలా చేసిన సందర్భాలున్నాయి. రెండు లేక మూడు నిమిషాలు లేటైందనే నెపంతో మాట్లాడకుండా చేయడం న్యాయమా? దయచేసి మా మనో వేదనను అర్థం చేసుకోండి. అడ్మిట్ చేయండి. రేపు , ఎల్లుండి ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండరు. దీని గురించి చర్చించకపోతే ఇంకా ఎంతోమంది చనిపోయే ప్రమాదం ఉంది. లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయమని అంటున్నాము. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రాణాలు కాపాడాలని అంటున్నాము. దయచేసి మేము ఇక్కడి నుండి వెళితే, ఆ రోజు ఇంకొకరిని.........

(అంతరాయం)

దయచేసి అర్థం చేసుకొని అడ్మిట్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఇక్కడ జరిగే తీరు చూస్తే చాలా బాధ వేస్తుంది. ఇక్కడ (పాలకపక్షం వైపు) కూర్చున్నప్పుడు ఎన్ని నీతులు మాట్లాడారు. వాళ్లు మాట్లాడినటువంటివి రికార్డులలో, పుస్తకాలలో ఉన్నాయి. వారిలో సమన్వయం లోపించింది. ఈ రోజు సభను స్థంబింప చేయాలనే విషయం రెండు, మూడు రోజుల క్రితమే వారు డిసైడ్ చేసుకున్నారు. టిడిఎల్‌పి నాయకులు టివిలో మాట్లాడింది మాకు అర్థం అయింది. ఈ రోజు స్టాల్ చేయాలనుకున్నారు. వారు మీకు నోటీసు ఇవ్వాలని అన్నారు. అది వారి సెక్రటరీకి అప్పచెప్పారు. అది వారి వైఫల్యం . వారి పార్టీలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవాలని, వారు సమయానికి రాలేదని చెప్పినా బ్లాక్‌మెయిల్ చేసే రీతిలో ... Sir, it is nothing but blackmailing the Chair. ఇటువంటివి ప్రోత్సహించడం మంచిది కాదు. ప్రతాప రెడ్డిగారు మొదటిసారి అసెంబ్లీకి వచ్చారు. వారి క్వశ్చన్ సవ్యంగా జరిగితే బాగుంటుంది. టిడిఎల్‌పి నాయకులు వెనుక ఉన్న సభ్యులను ముందుకు రమ్మని పిలిపించే సాంప్రదాయం మంచిది కాదు. పెద్దలు రోశయ్యగారు మాట్లాడుతుంటే కయ్యానికి వచ్చినట్లుగా, కొట్టడానికి వస్తున్నట్టుగా ఉంటే ఇది సాంప్రదాయమా? ఇది నలుగురికి సంబందించిన సమస్య కాదు. పది రాజకీయ పక్షాలున్నాయి. ఇండిపెండెంట్లు ఉన్నారు. దయచేసి వారి వ్యూ తీసుకోండి. సమయానికి రాలేదని చెప్పిన తరువాత కూడా ఈ విధంగా చేయడం మర్యాద కాదు. టెక్నికాలిటీస్‌కు పోవలసిన అవసరం లేదు. ఇంకో ఫార్మ్‌లో వస్తే అడ్మిట్ చేస్తామన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి సంకోచం లేదు. చర్చిద్దాము. తొమ్మిది సంవత్సరాలుగా ఏమి జరిగాయి? ఇప్పుడేమి జరిగాయి? వేరే ఫార్మ్‌లో వస్తే అడ్మిట్ చేయడానికి రెడీగా ఉన్నాము. ఇప్పుడు కొంపలంటుకుపోయేది ఏమి లేదు. ముఖ్యమంత్రిగారు ఉన్న రోజు చర్చించండి. వారు జిద్దు చేస్తున్నారు. సభను స్టాల్ చేద్దామనే ఉద్దేశ్యంలో ఉన్నారు. అది వారి వైఫల్యం . వాళ్లు వెళ్లి వెంటనే ఎమర్జెన్సీ టిడిఎల్‌పి మీటింగు పెట్టి ఎందుకు వైఫల్యం చెందిందో సరిదిద్దుకోవాలని కోరుతున్నాను. కాని ఛెయిర్ మీద అనవసరంగా నిందలు వేయడం సరైంది కాదు. మంచిది కాదు. రాజకీయ పక్షాలు, ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉన్న వారు ప్రతి ఒక్కరు దీనిని ఖండిస్తున్నారు. ఈ చర్యను సభ యావత్తు ఖండిస్తుంది.

శ్రీ ప్రతాపరెడ్డిః అధ్యక్షా, వరంగల్ జిల్లాలో చేర్యాల మారు మూల ప్రాంతం . త్రాగడానికి వ్యవసాయానికి నీళ్లు లేక ప్రజలు కష్టాలు పడుతున్నారు. కనీసం త్రాగడానికి నీళ్లు లేవు. ప్రజలు చాలా తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. 1976వ సంవత్సరంలో చేర్యాల నియోజక ప్రజలకు సిపిడబ్ల్యుఎస్ ద్వారా పైపులైన్ ద్వారా నీళ్లు ఇస్తామని ప్రాజెక్టు రిపోర్టు తయారైంది. అది కాకతీయ కెనాల్ ద్వారా రు.42.67 కోట్లతో చేర్యాల నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు, 94 హ్యాబిటేషన్లకు నీళ్లు ఇవ్వడానికి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారు. ప్రభుత్వం రాగానే సిపిడబ్ల్యుఎస్ క్రింద నిధులు లేవు కాబట్టి మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ క్రింద 1999వ

సంవత్సరంలో రు.8 కోట్లు మంజూరు చేయడం జరిగింది. పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ వారు జి.ఒ. నెం .401 తే.ఫిబ్రవరి 10, 1999లో రు.8 కోట్లకు రు.4 కోట్లు వెంటనే మంజూరు చేయడం జరిగింది. దానితో పైప్‌లైన్ వేసి చేర్యాల నియోజక వర్గ ప్రజలకు మంచినీరందించే కార్యక్రమం చేపట్టాలని అంటే ఆనాడు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గారు ఆ డబ్బును వేరే పనులకు డైవర్ట్ చేశారు. ఇదే తెలుగుదేశంప్రభుత్వం వారు కమిషన్ల కొరకు నీళ్లు రాకుండా చేశారు. త్రాగునీటిని కూడా అమ్ముకున్నారు. ఈ రకంగా పరిపాలించిన వారికి 1983 నుండి 1999 వరకు మా నియోజక వర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారు.

**ఉ.9.30**

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు '' హత్యా రాజకీయాలను ఆపండి '' అని నినాదాలు చేయసాగారు )

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, 1996-97లో ఒక ఇన్‌స్టాంట్ ప్రాజెక్టును ప్రారంభించి 70,80 ఫ్లోరైడ్ హేబిటేషన్స్ కొరకు 42.67 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది. దాని తరువాత డబ్బులు లేనందున ఎం.ఎన్.పి.లో 8 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఆనాడు వున్న ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు ఇచ్చిన ఎం.ఎన్.పి. ఫండ్ నుండి 103 లేక 104 శాతం వరకు శాంక్షన్స్ ఇవ్వడం వలన దీనిని టేకప్ చేయడం ఇబ్బంది అయినది. ఇన్‌సఫీషియంట్ సంస్థ కావడం వలన దీనిని టేకప్ చేయలేకపోయారు. దీనిని చేయలేకపోయినప్పటికీ, ఆ తరువాత కూడా వివిధ ప్రోగ్రామ్స్ క్రింద ఈ రోజున ఆ స్కీం వున్న ఏరియాలలో కేవలం 11 గ్రామాలు మాత్రమే ఫ్లోరైడ్ ఎఫెక్ట్ హేబిటేషన్స్‌గా వున్నాయి. మిగతా వాటిని వేరు వేరు స్కీంలలో తీసుకోవడం జరిగింది. కనుక ఈ 11 గ్రామాలను తప్పకుండా వివిధ ప్రోగ్రాంల ద్వారా తీసుకొనేందుకు తగిన చర్య తీసుకొనడం జరుగుతుంది. కాబట్టి కొద్ది కాలంలో ఆ 11 హేబిటేషన్స్‌ను కూడా మేము పూర్తి చేయడం జరుగుతుంది.

## కృష్ణపట్నం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం

ప్రశ్న నెం.32(174)

సర్వశ్రీ ప్రభాకర్ రెడ్డి ఆదాల(సర్వేపల్లి), రామనారాయణరెడ్డి ఆనం(రాపూర్), వివేకానందరెడ్డి ఆనం, శ్రీనివాసులు రెడ్డి పోలంరెడ్డి(కోవూరు), ఎం. వెంకటరమణ (తిరుపతి)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం కోసం ప్రభుత్వం భూమిని సేకరించిన మాట వాస్తవమేనా?

బి) అయితే, ఇప్పటివరకు సేకరించిన భూమి విస్తీర్ణమెంత?

సి) రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారాన్ని చెల్లించని మాట నిజమేనా?

డి) అయితే, ఎప్పుడు చెల్లిస్తారు?

**ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య ) :**

ఎ) అవునండీ.

బి) ఆంధ్రప్రదేశ్ జెన్‌కో లిమిటెడు 2092 ఎకరాల 78 సెంట్ల పట్టాభూమిని కోరారు. నెల్లూరు జిల్లా కలెక్టరు 1316 ఎకరాల 61 సెంట్ల విస్తీర్ణం మేర భూమిని సేకరించి హైదరాబాదులోని ఏపిజెన్‌కో లిమిటెడ్‌కు అప్పగించారు.

సి) 1316 ఎకరాల 61 సెంట్ల విస్తీర్ణంలో 1081 ఎకరాల 55 సెంట్లకు భూపరిమితి చట్టం క్రింద ప్రభుత్వానికి, ప్రకటనదార్లకు మధ్య హక్కు వివాదమున్నది. వివాదంలో వున్న రూ.6,38,11,350 ల నష్టపరిహారం మొత్తాన్ని భూసేకరణ చట్టంలోని 30వ విభాగం క్రింద సీనియరు సివిలు జడ్జి కోర్టులో జమ చేయడం జరిగింది. మిగిలిన 235.06 ఎకరాల విస్తీర్ణానికి అయ్యే రూ.1,83,64,306 ల నష్టపరిహారాన్ని అవార్డీలకు పంచడం జరిగింది.
డి) పట్టాదార్లు తమ హక్కును కోర్టులో నిరూపించుకొని తమ నష్టపరిహారాన్ని క్లెయిము చేసుకోవచ్చు. భూమి హక్కును నిర్ణయించిన తరువాత, కోర్టు వాస్తవ భూమి స్వంతదారులకు నష్టపరిహారాన్ని చెల్లిస్తుంది.

( ఈ దశలో కూడా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు '' హత్యా రాజకీయాలను ఆపండి '' అని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. పోడియంను చుట్టుముట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను సరియైన టైంలోపలనే ఇచ్చామని, అసెంబ్లీ సిబ్బంది మాత్రమే ఆలస్యమయినదని అంటున్నారని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నినదించారు)

మిస్టర్ స్పీకర్ : మీరు ఛాంబర్స్‌కు వచ్చి కలవాలి గాని ఇక్కడకు వచ్చి మాట్లాడడం బాగుండదు. ఆలస్యంగా వచ్చి సరియైన సమయంలో వచ్చామని అనడం సరికాదు. మీ కార్యాలయ సిబ్బందే ఆలస్యమయినదని చెప్పడం జరిగింది. దయచేసి మీసీట్లలో కూర్చోండి.

(5 నిముషములు ముందే వచ్చామని, ఆలస్యమైనదని మావాళ్లు ఎలా అంటారని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. నేను ఆలస్యమైనదని చెప్పిన తరువాత మీరు కరెక్ట్ అంటే ఎలా? మీరు సరియైన సమయంలో వచ్చినట్లయితే అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను నేను ఎలా చేయడం జరుగుతుంది కాని ఆలస్యంగా వచ్చి సరియైన సమయానికి వచ్చామని చెప్పడం సరిగా లేదు. మీరు దయచేసి ఇన్‌సిస్ట్ చేయకండి. దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బయట జరుగుతున్న హత్యా రాజకీయాల సమస్యపైన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రస్తావన చేయాలనేది వారి ప్రయత్నం. ఆ ప్రయత్నంలో నిబంధనలకు అనుగుణంగా వారు ఏ రకమైనటువంటి మోషన్ అయినా ఇచ్చేదానికి వారికి సంపూర్ణమైన అధికారం వుంది. ప్రభుత్వం కూడా చర్చించేదానికి వెనకడుగు వేయడం కాని, సందేహం కాని, వాయిదా వేయించే ప్రయత్నం కాని మాకు లేదు. జనానికి నిజానిజాలు తెలియాలి. మేము కూడా తయారుగా వున్నాము. అయితే ఒక్కటి చెబుతున్నాను. నిబంధనలకు లోబడి వారు టైం లోపల అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తీసుకురాలేదని మీరు ఒక ప్రకటన చేసిన తరువాత కూడా సభ్యులు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా బయటి రాజకీయాల గురించి చర్చించాలని అనుకుంటే ఏమాత్రం బాగుండదు. దౌర్జన్యపూరితమైనటువంటి వ్యవహారాలు చేయడం బాగుండదు. ఈ సభలో జరుగుతున్నదానిని టి.వి.ల ద్వారా రాష్ట్రంలోని మొత్తం ప్రజానీకం చూస్తున్నారు. నేను మాట్లాడుతుంటే ఒక గౌరవసభ్యుడు బహుశా నేను బలహీనుడ్ని అనుకున్నాడేమో దూసుకొని నామీదకు రావడం సంప్రదాయమా? ఇది మర్యాదా అని నేను అడుగుతున్నాను. ఇదా సభను నడుపుకునే పద్ధతి? ప్రజాస్వామ్య విలువలను కాపాడడమంటే ఇదా? ప్రతిపక్ష నాయకులు కూడా దీనిని చూడాలని మనవి చేస్తున్నాను. నన్ను వదలి పెట్టండి. స్పీకరు గారు ఒకటికి నాలుగు సార్లు స్పష్టంగా ఆలస్యంగా వచ్చారని చెప్పిన తరువాత కూడా స్పీకరు పోడియం దగ్గరకు వెళ్లి స్పీకరుగారినే ఘెరావ్ చేసే దానికి ప్రయత్నం చేయడం ఏ ప్రజాస్వామ్యం ఇది? ఇదేమాత్రం బాగుండలేదు. బయటి హత్యా రాజకీయాలను ఖండిస్తారా మీరు? శాసనసభలో ప్రజాస్వామ్య విలువలను ఖాతరు చేయకుండా దౌర్జన్యపూరితంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం దయచేసి ఆలోచించుకోండి. ఇది మంచి

పద్ధతి కాదు. సభా మర్యాదలను కాపాడుకోండి. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇంకొక రూపంలో రండి, మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, మీరు అనుమతిస్తే ఏ రూపంలోనైనా మీ ఆదేశాలకు, నిబంధనలకు లోబడి ప్రభుత్వం జవాబు చెబుతుంది.
ఉ. 9.40

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, .....

(అంతరాయం)

MR. SPEAKER: I called him. Please take your seats.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, చాలా సీరియస్ ఇష్యూ మీద మేము నోటీస్ ఇవ్వడం జరిగింది. సరే, నోటీస్ అడ్మిట్ చేయడం, అడ్మిట్ చేయకపోవడం అనేది స్పీకర్ గారి ఇష్టం. మన సభాసాంప్రదాయాల మేరకు ఏ నోటీసు కూడా ఇప్పటి వరకు రిజక్ట్ చేయలేదు. నోటీసులు రిజక్ట్ చేసేటువంటి పరిస్థితి వస్తే ప్రతిపక్షానికి ఉండే హక్కు కోల్పోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

(అంతరాయం)

MR. SPEAKER: We will take it up. Please come in other form.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలనందరినీ కూడా చంపేస్తున్నారని మేము ఈ విషయాన్ని లేవనెత్తాము. అందుచేత 64 నోటీసు ఇచ్చాము. టైమ్‌కి ఇచ్చామని మేము అంటున్నాము. టైమ్‌లో ఇవ్వలేదని మీరు అంటున్నారు. రోశయ్య గారు సమాధానం చెబుతామని చెప్పారు. కాబట్టి ఈరోజు స్పెషల్ మెన్షన్ ఇవ్వండి. స్పెషల్ మెన్షన్ ఇచ్చి డిబేట్ పెట్టండి. అదే విధంగా, ప్రభుత్వాన్ని చెప్పమనండి. ఈనాడు రాష్ట్రప్రజానీకం, ఎవరు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారనేది చూస్తున్నారు. స్పెషల్ మెన్షన్ ఇవ్వండి. తరువాత డిబేట్ పెట్టండి.

(అంతరాయం)

MR. SPEAKER: I will find a way out for this.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ రోజు స్పెషల్ మెన్షన్ ఏ టైంలో ఇస్తారో చెప్పండి. ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి రెడీగా ఉండది చెబున్నారు. ప్రభుత్వం రెడీగా ఉందని చెబుతున్నప్పుడు తమరు నిర్ణయం తీసుకొని .........

SRI N. KIRAN KUMAR REDDY : Sir, second paragraph of page 499 of Kaul and Shakdher is very clear. "Keeping in view the need for giving sufficient time to the Speaker to consider the notices it has been laid down that the notices of adjournment received up to 10.00 hours are valid for that day. In case copies of notices are delivered after 10.00 hours at the Parliamentary Notice Office, the notice is not deemed to have been received in time and treated as notice given for the next sitting." Keep it for the next sitting, Sir. It is as simple as that. Why are they wasting the time of the House? This is Question Hour. First hour is meant for questions. Pease let the business go on. అందుకే, వారు 180 నుండి 46 కి వచ్చారు. ఇప్పుడు కూడా ఈ విధంగా బిహేవ్ చేస్తే ఎట్లా? This is not the way. Let the House go on. I request the Leader of the Opposition to let the House go on.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డి(ఖైరతాబాదు): అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయిదు సంవత్సరాలు నేను సి.ఎల్.పి లీడర్‌గా ఉన్నాను. ఇప్పుడు వారు చేసేదంతా ప్రజానీకం చూస్తున్నారు. అపోజిషన్ వాళ్లు చేసేదంతా జనం టీ.వి లో చూస్తున్నారు. టైం అంతా వేస్ట్ చేస్తున్నారు. ప్రజల సొమ్ము .........

(అంతరాయం)

అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలు మేము అపోజిషన్‌లో ఉన్నాము. అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయ్యింది. రెండు నెలలకే ప్రతిపక్ష నాయకునిగా ఉండడం వారు భరించలేకపోతున్నారు. ఎప్పుడు అధికారంలోకి రావాలా అని చూస్తున్నారు. గతంలో రామకృష్ణుడు గారు స్పీకరుగా ఉన్నారు, వారు కూర్చోమంటే మేము కూర్చునే వాళ్లము. కాని, ఇప్పుడు స్పీకరు గారి మీదనే నిందలు వేస్తున్నారు. స్పీకరు గారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఆ ఉద్దేశ్యంతో వారు ...........

(అంతరాయం)

అధ్యక్షా, దయచేసి వినండి. ఇంత సీరియస్ ఇశ్యూ అయినప్పుడు రెండు గంటల ముందు వారు ఎందుకు ఇవ్వలేదు, ఎందుకు అంత లేట్ చేశారు? అయిదు నిమిషాలు అక్కడ, అయిదు నిమిషాలు ఇక్కడ ...వారికి ప్రజలతో సంబంధం లేదు. హత్యలతో సంబంధం లేదు. అసెంబ్లీ టైం వేస్ట్ చేయాలని తప్ప వేరే ఉద్దేశ్యం వారికి లేదు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో కూర్చున్నందుకు హుందాగా ప్రవర్తిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Before you rise... లాస్ట్ బి.ఎ.సిలో డిస్కస్ చేశాము. అప్పుడు మాట్లాడినప్పుడు మాకు కొన్ని ఇశ్యూస్ ఉన్నాయి. We have to take up short discussions అని కపుల్ ఆఫ్ ఇశ్యూస్ చెప్పారు. దాంట్లో లా అండ ఆర్డర్ గురించి చెప్పారు. మీరు అడిగారు కాబట్టి నేను చెబుతున్నాను. I have made it very clear. I will convene a meeting and sort it out.

(అంతరాయం)

MR. SPEAKER: I will call the Floor Leaders and sort it out.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇప్పుడే జనార్ధన రెడ్డి గారు, ఇంకా చాలా మంది చెప్పారు. మీ మీద వ్యతిరేకం లేదని మేము కూడా చాలా స్పష్టంగా చెబుతున్నాము. సమస్య యొక్క ఇంపార్టెన్స్‌ని బట్టి మేము రెయిజ్ చేశాము. అయిదు నిమిషాల తరువాత, రెండు నిమిషాల తరువాత ఇచ్చామని అంటున్నారు. మేము కరెక్ట్ టైమ్‌కి ఇచ్చాము. మీరు ఒక వే అవుట్ చెప్పండి. కనీసం ఒక స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి. మీరు ఈ హౌస్‌లో ఉన్నప్పుడు, ఎప్పుడైనా ఈ అసెంబ్లీ చరిత్రలో రిజక్ట్ చేయడం జరిగిందా! ఎప్పుడు జరగలేదు. కార్యకర్తల హత్యలు రోజూ జరుగుతున్నాయి. కార్యకర్తలను రక్షించలేని వాళ్లం, ప్రజానీకాన్ని ఏం రక్షిస్తాం? కనీసం మీరు డిస్కస్ చేయండి. రామకృష్ణుడు గారు స్పెషల్ మెన్షన్ ఇవ్వమని అడిగారు, కనీసం అదైనా ఇవ్వండి. జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లు నేను అపోజిషన్‌లో ఉన్నందుకు కావాలని ఈ విధంగా చేయడం లేదు. రోశయ్య గారు దేనికైనా సమాధానమిస్తామని చెప్పారు, కాబట్టి స్పెషల్ మెన్షన్ ఇవ్వండి. క్వశ్చన్ అవర్ అవుతుంది. తరువాత మీరు డిబేట్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి, నేను చెబుతాను.

(అంతరాయం)

శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి : వాళ్లు టర్మ్స్ డిక్టేట్ చేస్తేనే ఈ హౌస్ నడుస్తుందా?

MR. SPEAKER: Nobody can dictate the Chair. I am taking the opinion of the Floor Leaders. Everybody has equal opportunity.

(అంతరాయం)

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): సార్, రెండు మూడు విషయాలు ఉన్నాయి.

ఉ.9.50

అధ్యక్షా, రెండు, మూడు విషయాలు తమరు స్పష్టంగా నిర్ణయించవలసిన అవసరం ఉంది. తరువాత ప్రభుత్వ పక్షాన క్వశ్చన్ అవర్ తరువాత ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అడగవలసిందిగా ఒక రిక్వెస్ట్ బి.ఎ.సిలో వచ్చింది. ఆ రోజు దానిపై నిర్ణయం సరిగ్గా కాలేదు కనుక సభ్యుల క్వశ్చన్స్ సరిగ్గా రావడం లేదు. దాని మీద తమరు నిర్ణయం తీసుకోవాలి. రెండవది, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను, అప్పీల్ చేస్తున్నాను. ఇక్కడ గన్ పాయింట్ మీద త్రెటెనింగ్ ఎప్పుడయితే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ మీద చేశారో, తమరు ఒక మాట చెప్పారు. చెప్పిన తరువాత '' రేపు నీ సంగతేమిటి, నీ లెక్కేమిటి'' అనే పద్ధతితో మాట్లాడడం ఏమిటి? మా తెలంగాణా ప్రాంతంలో కొన్ని గ్రామాలలో జరుగుతున్నట్లు, అసెంబ్లీలో కూడా ఇదే విధంగా జరిగితే ఎట్లా ఉంటుందనేది ఆలోచించాలి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను అప్పీల్ చేస్తున్నాను. వారు దీనికి ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. హౌస్‌కి అపాలజీ ఇవ్వాలి. ఈ రాష్ట్రానికి ఇవ్వాలి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రాములు గారూ కూర్చోండి. I called Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ప్రభుత్వం కానీ, ప్రతి పక్షాలు కానీ, మిగతా పార్టీలు కానీ తమరి అనుమతికి లోబడి పని చెయ్యాలి. విషయాలు చాలా స్పష్టంగా చర్చించాము. ఇన్‌టైంలో వచ్చిందా, రాలేదా అనే వివాదంలోకి కూడా వెళ్లదలుచుకోలేదు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడ ప్రస్తావించ, అడ్మిషన్ కావాలని అడిగారు. ఫైనల్‌గా మీరు ఒక మాట చెప్పారు. మా వాదనలు విన్న తరువాత, '' నేను డిసైడ్ చేస్తాను'' అన్నారు. నా రిక్వెస్ట్ ఏమంటే, మేము ప్రభుత్వపరంగా వెనుకాడడం లేదు. జవాబు చెబుతాము. జరుగుతున్నదేమంటే, అసలు సమస్య మీద చర్చ కాకుండా, ఇతరత్రా వాటి మీదా, వీటి మీదా, ప్రొసీజర్ గురించో పోతోంది. అట్లా కాకుండా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను మీ మాటను శిరసావహిస్తాము. తమరు ఎట్లా అంటే అట్లా. సమాధానం చెప్పడానికి, వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః రెడీగా ఉన్నామని మళీ, వెనక్కి పోయే ప్రయత్నం చేస్తున్నారు. ఇదెట్లా?

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, ప్లీజ్, ప్లీజ్ మినిస్టర్ గారూ చెప్పండి.

శ్రీ కె. రోశయ్యః సభా కార్యక్రమాలను సజావుగా నడుపుకుందాము. క్వశ్చన్ అవర్‌ను మొదలు పెట్టించారు. రెండవ ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడు తమరు ఆగమని ఆదేశిస్తే, ఆగాను. తమరు అనుమతిస్తే, సమాధానం పూర్తి చేస్తాను. ఇది త్వరగా పూర్తి చేసి, తమరు ఆదేశిస్తే, నిర్ణయిస్తే, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాము. ఆ విధంగా గౌరవప్రదంగా నడుపుకుందాము. వారు చెప్పవలసింది చెప్పండి. వాస్తవాలు ఉంటే, దోషులను శిక్షించకుండా, వారికి లైసెన్సులు ఇచ్చి తిరగమనో, కర్రసాము, కత్తిసాము నేర్పుతామనో కాదు. ప్రభుత్వంలో వారున్నా, మేమున్నా శాంతి భద్రతలు కాపాడాలి. దానికి కట్టుబడి ఉన్నాము. అయితే ఈ సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయి. ఇప్పుడే కాదు, ఇది వరకు కూడా జరిగాయి. ఆ వివరాలలోకి వెళ్లే ప్రయత్నం చెయ్యడం లేదు. తమరు ఇచ్చే ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటుంది. నేను కోరేది, స్పీకర్ గారి ఫైనల్ డెసిషన్‌ను గౌరవిద్దాము. కార్యక్రమాలు ఆ విధంగా నడుపుకుందాము.

MR. SPEAKER: I want to close the issue. Once again I am requesting the Leader of the Opposition ఇష్యూ వచ్చింది. మీ ఆఫీసు నుంచి లెటర్ రావడం లేట్ అయిందనేది. ఇటువంటి సిట్యుయేషన్స్ వస్తే, it is better you send your deputy leader or one of your whips to meet the Speaker so that the issues can be sorted out. ఆ సీరియెస్‌నెస్ ఏమిటి, సబ్జెక్ట్‌న్ మీరెంత సీరియెస్‌గా వ్యూ చేస్తున్నారు అనే దానిలోకొంత ఇబ్బంది ఉంటుంది కనుక లేట్‌గా ఇచ్చే సందర్భాలలో if you want the admission of the adjournment motion notice then one of your executive member can come and meet me. ఈ సబ్జెక్ట్ అడ్మిట్ కాలేదు కనుక చర్చించాలి అనే అభిప్రాయం చెప్పారు. నేను టీ బ్రేక్‌లో మిమ్మల్ని పిలుస్తాను.

( తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వాలంటూ అంతరాయం)

స్పెషల్ మెన్షన్‌లో చర్చలుండవు. You can make a special mention but no discussion will be allowed on it. నేను కేటగారికల్‌గా, క్లియర్‌గా చెప్పాను. The rules does not permit for discussion on the special mention. I gave you two options. The flexibility cannot be exploited.

శ్రీ వై. రామకృష్ణుడుః తమరు చెప్పారు. నోటీస్ ఇవ్వడం మీద చెప్పారు. నోటీస్ ఇవ్వడం మీద అటూ, ఇటూ ఉన్నాయన్నారు. మీ వర్షన్ మీరు చెప్పారు. మేమూ చెప్పాము. భవిష్యత్తులో రిపీట్ కాకుండా మీరు నిర్ణయం తీసుకోవాలి. దానికి మేము కూడా కోఆపరేట్ చెయ్యాలి. అభ్యంతరం లేదు. కాకపోతే, ఈ ఇష్యూ వచ్చేసరికి, అపోజిషన్ హక్కు కాపాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇష్యూకి వస్తే, చాలా సీరియెస్ ఇష్యూ.

MR. SPEAKER: If the issue was so important, you could have come and met me. హౌస్ సమయం వృధా చేస్తే ఎట్లా?

శ్రీ వై. రామకృష్ణుడుః స్పెషల్ మెన్షల్ ప్రతి హౌస్‌లోను ఉంది. తమరు కూడా ఇక్కడ ఉన్నారు. విప్‌గా ఉన్నారు. స్పెషల్ మెన్షన్ అందరికీ ఇచ్చిన సందర్భాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ః స్పెషల్ మెన్షన్‌లో చర్చ జరగదు.

శ్రీ వై. రామకృష్ణుడుః జనార్ధన రెడ్డిగారికి కూడా తెలుసు. స్పెషల్ మెన్షన్ ఇంపార్టెంట్ అయితే డిబేట్ జరిగిన సందర్భాలున్నాయి. ప్రభుత్వం ముందుకు వస్తే బాగుంటుంది. ముందు మేము రెడీ అన్నారు. తరువాత రోశయ్య గారు స్పీకర్‌గారి నిర్ణయానికి వదిలేశారు. ఇది మంచిది కాదు. గవర్నమెంట్‌కు చెప్పవలసిన బాధ్యత ఉంది. ప్రజలకు, ప్రతిపక్షాలకూ చెప్పాలి. మేము రెయిజ్ చేసే హక్కు మాకుంది. ఇంపార్టెంట్ ఇష్యూ అయితే డిబేట్ జరగాలి. We want a Special Mention followed by discussion. That is our request.

MR. SPEAKER; That request can not be considered since we cannot have discussion after a special mention. అందుకే టీ బ్రేక్‌లో I will call all of you and sort it out.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ః నేను చెప్పాను. టీ బ్రేక్‌లో మిమ్మల్ని పిలిచి సార్ట్‌అవుట్ చేస్తాను. క్వశ్చన్ అవర్ కానివ్వండి. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

ప్రశ్న నెం. 32 (174 )

సర్వశ్రీ ప్రభాకర రెడ్డి అదాల, రామనారాయణ రెడ్డి ఆనం, వివేకానందరెడ్డి ఆనం, శ్రీనివాసులు రెడ్డి పోలంరెడ్డి, వెంకటరమణ – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం కోసం ప్రభుత్వం భూమిని సేకరించిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఇప్పటి వరకూ సేకరించిన భూమి విస్తీర్ణమెంత?
ఇ) రైతులకు, ఇప్పటి వరకు నష్టపరిహారాన్ని చెల్లించని మాట నిజమేనా?
ఈ) అయితే ఎప్పుడు చెల్లిస్తారు?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య)ః**

అ) అవునండీ.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

(తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు వారి స్థానాల నుండి ముందుకు వచ్చి '"we want justice" అంటూ నినాదాలు చెయ్యసాగారు.)

SRI Y. RAMAKRISHNUDU: I will give you another solution.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, మా బాధను చెప్పుకోనివ్వండి.

మిస్టర్ స్పీకర్ః నేను చెప్పాను కదా? I will come back. I will call you. Let me complete the question hour. చర్చ ఏ రూపంగా తీసుకోవాలనేది టీ బ్రేక్‌లో చర్చిస్తానని చెప్పాను కదా ? స్పెషల్ మెన్షన్ చెయ్యండి. చర్చ ఏ రూపంలో చెయ్యాలనేది టీ బ్రేక్‌లో చెబుతాను.ఇప్పుడే చెప్పాలి, ఇక్కడే చెప్పాలి అంటే ఎట్లా? This is not the way to behave. చాలా మంది క్రొత్త సభ్యులున్నారు. కనుకే ఇంత వరకూ జరిగింది. Otherwise I would not have allowed you. I am not supposed to run the House like this. ఫ్లెక్సిబిలిటీ ఇచ్చాను. మెన్షన్ చెయ్యండి. టీబ్రేక్‌లో పిలుస్తాను అన్నాను. ఇంకా ఫర్దర్‌గా ఏముంది? ప్లీజ్.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక సొల్యూషన్.

మిస్టర్ స్పీకర్ః చెప్పాను కదా? మెన్షన్ చెయ్యాండి. టీబ్రేక్‌లో పిలుస్తాను అన్నాను. ఇంకా ఫర్దర్‌గా ఏముంది? ప్లీజ్. What more do you want? ప్లీజ్ క్వశ్చన్ అవర్ కానివ్వండి. Please sit down.

ఉ.10.00

ప్రశ్న నెం. 32 (174 )

సర్వశ్రీ ప్రభాకర రెడ్డి అదాల, రామనారాయణ రెడ్డి ఆనం, వివేకానందరెడ్డి ఆనం, శ్రీనివాసులు రెడ్డి పోలంరెడ్డి, వెంకటరమణ – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం కోసం ప్రభుత్వం భూమిని సేకరించిన మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఇప్పటి వరకూ సేకరించిన భూమి విస్తీర్ణమెంత?

ఇ) రైతులకు, ఇప్పటి వరకు నష్టపరిహారాన్ని చెల్లించని మాట నిజమేనా?

ఈ) అయితే ఎప్పుడు చెల్లిస్తారు?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య)ః**

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ జెన్కో లిమిటెడ్ 2092 ఎకరాల 78 సెంట్ల పట్టా భూమిని కోరారు. నెల్లూరు జిల్లా కలెక్టరు 1316 ఎకరాల 61 సెంట్ల విస్తీర్ణం మేర భూమిని సేకరించి హైదరాబాదులోని ఎ.పి.జెన్కో లిమిటడ్‌కు అప్పగించారు.

ఇ) 1316 ఎకరాల 61 సెంట్ల విస్తీర్ణంలో 1081 ఎకరాల 55 సెంట్లకు భూపరిమితి చట్టం క్రింద ప్రభుత్వానికి, ప్రకటన దార్లకు మధ్య హక్కు వివాదమున్నది. వివాదంలో వున్న రు. 6,38,11,350 ల నష్ట పరిహారం మొత్తాన్ని భూసేకరణ చట్టంలోని 30వ విభాగం క్రింద సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జమ చేయడం జరిగింది. మిగిలిన 23506 ఎకరాల విస్తీర్ణానికి అయ్యే రు. 1,83,64,306 ల నష్టపరిహారాన్ని అవార్డీలకు పంచడం జరిగింది.

ఈ) పట్టాదార్లు తమ హక్కును కోర్టులో నిరూపించుకొని తమ నష్టపరిహారాన్ని క్లెయిము చేసుకోవచ్చు. భూమి హక్కును నిర్ణయించిన తరువాత, కోర్టు వాస్తవ భూమి స్వంత దారులకు నష్టపరిహారాన్ని చెల్లిస్తుంది.

మిస్టర్ స్పీకర్ః వివేకానంద రెడ్డిగారూ సింగిల్ సప్లిమెంటరీ.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక సబ్మిషన్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఎట్లా? I made myself so clear. How can I run the House? ఈ విధంగా ఇన్‌సిస్ట్ చేస్తే ఎట్లా? చెప్పిందే చెబుతున్నారు. అవకాశం ఇచ్చినప్పుడు క్రొత్త మాట చెబితే బాగుంటుంది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మా లీడర్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఏమిటిది? మీకు అవకాశం ఇచ్చాను. క్రొత్త సభ్యులున్నారు కనుక చెబుతూ వచ్చాను. ఇంకా కావాలంటే ఎట్లా? I have to run the House. ఈ రకంగా అయితే I can not run the House. ఎంతో అవకాశం ఇచ్చాను. ఎంతో మంది సభ్యులున్నారు. కూర్చోండి. (Addressing Dr.N.Janardhan Reddy) You know pretty well. I have made my stand very clear.

("We want justice" అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

రామకృష్ణుడు గారూ నేను క్లియర్‌గా చెప్పాను. రెండు ఆప్షన్స్ ఇచ్చాను. మెన్షన్ చెయ్యండి. టీబ్రేక్‌లో పిలిచి చెబుతాను అన్నాను. ఇంకేం కావాలి? I have to run the House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, క్వశ్చన్ అవర్ కాగానే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. రామకృష్ణుడు గారు స్పెషల్ మెన్షన్ ఇచ్చి చర్చించాలని చెప్పారు. లేకపోతే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మాకు కావలసింది మళ్లీ కార్యకర్తలను చంపకుండా ఉంటే సరిపోతుంది. ఇప్పటికీ చాలా మందిని చంపుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః యూ వాంట్ స్టేట్‌మెంట్? టీ బ్రేక్‌లో పిలిచి సార్ట్ అవుట్ చేద్దామని చెప్పాను. Your point is well taken.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. ఇంపార్టెంట్ ఇష్యూ. రేపు ఎల్లుండి ముఖ్యమంత్రిగారు ఉండరు. ఈ సమస్యకు పరిష్కారం కావాలి. లేకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. టెక్నికాలిటీస్‌కు పోకండి. దయచేసి ఈ ఇష్యూని టేకప్ చెయ్యాలని మళ్లీ ఒకసారి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్ ఇవ్వండి. ఫైనల్‌గా చర్చిస్తామని అంటున్నారు. మీకు తెలుసు. స్టేట్‌మెంట్ మిజ ప్రతిసారీ చర్చ జరగదు. స్టేట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ కోసమే. I am coming to your rescue. ఇష్యూ డిస్కస్ చెయ్యాలని అంటున్నారు. ఏ విధంగా అనేది సార్ట్ అవుట్ చేస్తాను. Please, I will call immediately after tea break. వివేకానంద రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, ఇందాకటి నుంచీ నిలబడి ఉన్నాను. తెలుగు దేశం పార్టీ వారు 9 సంవత్సరాలు ఇటు కూర్చున్నారు. ఒక నెలకే అక్కడ కూర్చోలేకపోతున్నారు. మా ప్రశ్నలు పోతున్నాయి.

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి, ఇది నెల్లూరు జిల్లా ప్రజల యొక్క కల. కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ అనేది 1989లో చెన్నారెడ్డిగారు దీని ఆవశ్యకతను గమనించి, ప్రాథమిక సర్వే చెయ్యాలని శ్రీకారం చుట్టారు. దాంతో పట్టా ల్యాండ్ కానీ, ఆక్రమిత సీలింగ్ ల్యాండ్ కానీ, దేవాదాయ భూములు కానీ అవన్నీ ఉంటే, రామారావుగారు 1994లో మా ఆశలకు నీరు పోశారు. 8533 /ఎల్ఏ 2/93-1/2410 94లో కృష్ణపట్నం రెవెన్యూ భూముల కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. అప్పుడు మొదటి దశలో రు. 3 కోట్ల 49 లక్షలు విడుదల చేశారు. రెండవ దశ క్రింద రు. 4 కోట్ల 33 లక్షలు విడుదల అయితే అది కూడా ఈ రోజుకీ సరిగ్గా ఇవ్వలేదు. రెవెన్యూకి చెందిన భూమికి రు. 1 కోటి 39 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు కనీసం 235.05 సెంట్లకు మాత్రమే చెల్లించారు. మిగతా భూములకు నిధులు సబ్ ట్రెజరీలో భద్రపరిచారు. వారు అడుగుతున్నది, రెవెన్యూ వారు ఆ భూమి స్వంత దారులకు 50 సంవత్సరాల రెవెన్యూ రికార్డులు అడుగుతున్నారు. ఎవరి పేరుతో ఉందో, వారు చనిపోయినా సరే, వారిని తెచ్చి, ప్రొడ్యూసే చెయ్యాలని రెవెన్యూ అధికారులు అడుగుతున్నారు. నష్టపరిహారం చెల్లించాలనేది వివాదరహితము. అప్పుడున్న వారు ముసలి వారు చనిపోయారు. చనిపోయిన వారిని ప్రొడ్యూస్ చెయ్యాలంటే ఎట్లా? ఆ రోజున మాజీ మంత్రిగారు అక్కడున్నారు. ఆయనకు సంబంధించిన మనుషులకు కాంపెన్‌సేషన్ చెల్లించారు. మిగతా వారికి ఎండగట్టారు. వారికి ఇవ్వకూడదని పాత ప్రభుత్వంలో తాఖీదులు కూడా ఇచ్చారు. బాగా పనికి వచ్చే ప్రాజెక్ట్ ఎకరానికి రు. 43,300 ఆ రోజున రేటు నిర్ణయించారు. థర్మల్ విద్యుత్ కేంద్రంతో కృష్ణపట్నం పోర్ట్ కూడా ఆధారపడి ఉంది. ఆ పోర్ట్ ద్వారానే దానికి రావలసినవి వస్తాయి. రైల్వే మార్గం – రాయలసీమలో కడప నుంచి నెల్లూరు వరకూ శాంక్షన్ అయింది. ఇటువంటివి చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మిగులు భూములకు కాంపెన్‌సేషన్ చెల్లించలేదు. పార్టీ పరంగా, రాజకీయ పరంగా, రాజకీయ కాలుష్యంతో చేశారు. రాజకీయ కాలుష్యాన్ని రైతుల మీద రుద్దే ప్రయత్నం చేశారు. దానిని ఈ రోజయినా తొలగించండి. అందరికీ కాంపెన్‌సేషన్ ఇచ్చే ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. వెంటనే ఫైనలైజ్ చెయ్యండి. చాలా ఇబ్బంది పడుతున్నారు. రాజకీయాల కోసం పేద రైతులకున బలి చెయ్యరాదు కదా? గతంలో ఉన్న వారు అదే పని చేశారు. కాంపెన్‌సేషన్ తీసుకున్నవారు, ఇవ్వవలసిన వారు అంతా కలసి వివక్షత చూపిన దానికి వారికి వోటు వెయ్యరాదని వోటు వెయ్యడం మానేశారు కృష్ణపట్నంలో.

శ్రీ కె. రోశయ్య: నా సమాధానంలోనే చెప్పాను. 1081 ఎకరాలు ల్యాండ్ సీలింగ్ క్రింద కవర్ అయింది. వివాదంలో ఉండి కోర్టులో ఉంది. ప్రభుత్వానికి సంబంధించి నష్ట పరిహారం క్రింద కాస్ట్ రు. 6 కోట్ల 38 లక్షల 350 కోర్టులో జమ చేశాము. పేమెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి నిర్లక్ష్యం కానీ ఆలస్యం కానీ చెయ్యలేదు. కోర్టులో ఉంది. టైటిల్ డీడ్ ఎవరిది – పట్టాదారుదా, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద వచ్చిందా అనేది తేలే వరకూ కాదు. ఒకటి మిత్రులు చెప్పారు. త్వరగా కోర్టులో వ్యవహారం పరిష్కరించడానికి ప్రయత్నం చెయ్యాలని జెన్కోను కోరుతాము. కృష్ణపట్నం పోర్ట్ లింక్ అయిందన్నారు. నిజమే. పోర్ట్ సెపరేట్‌గా అయింది. జివికె ఇండస్ట్రీకి 500 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ ఇచ్చాము. బిబిఐ కి 500 మెగావాట్ల ప్రాజెక్ట్ 1994లో ఇచ్చాము. 1995లో ఎం.ఓ. యు శాంక్షన్ అయింది. అయినా కూడా ప్రోగ్రెస్ లేకుండా ఉంది. డెవలపర్స్ నుంచి ఉత్సాహం కనిపించడం లేదు. ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో ప్రభుత్వం డబ్బు అంతా ఇచ్చింది. అది సెటిల్ కాలేదు. సాధ్యమయినంత త్వరలో అన్ని కోణాల నుంచీ ప్రయత్నాలు చేసి, ప్రభుత్వం వైపు నుంచి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.10

## కొత్తగా నిర్మించిన గాంధీ ఆసుపత్రి భవనాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుట

ప్రశ్న నెం. 33( 80–ఎ)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రి కోసం ప్రభుత్వం క్రొత్త భవనాన్ని నిర్మించిన విషయం వాస్తవమేనా?
బి) అయితే, ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తమెంత, దానిని పూర్తి చేయడానికి ఖర్చు చేయాలని ప్రతిపాదించిన మొత్తమెంత?
సి) ఆసుపత్రిని అడ్వాన్స్ రీసెర్చి సెంటర్‌గా మార్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖామంత్రి( శ్రీ కె. రోశయ్య ):**

ఎ) అవునండి
బి) ఆసుపత్రి (కళాశాల)హాస్టలు భవనాల నిర్మాణం కోసం 2004, మే వరకు రూ.86 కోట్ల మొత్తాన్ని ఖర్చుచేయడం జరిగింది. ఈపనిని పూర్తి చేయడానికి ఇంకా రు.12.50 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయవలసి వుంది.
సి) లేదండి

శ్రీ జి. కిషన్ రెడ్డిః హైదరాబాదులోనిర్మించిన ఈ గాంధి వైద్య కళాశాల చాలా ప్రతిష్టాత్మకమైన నూతన భవనంలో మారింది. ఈ వైద్యశాల ఇక్కడికి మారిన తరువాత అరకొర సౌకర్యాలే ఉన్నాయి. నిధులు ప్రభుత్వం నుండి రాని కారణంగా నిర్మాణ పనులు, పరికరాలు కొనుగోలు పూర్తి కాలేదు. 31 ఎకరాలతో కూడిన కళాశాల షుమారు 8.20 లక్షల చదరపు అడుగులు, ఈ భవనం చాలా పెద్దది. ఈ విషయానికి సంబంధించి మన రాష్ట్రమే కాదు, దేశానికే ప్రాధాన్యతకల వైద్యశాలగా దీనిని మార్చవలసిన అవసరం ఉంది. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి కాలేదు. ఓ.పి. బ్లాక్ మార్చేసి, రేడియాలజీ బ్లాక్ పూర్తి చేయవలసిన అవసరం ఉంది. కళాశాల విద్యార్థులకు, నర్సింగ్ విద్యార్థులకు గదుల నిర్మాణం పూర్తి కాలేదు. ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాలేదు. రోగుల కోసం కట్టిన పేయింగ్ రూమ్స్‌ని నర్సింగ్ కోర్స్‌విద్యార్థులకు ఇచ్చారు. సెల్లార్‌లోని కార్ పార్కింగ్ ఏరియాలో ఓ.పిని నడుపుతున్నారు. విశాలమయిన భవనం ఉన్నా, ప్రభుత్వం ఈ రోజు వరకూ స్టాఫ్ విషయంలో, ముఖ్యంగా నర్సింగ్ స్టాఫ్ విషయంలో శ్రద్ధ వహించలేదు. గతంలో 35 వార్డ్స్ ఉంటే, ప్రస్తుతం 140 వార్డ్స్ ఉన్నాయి. అప్పుడు నర్సింగ్ స్టాఫ్ 250 ఉంటే ఇప్పుడు 500కి పెరిగింది. నాలుగవ తరగతి ఉద్యోగులకి సంబంధించి 300 మంది అప్పుడుంటే, ప్రస్తుతం 600 మంది కావాలని అన్నారు. అవసరమయిన పరికరాలు కొనుగోలు చేయాలంటే ఇంతవరకూ చేయలేదు. సిటి స్కాన్ కావాలంటే గతంలో రోగిని గాంధి ఆసుపత్రి నుండి వాహనం ద్వారా ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లే పరిస్థితి ఉండింది. అదే విధంగా యంఆర్ఐ స్కాన్ కూడా అక్కడి నుండి తీసుకువెళ్లి ఉస్మానియా ఆసుపత్రిలో జరపాల్సి వచ్చేది. వీటి విషయంలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇంతకుముందు పాత గాంధి ఆసుపత్రిలో ఒకటే లిఫ్ట్ ఉండింది. ఈనాడు 10 లిఫ్ట్స్ ఉన్నాయి. దానిని నడపడానికి ఒక్క లిఫ్ట్‌బాయ్ కూడా లేడు. ప్రధానమయిన ఈ శానిటేషన్, సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. పెద్ద భవనం కారణంగా శానిటేషన్ ప్రాబ్లమ్ ఉంది. వైద్యానికి సంబంధించి అకౌంటబిలిటి ఉండడానికి ఆలోచించాలి. డాక్టర్లు కూర్చోడానికి

కుర్చీలు ఇవ్వలేదు. ఓ.పి బ్లాక్‌కిగాను రు.20 కోట్లు అవసరం. బడ్జట్‌లో 2003-04లో రు.416 కోట్లు కేటాయించారు. నూతన భవనంలోకి షిఫ్ట్ అయిన సంధర్భంగా సదరు అధికారులు ప్రభుత్వానికి రు.22 కోట్లు కావాలని ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇచ్చారు. ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. నిమ్స్ ఆసుపత్రిని ఏమ్స్ లెవెల్‌కి తీసుకువెళ్లాలనే ప్రతిపాదనను ఆలోచించారు. కానీ ఇప్పుడు గాంధీ ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు ఉన్నాయి. ఆ ఏమ్స్ ప్రతిపాదనను గాంధి ఆసుపత్రికి తీసుకువస్తే ఈనాడు గాంధి ఆసుపత్రిని తీసుకుంటే Gandhi hospital will become one of the top hospital గా పేరు తెచ్చుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ విషయాలన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఒకసారి ఆసుపత్రిని డైరెక్ట్‌గా విజిట్ చేసి, ప్రతిష్టాత్మకమైన గాంధి ఆసుపత్రికి మంచి పేరు తెచ్చే విధంగా, ప్రైవేట్ ఆసుపత్రి మాదిరిగా మంచిగా దీనిని తయారుచేయడానికి సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ ఉద్యోగులకిగాని, పబ్లిక్‌సెక్టార్ ఉద్యోగులకికాని ఏదయినా సంభవించినప్పుడు అపోలో మొదలైన హాస్పిటల్స్‌కి పంపించడం జరుగుతోంది. కాబట్టి ఈ ఆసుపత్రిని ఆధునీకరిస్తే , కోట్లాది రూపాయలతో కడుతున్న కార్పొరేట్ హాస్పటల్స్ డబ్బును కాపాడవచ్చును. కాబట్టి గాంధి ఆసుపత్రిని ఏమ్స్ స్థాయికి చేయవలసిందిగా తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే అప్పటి ఎన్.డి.ఏ ప్రభుత్వంలోని వాచ్‌పేయిగారు నిమ్స్‌ని ఆ స్థాయిలో చేస్తామని చెప్పారు. కాబట్టి పునరాలోచించి నిమ్స్ హాస్పటల్‌కి బదులుగా విశాలమయిన ప్రస్తుతం ఉన్న అధునాతనమయిన ఈ గాంధి ఆసుపత్రిని ఆ స్థాయిలో చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః వారు చివరగా అడిగిన ప్రశ్న, ఏమ్స్ స్థాయిలో నిమ్స్ హాస్పిటల్‌ని కాకుండా గాంధి హాస్పిటల్‌ని చేసినట్లయితే బాగుంటుందని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. అవును. రు.150 కోట్ల అదనపు ఆర్థిక సహాయంతో నిమ్స్‌ని ఏమ్స్ స్థాయికి తీసుకురావాలని అన్నారు. దానిని పునరాలోచన చేయడానికి అవకాశం ఉంటే తప్పకుండా పరిశీలన చేస్తాము. ఎలాంటి హామీ ఇవ్వలేను. ఈ ఆసుపత్రికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఇప్పటివరకూ అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రు.98.50 లక్షలు ఇవ్వడం జరిగింది. హాస్పటల్, కాలేజ్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ నిమిత్తం రు.83 కోట్లు, ఓ.పి. డిపార్ట్‌మెంట్ బ్లాక్ నిమిత్తం రు.3 కోట్లు అంటే మొత్తం రు.86 కోట్లు, ఇంకో రు.12.50 లక్షలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ నిమిత్తం ఖర్చు పెట్టడానికి ప్రయత్నం జరుగుతోంది. మామూలుగా ఓ.పి. డిపార్ట్‌మెంట్ వార్డ్ మొట్టమొదట్లో అప్రోచ్ చేసిన ప్లాన్‌లో లేకుండా పోయింది. అందుకే వేరే చోట పెట్టి ప్రస్తుతం నడుపుతున్నారు. ఇప్పుడు దానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ప్లాన్ ఇచ్చి ఓ.పి.బ్లాక్ పెడుతున్నారు. సభ్యులు అడిగన ప్రశ్న బిల్డింగ్‌కి సంబంధించింది, కానీ వారు స్టాఫ్‌కి సంబంధించి అడిగారు. స్టాఫ్ రిక్వైర్‌మెంట్ ఏ మేరకు ఉందో పరిశీలించడం జరుగుతుంది. హాస్పటల్ ఎంతో ఖర్చుతో, ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మాణం జరిగిన తరువాత దాని యుటిలిటి కూడా జాగ్రత్తగా జరిగే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

## పురపాలక సంఘాలు చెల్లించాల్సిన విద్యుత్‌చ్ఛక్తి బకాయిలు

ప్రశ్న నెం. 34(122)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి – గౌ.న ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) మునిసిపాలిటీలు, వీధి దీపాలు, మంచినీటి ఛార్జీల నిమిత్తం అధిక మొత్తంలో బకాయిలను విద్యుత్ సంస్థకు చెల్లించాల్సిన విషయం వాస్తవమేనా?

బి)అయితే, వాటి వివరాలు ఏమిటి? అట్టి వసూళ్లకు సంస్థ తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

సి)విద్యుత్ సంస్థ మునిసిపల్ భూములలో చేసిన సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల నిమిత్తం చెల్లించాల్సిన కౌలు మొత్తాన్ని విద్యుత్ సంస్థ మున్సిపాలటీలకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా?

డి) విద్యుత్ సంస్థకు మునిసిపలు పన్నులు చెల్లింపులో ఏదేని మినహాయింపు ఉందా?

**ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖామంత్రి ( శ్రీ కె. రోశయ్య ):**

ఎ) మునిసిపాలిటీలు, వీధి దీపాలు వాటర్‌వర్క్స్ సర్వీసుల నిమిత్తం డిస్కామ్‌లకు చెల్లించాల్సిన బకాయిల వివరములు సభ ముందుకు ఉంచడమైనది.

బి) ఎపిసిపిడిసిఎల్‌కు బకాయి ఉన్న మొత్తం రూ.9.01 కోట్లు, ఎపిసిపిడిసిఎల్‌కు బకాయి ఉన్న మొత్తం రూ.1.52 కోట్లు. విద్యుత్ బకాయిల చెల్లింపుకు క్షేత్ర అధికారులు క్రమం తప్పకుండా మునిసిపాలిటీలతో సంప్రదిస్తున్నారు.

సి) ప్రభుత్వం 2003, విద్యుత్ చట్టంలోని 164వ విబిగం ప్రకారం విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్ సరఫరా లైన్లను లేదా విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేయడానికి 7.10.2003 తేదీ ఇంధన (విద్యుత్–111) శాఖ , ఎం.ఎస్.నెం .115 జి.వోలో ఏపి ట్రాన్స్‌కోడిస్కామ్స్‌కు అధికారమిచ్చింది. ప్రతి సంవత్సరం ఏపిఇఆర్‌సి జారీ చేసే టారిఫ్ ఉత్తర్వుల ప్రకారం, స్థానిక సంస్థలకు విద్యుత్ సరఫరా అందే స్తంభాలు, లైన్లు, ట్రాన్‌ఫార్మర్లు ఇతర స్థాపనలపై కార్పొరేషన్‌చట్టం, జిల్లా మునిసిపాలిటిల చట్టం లేదా గ్రామ పంచాయితీల చట్టంతోపాటు ఏదేని చట్టంలోని నిబంధనల క్రింద లబించే ఏదేని పన్ను లేదా రుసుముకు సమానమైన అజనపు ఛార్జీని ప్రతి స్థానిక సంస్థ చెల్లించాలి అందుచేత ఏపి ట్రాన్స్‌కో డిస్కామ్‌లు ఏవేని స్థానిక సంస్థలకు ఏదేని పన్ను / రుసుంను చెల్లించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) లేదండి మునిసిపాలిటీలు కోరిన విధంగా డిస్కామ్‌లు భ వనాల ఆస్తి పన్నును నేరుగా చెల్లించడం ద్వారా లేదా విద్యుత్ ఛార్జీలతో సర్దుబాటు చేయడం ద్వారా చెల్లింపు చేస్తాయి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఇది ఒక రకంగా చూస్తే, చిన్న చేపను పెద్ద చేప తిన్నట్లుగా ఉంది. స్థానిక సంస్థల విషయంలో వీధి దీపాలుకానీ, త్రాగునీటికిగాని రె గ్యులర్‌గా ఇది ప్రజానీకానికి ఉచితంగా ఇచ్చే సదుపాయం. దానికి కరెంటుని ఉపయోగించుకుంటే అక్కడ మున్సిపాలిటీలు, ఇక్కడ పంచాయితీలు ఉన్నాయి. వీటికి సంబంధించి ఒక్కసారి క్యాటగిరి ఆలోచిస్తే, ఏ క్యాటగిరి క్రింద కలెక్ట చేస్తున్నారనేది ఒక్కసారి ఆలోచించమనండి. ఉచితంగా మున్సిపాలిటీలు సప్లయి చేసే కరెంటు వీధి దీపాలు, త్రాగునీటికి అవకాశం కల్పించి, నీటి పంపిణీ స్కీమ్‌కి వాడే కరెంటు విషయం కాకుండా వీటిని ఏ క్యాటగిరిలో చేర్చి సప్లయి చేస్తున్నారని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ 10.20

ఇదే సమయంలో పురపాలక సంఘ వీధులలో కాని, పురపాలక సంఘ స్థలాలలో కాని ట్రాన్స్‌కో వారి సబ్‌స్టేషన్స్ ఎన్ని తీసుకున్నారు? సబ్‌స్టేషన్స్ కాని, ట్రాన్స్‌ఫార్మర్స్ కాని, వీధి స్థంబలు కాని ఇవన్నీ కూడా పురపాలక సంఘ స్థలాలు ఉన్నాయి అన్న మాట మనం విస్మరించకూడదు. అదే విధంగా ఎలక్ట్రిసిటీ ఆఫీసులు కూడా పురపాలక సంఘ స్థలాలలో ఉన్నాయి. వీటికి టాక్స్ పే చేస్తున్న దాఖలాలు ఏ మునిసిపాలిటీలలో ఉండవు. కావాలంటే ప్రత్యేకించి నేను మా నెల్లూరి మునిసిపాలిటీని ఉదాహరణగా చూపించగలను. ఏ మునిసిపాలిటీల్లో కూడా వీటికి ఎన్‌క్రోచ్‌మెంట్ టాక్స్ లేదు. రోడ్లలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ఎన్‌క్రోచ్‌మెంట్ టాక్స్ లేదు. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లు అసలే ఇవి ఆర్థిక లేమితో బాధపడుతున్నాయి. స్థానిక సంస్థలను మరింతగా బాధపెట్టిన వారం అవుతాము. పురపాలక సంఘం వారు ఇచ్చే వీధి దీపాలకు కాని, వాటర్‌కు కాని ఏ క్యాటగిరీ క్రింద మీరు టాక్స్ వేస్తున్నారు? అదే విధంగా ప్రతి దానికి ఎన్‌క్రోచ్‌మెంట్ టాక్స్ ఉన్నప్పుడు –ఆఖరికి షాపు మీద వాడి పేరు గోడ మీద రాసుకున్నా టాక్స్ వేస్తున్నాము. అలాంటప్పుడు ట్రాన్స్‌కో వారికి ఎన్‌క్రోచ్‌మెంట్ టాక్స్ ఎందుకు లేదు? వారిని ఏ క్యాటగిరీ క్రింద చేస్తున్నారు? ట్రాన్స్‌కో వారు చేస్తున్నది బిజినెస్ కాదా?

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న అడగండి.

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి:– ప్రశ్నే అడుగుతున్నాను. ట్రాన్స్‌కో వారు వేసిన స్థంభాలలో ఉన్న ఎలక్ట్రిసిటీ వైర్స్‌నుంచి గృహాలకు కాని, సినిమాలకు కాని, ఇండ్రస్ట్రీస్‌కు కాని ఇవన్నీ కూడా బిజినెస్ క్రింది పోతున్నాయి. కరెంటు పాస్ అయితే బిజినెస్ క్రింద పురపాలక సంఘాలకు, పంచాయతీలకు వారి యొక్క స్థలాలు ఆక్రమించుకున్న దానికి టాక్స్ పెట్టి let them collect from the Local Bodies.

శ్రీ కె. రోశయ్య:– 2004 మార్చి 23 న ఆంధ్రప్రదేశ్ ఎకక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారు జారీచేసినటువంటి ట్యారిఫ్ ఆర్డర్ 2004–2005 ప్రకారం ఎల్.టి క్యాటగిరీ 6 క్రింద దీనిని ట్రీట్ చేస్తున్నారు. It is applicable for supply of energy for lighting on public roads and streets, thorough-fares including markets, car parking and taxi parking and also PWD scheme in the Local Bodies ie., Panchayats, Municipalities and Municipal Corporations, and metering is billed irrespective of tariff structure. అధ్యక్షా, స్ట్రీట్‌లైట్స్ క్రింద, పిడబ్ల్యుడి పంపింగ్ స్కీమ్ క్రింద, రోడ్లకు కూడా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన ఉత్తరువుల ప్రకారం ఛార్జ్ చేస్తున్నాము. మిత్రులు గౌరవనీయులు వివేకానందరెడ్డి గారు ఒక మాట చెప్పారు. మునిసిపాలిటీలకు చెల్లించవలసిన ప్రాపర్టీ టాక్స్ అంటే సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేసినప్పుడు కాని లేకపోతే పోల్స్ వేసినప్పుడు కాని మరొకటి ఇకాని అంటే ట్రాన్స్‌కో వారు మునిసిపల్ స్థలాలు వాడుకున్నా, మునిసిపల్ సర్వీసెస్ వాడుకున్నా అందరిలాగానే పే చేయాలి ఇప్పుడు నా దగ్గరున్న సమాచారం ప్రకారం వారు పే చేస్తున్నారు. పే చేసేటప్పుడు కొన్ని చోట్ల డైరెక్టుగా అక్కడ ఉన్న అధికారులు సంబంధిత పురపాలక సంఘాలకు పంచాయతీలకు పే చేస్తున్నారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో గ్రాంట్స్ రిలీజ్ చేసినప్పుడు ఉదాహరణకు – పురపాలక సంఘం ఉంది. ప్రభుత్వం పురపాలక సంఘాలకు కొంత డబ్బు రిలీజ్ చేసే సందర్భంలో ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి ఇప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు అనడం లేదు ట్రాన్స్‌కో నుంచి వచ్చే బిల్లును మినహాయించి ఆ డబ్బు వారికి ఇచ్చి మిగతాది రిలీజ్ చేస్తున్నారు. ఒకవేళ స్పెసిఫిక్‌గా నెల్లూరులో ఇలాంటి పేమెంట్ జరగలేదు అంటే నేను ఫ్రెష్‌గా చూచి ఎరియర్స్ లేకుండా చేసే ప్రయత్నం చేస్తాను.

## ఎస్.ఆర్.ఎస్.పి. ఎడమ కాలువ క్రింద మెట్‌పల్లి నియోజక వర్గంలోని చెరువులను నింపుట

ప్రశ్న నెం. 35 (63)

శ్రీ కొమిరెడ్డి శ్రీరాములు – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎస్ఆర్ఎస్పి, కాకతీయ ఎడమ ప్రక్కన గల గ్రామాలకు నీటిని సరఫరా చేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అన్నిగ్రామాలలోని చిన్న చెరువులను నింపడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) మెట్పల్లి నియోజక వర్గంలోని గ్రామాలన్నిటిలో గల చెరువులను నింపడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?

**భారీ సాగునీటి శాఖ మంత్రి (డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య ):**

అ) లేదండీ. ఎస్ఆర్ఎస్పి, కాకతీయ ఎడమ ప్రక్కన గల గ్రామాలకు సాగుకోసం నీటిని సరఫరా చేయడమవుతున్నది.

ఆ) అవునండీ. ఎస్.ఆర్.ఎస్. పి చెరువులను నింపడానికి ఉద్దేశించింది కానందున కాలవల ద్వారా చిన్న లేదా మధ్యతరహా చెరువులను నింపడం లేదు. ఎస్ఆర్ఎస్పి కాలువ వ్యవస్థ స్థానికీకరించిన ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నది. ఈ వ్యవస్థ క్రింద చెరువులను నింపాలని ఉద్దేశించలేదు.

ఇ) మెట్పల్లి నియోజకవర్గ గ్రామాలలోని ప్రతీ చెరువు స్వంతంగా ఈల్డ్ మరియు స్టోరేజ్ కెపాసిటీ కలిగి ఉన్నందున ఆ చెరువులను నింపే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ కొమిరెడ్డి రాములు:- అధ్యక్షా, గత 3, 4 సంవత్సరాల నుంచి వర్షం లేకుండా కరవు ఉన్నందున ఎస్ఆర్ఎస్సి క్రింద ఉన్న చెరువులను నింపవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు తాగునీటి కోసం చెరువులను నింపుతామని అన్నారు. మెట్పల్లిలోని, కోరుట్ల, మల్లాపల్లి మొదలైనఅన్ని మండలాల్లో చెరువులు ఎండిపోయాయి. వర్షాలు లేవు కాబట్టి తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది అవుతుంది కాబట్టి ఎస్ఆర్ఎస్పి కి దగ్గర ఉన్న ప్రాంతాలుగా ఈ గ్రామాలు ఉన్నందున వాటికి స్పెషల్ ప్యాకేజీ ఏదైనా తీసుకు వచ్చి నీళ్లు నింపవలసిన అవసరం ఉంది. ఎస్ఆర్ఎస్పి క్రింద ఉన్న చెరువులు, కుంటలలో నీరు నింపి తాగునీరు, సాగునీరు ఇవ్వకపోతే అక్కడ కరవు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సంవత్సరానికి ఒక్కసారైనా స్పెషల్ ప్యాకేజీ ఇచ్చి నీళ్లు నింపాలని మనవి చేస్తున్నాను. తాగునీరు గురించి మా జిల్లా మంత్రి సత్యనారాయణ గారు, మా జిల్లా ఎమ్పి చంద్రశేఖర రావు గారు సమీక్షా సమావేశాలు జరిపి తాగునీటి కోసం అన్ని చెరువులు నింపాలని, సిద్ధిపేట స్కీమ్లాంటి స్కీమ్ తెస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఆ స్కీము తెచ్చేంతవరకు బోర్స్ వేసినవి ఎండిపోతున్నాయి కాబట్టి మంత్రి గారు ఇమీడియట్గా స్పందించి వెంటనే తాగునీటి కోసం ఈ రెండు, మూడు రోజులలో నీరు నింపడానికి ఆదేశాలు ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. అక్కడ ఎక్కువ సమస్యాత్మకమైనఉన్నాయి కాబట్టి మంత్రి గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. పొన్నాల లక్ష్మయ్య:- నేను నా సమాధానంలోనే చెప్పాను. ఈ చెరువులు, కుంటలు నింపడానికి ఈ కాలువ ద్వారా అవకాశం లేదు. ప్రాజెక్టు దాని కోసం ఉద్దేశించబడింది కాదు. ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. అది కనుక పరిగణనలోకి తీసుకుంటే శ్రీరామ్సాగర్ ప్రాజెక్టు నుంచి 230 కి.మీ వరకు దాదాపు 1166 చెరువులకు అలాగే 7 టి.ఎమ్సిల నీరు అవసరం ఉంటుంది. అందుకోసం అది సాధ్యపడదు అన్నది ఖచ్చితంగా చెబుతూ, తాగునీటి కోసం ప్రత్యేకంగా ప్రతిపాదనలు ఇస్తే తప్పకుండా పరిశీలిస్తాను.

## నెల్లూరు జిల్లాలోని పొదలకూరులో ఆధునిక స్టేడియం నిర్మాణం

ప్రశ్న నెంబరు: 36(126)

సర్వశ్రీ ఏ. రామనాయణ రెడ్డి, ఏ వివేకానందరెడ్డి, ఏ. ప్రభాకర రెడ్డి, పి. శ్రీనివాసులు రెడ్డి, ఎమ్.వెంకటరమణ – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నెల్లూరు జిల్లా, పొదలకూరు గ్రామాలలో క్రీడల కోసం ఆధునిక స్టేడియాన్ని నిర్మించడం జరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎంత విస్తీర్ణంలో దీనిని నిర్మించడమవుతుంది?

**యూత్ అడ్వాన్స్‌మెంట్, పర్యాటక, సాంస్కృతిక (కీడలు) శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) లేదండీ. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ ప్రాజెక్టును చేపట్టడమవుతుంది.

ఆ) 9.34 ఎకరాల విస్తీర్ణం గల భూమిప్రతిపాదించిన స్టేడియం నిర్మాణం కోసం సిద్ధంగా ఉంది.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి:– మంత్రి గారు మొదటి ప్రశ్నకు లేదండీ అన్నారు. మళ్లీ కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ ప్రాజెక్టును చేపట్టడమవుతుంది అన్నారు. ఇక్కడ కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. నెల్లూరులోని పొదలకూరులో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడానికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు స్థలం సేకరించాలని చెప్పడంవల్ల స్థానికంగా ఉన్న పెద్దలతో మాట్లాడి ఈ స్థలం కూడా మేము సేకరించి స్పోర్ట్స్ అథారిటీకి అప్పచెప్పడం జరిగింది.

ఉ 10 . 30

స్పోర్ట్స్ అథారిటీ ఒప్పుకున్న తరువాత కన్సల్టెంట్స్ దగ్గర ఈ ప్రాజెక్టు తయారు కావాలంటే వారికి మేమే స్వయంగా పే చేసి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయించి ఇచ్చాము . దానిని కేంద్రప్రభుత్వ యూత్ సర్వీసెస్‌కు పంపడం జరిగింది . అక్కడనుండి ఇటీవల పొదలకూరు స్టేడియం కన్సిడరేషన్‌లో ఉందనే జవాబు మన స్పోర్ట్స్ అథారిటీకి వచ్చింది అనేది నా దగ్గర వున్న సమాచారం . మన రాష్ట్రం స్పోర్ట్స్ అథారిటీ నుండి దానికి మ్యాచింగ్ నిధులు ఇవ్వాలి . ఇంత ప్రాసెస్ జరిగిన తరువాత ఎటువంటి ప్రయత్నం లేదు అని ప్రభుతం చెప్పడం కాంట్రవర్సీగా ఉంది కాబట్టి మంత్రిగారిని అడిగేది స్థలం సేకరించి ప్రభుత్వానికి రిపోర్టు వెళ్లిన తరువాత కేంద్రం నుండి కన్సిడర్ చేస్తున్నాము అనే రిప్లయి స్పోర్ట్స్ అథారిటీకి వచ్చిన తరువాత లేదు అనే సమాధానం సరైనది కాదని నా భావన . మంత్రిగారిని కోరేది పొదలకూరు స్టేడియంకు రాష్ట్రప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ఎంత మ్యాచింగ్ గ్రాంటు రిలీజ్ చేస్తున్నారు . ఈ ప్రతిపాదించిన దాంట్లో భారతప్రభుత్వం ఎంత పోర్షన్ ఇవ్వడానికి చేయడానికి అంగీకరించారు ? ఎప్పుడు ఆదేశాలు ఇచ్చారు ? దానికి ఎప్పుడు శ్రీకారం చుట్టబోతున్నారు . ఇది కాక నెల్లూరు జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రింద ఇంకా సర్వేపల్లి, ముత్తుకూరు, కావలి నియోజకవర్గాలలో కూడా ప్రతిపాదించిము . నెల్లూరు జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు సంబంధించి మంత్రిగారు సమగ్రమైన సమాచారం ప్రత్యేకించి పొదలకూరు స్టేడియంపై పూర్తి వివరాలు అందించి ఎప్పుడు ప్రారంభించబోతున్నారు చెప్పాల్సిన అవసరం ఉందని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : పొదలకూరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టదలచుకున్న దాంట్లో ఎటువంటి తేడా లేదు . అది భారతప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉంది . అక్కడినుండి అప్రూవల్ రావాలి . మనం పంపిన 4 ప్రాజెక్టులకు గాను మూడు రిజెక్ట్ చేశారు, పొదలకూరు వారి పరిశీలనలో ఉంది . ప్రశ్న రాగానే స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో మాట్లాడాము . భారత ప్రభుత్వానికి రిమైండ్ చేసి త్వరగా వారి పర్మిషన్ తెచ్చిన తరువాత ప్రారంభించడం జరుగుతుంది . దీనికి రు 72 లక్షలు ఎస్టిమేట్ చేశాము . 10 శాతం పబ్లిక్ కంట్రిబ్యూషన్, 45 శాతం భారతప్రభుత్వం , 45 శాతం రాష్ట్రప్రభుత్వం భరించడం జరుగుతుంది . ఆ ప్రాజెక్టు తప్పకుండా చేపడతాము . మీ ద్వారా మనవి చేసేది వారు సీరియస్‌గా కన్సిడర్ చేస్తున్నారు .

అప్రూవల్ రాగానే తప్పకుండా టేకప్ చేస్తాము . In this connection, I have personally directed the officials concerned to pursue the matter.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మంత్రిగారు స్టేట్, సెంట్రల్, పబ్లిక్ కంట్రిబ్యూషన్ రేషియో చెప్పారు . భారత ప్రభుత్వం వారి పార్ట్, 45 శాతం వారు మన ప్రభుత్వానికి ఇస్యూచేయడానికి యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉందని అంగీకరిస్తున్నామనే కమ్యూనికేషన్ మనకు వచ్చింది . మన ప్రభుత్వం పార్టు రిలీజ్ చేయడానికి అభ్యంతరాలు లేవు . మనం అప్రూవ్ చేసి కేంద్రానికి పంపాము . కాబట్టి రాష్ట్రప్రభుత్వం రిలీజ్ చేయాల్సిన ఫండ్ రిలీజ్ చేయండి .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : రాష్ట్రప్రభుత్వం షేర్ రిలీజ్ చేయడానికి ముందుగా సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవల్ వచ్చిన తరువాత రిలీజ్ చేయాలి కాబట్టి వచ్చిన వెంటనే స్టేట్ గవర్నమెంట్ ఫండ్ రిలీజ్ చేసి ఈ ప్రాజెక్టు వెంటనే ప్రారంభిస్తాము .

## కృష్ణా పుష్కరాల పనులకు నిధులు

ప్రశ్న నెం.37(70)

Given notice of by Sri Devineni Uma Maheswara Rao(Nandigama) - Will the Minister for Endowments be pleased to state:

a) Whether the Government has sanctioned any special funds to take up works in connection with the forthcoming Krishna Pushkarama;
b) If sok, the nature of works to be taken up and the amount of special funds sanctioned therefor;
c) Whether there is any proposal to construct bathing ghats for the pilgrims; and
d) If so, the details thereof?

**Minister for Endowments(Sri M. Satyanarayana Rao):**

a) Yes Sir. An amount of Rs. 276.00 crores was accorded as an administrative sanction for Krishna Pushkaram 2004. The concerned administrative departments of Secretariat are requested to meet the requirements of the funds from their own budget for 2003-2004 and 2004-2005.
b) To provide amenities to the visiting pilgrims of Krishna Pushkaram.
c) Yes Sir.
d) 191 bathing ghats are proposed to be constructed in five districts viz. Mahabubnagar 17, Nalgonda 19, Kurnool 8, Guntur 47 and Krishna 100.

శ్రీ డి ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాలకు ఎంతో విశిష్టత ఉంది . కృష్ణ పుష్కరాల సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత పనులకు బ్రేక్ అని పేపర్లలో పెద్దఎత్తున ప్రచారం జరిగింది . కృష్ణా పుష్కరాలకు ఎంత ఖర్చవుతుందో కృష్ణలో మునిగివచ్చిన తరువాత తెలుస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ ఎం సత్యనారాయణ రావు చెప్పడంతో మంత్రివర్గ సమావేశంలో కొతసేపు నవ్వులు విరిశాయి . గోదావరి పుష్కరాల గురించి ప్రస్తావించుతూ, మతపరమైన కారణాలకు 200 కోట్లు ఖర్చుచేయడం దండుగ అనే ........

మిస్టర్ స్పీకర్ : మీకుతెలుసు . మీరు క్వశ్చన్‌కు సంబంధించిన సప్లిమెంట్ అడగండి . You please don't read the whole thing.

శ్రీ డి ఉమా హమేశ్వర రావు : దయచేసి స్పీకరుగారి దృష్టికి ఎందుకు తెస్తున్నానంటే, పేపర్లో ప్రభుత్వం తరపున ఖండన రాలేదు . పుష్కరాల పనులు బ్రేక్‌చేసి పనులు నిలిపివేయాలని చెప్పారు . అసెంబ్లీలో ప్రశ్న వచ్చే సమయానికి కృష్ణా

పుష్కరాల నిధులు 164 కోట్లుగా నేను పేపర్లో చూశాను . జిల్లా కలక్టర్ల సమావేశం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు కనీసం 5 జిల్లాల కలక్టర్లను కూర్చోబెట్టి కృష్ణా, గుంటూరు, నల్గొండ, మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాల్లో పుష్కరాల ఏర్పాట్లు ఏ విధంగా ఉందనేది పర్యవేక్షించలేదు . ఆ నదీ పరీవాహక ప్రాంతానికి భారీ ఎత్తున నిధులు వస్తాయనే ఉద్దేశ్యంతో దేవుళ్లను తెచ్చి బయట కూర్చోబెట్టారు . కృష్ణా జిల్లాలో రు . 6 1/2 కోట్లు దేవాలయాలకు ఇస్తామని చెప్పారు . తరువాత రు . 1 1/2 ఇస్తామని చెప్పారు . మంత్రిగారు రు 276 కోట్లు ఇచ్చామని చెబుతున్నారు . ఏ డిపార్ట్‌మెంట్‌కు ఎంత ఇచ్చారు . బడ్జెట్‌లో ఎంత ప్రతిపాదించారు ? ఈ పుష్కరాలు బ్రహ్మాండంగా చేయడానికి విజయవాడలో ట్రాఫిక్ సమస్య పెద్దఎత్తున ఉంది . కోటిమందికి మించి భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి అక్కడ ఫ్లై వోవర్ బ్రిడ్జి నిర్మించడానికి నేషనల్ హైవే డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడారా ? వారికి ఇబ్బంది లేకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? ఆలయం బయట వున్న విగ్రహాలకు నష్టం వాటిల్లకుండా ఆ దేవాలయాల రిపేర్లకు రెండు మాసాలలో నిధులు ఇచ్చి రిపేర్లు చేయించుతారా ? లేక స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటారా ? క్యాబినెట్ సబ్ కమిటీ దీనిపై ఉన్నప్పటికీ సమీక్ష చేయకుండా కాలక్షేపం చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వచ్చి 50 రోజులు అయినా వీరికి చిత్తశుద్ధి లేదు . దీనిపై ప్రభుత్వ ం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎం. సత్యనారాయణ రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు ఏదైతే ప్రశ్నించారో, దీనిపై కొంత మిస్ అండర్‌స్టాండింగ్ ఉంది దానికి తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాను . వారు చెప్పిన రు 276 కోట్లు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ జరిగిన మాట వాస్తవం . దాని తరువాత జిల్లా కలక్టర్లకు ఇచ్చిన ఆదేశాలపై శ్రద్ధ తీసుకోలేదు . అప్పటి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ వహించలేదు . నేను స్వయంగా నాలుగు జిల్లాలు తిరగడమే కాకుండా వారు కూడా ఆ సమావేశానికి వచ్చి ఉంటారు . కృష్ణా గుంటూరు, కర్నూలు, మహబూబ్ నగర్ వెళ్లాను, అధికారులతో , జిల్లా కలక్టర్లతో సమావేశం జరిపి, ఎంత అవసరం ఉంటుంది ? అనే విషయాలు చర్చించడం జరిగింది . వచ్చే భక్తులకు సౌకర్యాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు అంటూ, ఇంతకుముందు గోదావరి పుష్కరాల అనుభవం ఉంది కాబట్టి అటువంటి పొరబాట్లు జరుగకుండా పుష్కరాలకు సంబంధంచిన ఎటువంటి ప్రతిపాదన అయినా అంగీకరిస్తాము .
ఉ.10.40

రు.276 కోట్లే కాదు, అంతకు మించి అవసరమైతే ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాము. కృష్ణా పుష్కరాల విషయంలో ఏ రకమైన మిస్-అండర్‌స్టాండింగ్స్ వుండవద్దు. కృష్ణా పుష్కరాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. పుష్కరాలకు వచ్చే యాత్రికులకు సౌకర్యాలను కల్పించే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు. దీనికి అనవసరమైన ప్రాపగండ చేయకండి, మీరు కూడా తప్పుగా అర్థం చేసుకోకండని కోరుతున్నాను.

మేము 10వ తారీఖు నాడు 6గురు సభ్యుల కమిటీతో విజయవాడకు వస్తున్నాము. అక్కడ 5 జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులు, ఎం.పి.లు, మేయరు, మునిసిపల్ చైర్మన్లను సమావేశపరచి, అందరు ఆఫీసర్లను కూడా పిలిచి, వారి రిపోర్ట్స్ కూడా తీసుకుని, మీ అభిప్రాయాలను కూడా తీసుకుంటాము. మీరు ఎంత కావాలంటే అంతా ఇస్తాము, యాత్రికులకు సౌకర్యాలను కల్పించే విషయంలో వెనుకాడేది లేదు. ఆ విషయంలో ఎటువంటి బాధ అవసరం లేదు.

## మెట్రోవాటర్ బోర్డులో ప్రయివేటు కన్సల్టెంటుల నియామకం

ప్రశ్న నెం.38(96)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ః

(ఎ) కార్యనిర్వాహక అభివృద్ధి కార్యక్రమం (ఇ.డి.పి.) క్రింద బోర్డు ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి హెచ్.ఎం.డబ్ల్యు. ఎస్.ఎస్.బి. ప్రైవేటు కన్‌సల్టెంట్స్‌ను నియమించిన విషయం వాస్తవమేనా ?
(బి) అయితే, పై కన్‌సల్టెంట్స్ బోర్డుకు అధిక మొత్తంలో నష్టాలు వచ్చేలా వివిధ పనులను నిర్వహించేందుకు కొంతమంది ప్రైవేటు వ్యక్తులను నియమించారా ?
(సి) ఈ ప్రయివేటు కన్‌సల్‌టైంట్స్ బోర్డుకు అధిక మొత్తంలో నష్టం వచ్చేలా వివిధ పనులను నిర్వహించేందుకు కొంతమంది ప్రైవేటు వ్యక్తులను నియమించిన విషయం కూడా వాస్తమేనా ?
(డి) అయితే అందుకు గల కారణాలు ఏమిటి ?

**మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః**

(ఎ) లేదండీ
(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(సి) లేదండీ
(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి ః అధ్యక్షా, వాటర్ బోర్డ్‌లో కన్‌సల్టెంట్స్ పేరుతో అక్కడ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు, వారికి కావలసిన వ్యక్తులను తీసుకోవడంవల్ల హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డ్‌లో లక్షలాది రూపాయలను వృధాగా దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ రకరకాలుగా ఏ అవసరం వచ్చినా, వాటర్ బోర్డ్‌లో ఏదో ఒక పేరుతో కన్‌సల్టెంట్స్‌ను నియమిస్తున్నారు. బోర్డ్‌ను పూర్తిగా కన్‌సల్టెంట్స్‌కు అప్పగించడంవల్ల ఈ కన్‌సల్టెంట్సే వాటర్ బోర్డ్‌ను నడుపుతున్నారా అనే అనుమానం మాకు కలుగుతోంది. అంతే కాకుండా హైదరాబాదు నగరంలో, అంబర్ పేటలో ఒకటి, ట్యాంక్‌బండ్ దగ్గర ఒకటి ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ వున్నాయి. అయితే అవి ప్రస్తుతం పనిచేయడం లేదు.

పనిచేయకపోగా, వాటిని కన్‌సల్టెంట్స్‌కు అప్పగించి, వారితో నడిపిస్తున్నారు. అంతే కాకుండా శిక్షణ పేరుతో కూడా కన్‌సల్టెంట్స్‌ను నియమించారు. అయితే అక్కడ శిక్షణ మాత్రం లేదు. శిక్షణా శిబిరాలు మాత్రం ఏదో ఒక పేరుతో పెడుతున్నారు తప్ప, ఏ ఒక్క రోజూ అక్కడ శిక్షణ ఇచ్చిన దాఖలాలు లేవు. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ఏమి చర్య తీసుకున్నారు ? ఒకవేళ తీసుకోనట్లయితే ఏమి చర్య తీసుకోబోతున్నారు ?

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, ఎప్పటికప్పుడు ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు ఏవో గుడారాలు వేసి ట్రైనింగ్ ఇస్తున్నారనే విషయం వాస్తవం కాదు. దీనికి పర్మనెంట్‌గా 2001లో రు.1.00 కోటి ఖర్చుతో ఒక స్టాఫ్ కాలేజ్‌ను నిర్మాణం చేయడం జరిగింది. వాటర్ బోర్డ్‌లో 33 సంవత్సరాల అనుభవం కలిగిన 5 గురు వ్యక్తులను ఆ స్టాఫ్ కాలేజ్‌లో ఫాకల్టీ మెంబర్లుగా నియమించడం జరిగింది. అదే విధంగా మిలిటరీలో అనుభవం కలిగిన, వాటర్ బోర్డ్‌లో 33 సంవత్సరాలు అనుభవం కలిగిన అధికారులను స్టాఫ్ కాలేజ్‌లో నియమించడం జరిగింది. బోర్డ్‌లో దాదాపుగా 6000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈనాడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారికందరికీ శిక్షణనిచ్చి, వారిలో నైపుణ్యాన్ని పెంచే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు

జరుగుతున్నాయి. ఇందులో ఏ విధమైన అవకతవకలు లేవు. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఇవన్నీ పరిశీలన చేస్తాము. శిక్షణ మాత్రం జరుగుతోంది. అక్కడ స్టాఫ్ కాలేజ్‌కు భవనం మాత్రం పర్మనెంట్‌గా నిర్మించడం జరిగింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, అక్కడ శిక్షణ జరుగుతోందనే మాట మంత్రిగారు చెబుతున్నారు. శిక్షణ జరుగుతున్నట్లు మాత్రమే చెబుతున్నారు కాని అక్కడ శిక్షణ జరగడం లేదు. దానిని మరొకసారి పూర్తిగా పరిశీలించమని మంత్రిగారిని కోరుతున్నాను. అంతే కాకుండా హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డ్‌లో ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్, అనుభవజ్ఞులైన సీనియర్ ఇంజనీర్లు వున్నారు. వారినందరినీ కాదని, ఇంకా అంతకంటే మంచి బ్రహ్మాండంగా పనిచేస్తారని కన్‌సల్టెంట్స్‌ను నియమించామనడం కరెక్ట్ కాదు. అది కేవలం వారికి పదవులను కల్పించడం కోసమే, వారి నిరుద్యోగాన్ని పోగొట్టడం కోసమే నియమించడం జరిగింది కాని, అక్కడ నిజమైన శిక్షణ జరగడం లేదు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, శిక్షణ జరుగుతోంది, దానిని పరిశీలన చేస్తాము. అది అవసరం వున్నదో, లేదో కూడా ఆలోచన చేసి చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 40 (186) is postponed at the request of the Member.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ – ఛాన్స్‌లర్ కక్షసాధింపు ధోరణితో వ్యవహరించుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 40–ఎ(79–పి)

Messrs. Nomula Narasimhaiah, Paturu Ramaiah, M. Abdul Gafoor, Thammineni Veerabhadram(Khammam), Kolaka Lakshmana Murthy (Lakshmana Murthy) , Masku Narsimha(Ibrahimpatnam), Julakanti Ranga Reddy(Miryalaguda), Sunnam Rajaiah (Bhadrachallam) and Katta Venkatanarasaiah (Madhira) - Will the Minister for Higher Education be pleased to state:

a) Whether it is a fact that normal academic atmosphere is lacking in Andhra University due to the vindictive functioning of the Vice-Chancellor,
b) Whether the Government has appointed any Committee to look into the matter and subkit a report; and
c) If so, the details of the report and the action taken thereon?

**Minister for Higher Education (Sri P.Venkateshwara Rao):**

a) No Sir.
b) No Sir.
c) Does not arise.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మాత్రం కొంచం ఇబ్బందికరంగా వుంది. ఎందుకంటే ఒక చోట హరికథ చెప్పే భాగవతార్‌గారు ఒక అడవిలో హరికథ చెబుతూ అడవి జంతువులు వస్తే చూసి భయపడవద్దని చెప్పారట. హరికథ చెబుతుండగా మధ్యలో ఒక మదపుటేనుగు రాగానే అక్కడ నుంచి ఆయన పారిపోయి, అది అక్కడ నుంచి వెళ్లిన తరువాత వచ్చారట. అప్పుడు గజం మిథ్య, పలాయనం మిథ్య ఇందులో ఏమీ లేదు, కూర్చోమని అన్నారట.

అదే విధంగా ఇక్కడకు వి.సి.గారు వస్తే అసెంబ్లీ ఆవరణలో జరిగిన రగడ అంతా మనమందరం ఎలక్ట్రానిక్ మీడియాలో తిలకించాము. ఈ పరిస్థితి లేదంటే కాదు. నేను క్యాటగారికల్‌గా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, 25 రోజులలో రిటైర్ అయిపోయే అప్పారావు అనే ఉద్యోగిని, ఆయనకు వ్యతిరేకంగా కామెంట్ చేసారని సస్పెండ్ చేసారు. పాపం ఆయనను వేరే ఏ

రకంగా మోసినా, మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫొటోలు తీసేస్తే నేను గతంలో, ఇదే హౌజ్‌లో ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వున్న పరిస్థితులో వారు కొంత జ్ఞానోదయం కలిగి, రీకలెక్ట్ చేసుకుంటే అభ్యంతరం లేదు.
ఉ.10.50

మొట్టమొదట నేను తమరి ద్వారా కోరేదేమిటంటే, రెండు మూడు విషయాలను క్యాటగారికల్‌గా రెక్టిఫై చేసుకోమని కోరుతున్నాను. ఇందులో ప్రధానమైన విషయం ఏమిటంటే, అక్రమంగా ప్రొఫెసర్లను, కొంత మంది ఉద్యోగులను తొలగించారు. వాళ్లను రీ-ఇన్‌స్టేట్ చేస్తారా, లేదా? రెండవది, 38 మంది విద్యార్థుల, అందులో ఎక్కువగా దళితులే, పి.జి.కోర్సులను రద్దు చేశారు. వాటిని పునరుద్ధరిస్తారా, లేదా? ఆ యూనివర్సిటీకి సంబంధించి ఫీజులను చాలా ఇర్రేషనల్‌గా పెంచారు. వాటిని తగిన విధంగా గతంలో మాదిరిగా ఉంచుతారా, లేదా? ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో విద్యార్థులకు అనేక రకాలుగా ఇబ్బందులు జరుగుతున్నాయి. పాపం, మాజీ శాసనసభ్యురాలైన పిన్నింటి వరలక్ష్మిను కూడా డిస్‌మిస్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గాని, ఏ యూనివర్సిటీ అయినా గాని ఏదీ కూడా it is not relating to anybody's estate. మనం ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. ఏ ఒక్కరి మీదా కక్ష సాధింపు ధోరణి మా వైపు నుండి లేదా ప్రభుత్వం నుండి కూడా ఉండదని భావిస్తున్నాను. ఆ వైస్ ఛాన్సలర్‌ను పిలిచి వీటన్నింటిని రెక్టిఫై చేయిస్తారా లేదా క్యాటగారికల్‌గా సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. వేంకటేశ్వరరావు : ప్రొఫెసర్ల విషయం గౌ.సభ్యులు చెప్పారు. సి.సి.ఎ.రూల్స్ ప్రకారం ఏ ఉద్యోగి అయినా సెలవులో వెళ్లినపుడు, మంజూరైన సెలవు పూర్తి కాగానే తిరిగి ఉద్యోగంలో చేరాలి. లేదా అవసరమైతే సెలవు ఎక్స్‌టెండ్ చేయమని లెటర్ పంపించి అయినా ఉండాలి. ఆ విధంగా చేయకపోయినట్లయితే దానిని అనాథరైజ్డ్ ఆబ్సెన్స్‌గా పరిగణింపబడుతుంది. ఆ కారణం చేతనే యూనివర్సిటీ ఉద్యోగస్తులైనటువంటి ప్రొఫెసర్ ఎన్.బాబయ్య, ప్రొ. కె. వాసుదేవ, ప్రొ. పి.వరలక్ష్మిలను సర్వీసు నుండి తొలగించడం జరిగింది. గవర్నమెంట్ రూల్స్ ప్రకారం వీరందరికీ అన్ని రకాల అవకాశాలు కల్పించడం జరిగింది. మరియు ఇంటర్నల్ లీగల్ సెక్షన్ ద్వారా నోటీసులు జారీ చేయడం, రూల్స్ ప్రకారం ఎంక్వయిరీ కూడా జరిపించడం జరిగింది. ఆ తరువాత ఆ విషయాన్ని యూనివర్సిటీ యొక్క ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ముందు 8-2-2004వ తేదీన ఉంచడం జరిగింది. దాని యొక్క నిర్ణయం ప్రకారం 1-03-2004 నుండి వారిని సర్వీసు నుండి తొలగించడం జరిగింది.

ప్రొ.సూరప్పగారి మీద యూనివర్సిటీ ఉద్యోగస్తులైన శేషారత్నం, సీతాలక్ష్మిలు ఆరోపణలు చేస్తూ కంప్లయింట్‌ను యూనివర్సిటీ అధికారులకు ఇవ్వడం జరిగింది. దాంతో సూరప్పగారు కూడా ఆ ఇద్దరి ఉద్యోగస్తుల మీద ప్రత్యారోపణలు చేయడం జరిగింది. అయితే విచారణలో ఇద్దరు మహిళా ఉద్యోగస్తులు ఇచ్చిన ఫిర్యాదులోని ఆరోపణలు కరెక్టుగానూ, సూరప్ప చేసిన ఆరోపణలు నిరాధారంగానూ తేలాయి. ఆ రిపోర్టును కూడా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ముందు పెట్టి సూరప్పగారిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దరిగింది. అదే విధంగా 130 మంది ఉద్యోగులను తొలగించిన విషయమై ఇటీవల అసెంబ్లీ ప్రాంగణంలో కూడా గొడవ జరిగిన విషయం తెలిసిందే. దానికి సంబంధించి ఎంక్వయిరీ జరిపించి, గవర్నమెంట్ యొక్క ఆదేశాల ప్రకారం 130 మంది ఉద్యోగస్తులను రీఇన్‌స్టేట్ చేసుకోవడం జరిగింది. దానిని పేపర్లో కూడా ప్రచురించారు. యూనివర్సిటీ ఆ కార్యక్రమంలో ఉన్నారని మనవి చేస్తున్నాను. యూనివర్సిటీలో అన్నీ కూడా సక్రమంగా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అసలు విషయం వదిలిపెట్టారు మంత్రిగారు.

శ్రీ కె.మురళీ మోహన్ (ఎచ్చెర్ల): అధ్యక్షా, ఆంధ్రా యూనివర్సిటీ వి.సి. గురించి రాష్ట్రంలోని అందరికీ తెలుసు. ఆయన దళితుల్ని గాని, బి.సి.లను గాని అందరినీ ఇబ్బందులు పెడుతున్నాడు. ప్రతి సంవత్సరం 500 మంది వరకు విద్యార్థులు రోడ్ల మీద ఉండవలసిన పరిస్థితి ఉంటున్నది. హాస్టల్స్‌ను అన్నీ మూసివేసి, సంవత్సరం మొత్తం ఫీజులను కట్టమనే పరిస్థితి ఏర్పడింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఆయన్ని నియమించడంతో తెలుగుదేశం పార్టీ ఏది చెపితే అది చేయడం వల్ల ఈ రోజు చాలా మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులనే కాకుండా, ఉద్యోగస్తులను, ప్రొఫెసర్లను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.........

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి మురళీగారూ.

శ్రీ కె.మురళీ మోహన్ : మన ప్రభుత్వం వచ్చింది కాబట్టి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను, బి.సి.లను అందర్నీ చక్కగా చూస్తుంది కాబట్టి ఈ వి.సి. సింహాద్రి విషయంలో ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకోవాలి. ఆంధ్ర యూనివర్సిటీలో బి.టెక్ చేస్తూ, ఒకవేళ ఐ.ఐ.టిలో అడ్మిషన్ దొరికితే, ఐఐటి సీటునైనా క్యాన్సిల్ చేసుకోండి లేదా నాలుగు సంవత్సరాల ఫీజు అయినా కట్టండని ఒత్తిడి చేస్తున్నాడు. ఒక పి.జి. చేసిన తరువాత రెండవ పి.జి.లో అడ్మిషన్ ఇవ్వడం లేదు. అదే విధంగా పి.జి. చేసిన విద్యార్థులు లా చదువుకోవడానికి అడ్మిషన్ కాని, హాస్టల్ సౌకర్యం కాని ఇవ్వడం లేదు. ఈ విధంగా ప్రతి విషయంలో విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : అధ్యక్షా, ఆంధ్రా యూనివర్సిటీ అఫేర్స్ గురించి హౌజ్‌లో గాని, హౌజ్ బయట గాని గత రెండు, మూడు సంవత్సరాల నుండి చర్చ జరుగుతున్నది. అధికారులు ఏమి వ్రాసి ఇస్తే, దానినే మంత్రిగారు చదివితే ఇక రాష్ట్ర మంత్రివర్గం ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా గైడ్ చేస్తుంది? సింహాద్రి మీద అనేక అలిగేషన్స్ ఉన్నాయి. ఆయన విండిక్టివ్‌గా విక్టిమైజ్ చేస్తున్నాడు. చాలా మంది విద్యార్థులను తొలగిస్తున్నాడు. యూనివర్సిటీ స్టాఫ్ అంతా టెర్రరైజ్ అయి ఉన్నారు. అక్కడ ఒక ఎమర్జన్సీ వాతావరణం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. ప్రభుత్వం అతన్ని తొలగించి, అతను నిర్వహిస్తున్న అన్‌డెమక్రాటిక్ యాక్ట్స్‌ను రెక్టిఫై చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చే పద్ధతిలో గవర్నమెంట్ ఆలోచిస్తుందా లేదా అనేది ముఖ్యం . అలా కాకుండా, లేదండీ, లేదండీ అనే పద్ధతిలో ప్రభుత్వం సమాధానం చెప్పితే న్యాయం జరగదు. అతను ఇటువంటి పనులు ఏమీ చేయకపోతే ఆ రోజున అసెంబ్లీలో అంత గందరగోళం ఎందుకు జరుగుతుంది, ఆ రోజున ఎందుకు అసెంబ్లీలో చర్చకు వస్తుంది? అతని యొక్క అన్‌డెమక్రాటిక్ యాటిట్యూడ్‌ను బలపరుస్తున్నామని, సింహద్రిని బలపరస్తున్నామని చెప్పండీ పోనీ, ప్రజలు తెలుసుకుంటారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. సింహాద్రిగారి యొక్క అప్రజాస్వామిక చర్యల వల్ల, నిరంకుశ చర్యల వల్ల యూనివర్సిటీ అంతా చాలా అరాచక పద్ధతిలో నడుస్తున్నది. సింహద్రి మీద చర్యలు తీసుకొంటారా లేదా, తొలగించబడిన విద్యార్థులకు తిరిగి అడ్మిషన్ కల్పిస్తారా లేదా, ఉద్యోగాల్లో నుండి తొలగింపబడిన అధ్యాపకులను రీఇన్‌స్టేట్ చేస్తారా లేదా? ఇవన్నీ సరి చేస్తారా లేదా? గతంలో కమిటీ వేశారు. కమిటీ రిపోర్టు కూడా ఉంది. లేదని మంత్రిగారు చెపుతున్నారు. కాబట్టి మంత్రిగారు దయచేసి అధికారులు వ్రాసింది కాకుండా, ప్రభుత్వం తరపున సమధానం చెప్పండి. బయట వాతావరణం చాలా సీరియస్‌గా ఉంది.

డా.కె. రవి (శృంగవరపుకోట): అధ్యక్షా, ఆంధ్రా యూనివర్సిటీ వి.సి. వ్యవహార శైలి రోజు రోజుకి విపరీత పరిణామాలకు దారి తీస్తున్నది. ఈ రోజు విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తున్నదా లేకపోతే సింహాద్రిగారు తన స్వంత చట్టాలను తయారుచేసుకుని పరిపాలిస్తున్నారా అర్థం కాని రీతిలో ఉంది.....

మిస్టర్ స్పీకర్ :ప్రశ్న అడగండి.

డా.కె.రవి : చాల స్పష్టంగా చెపుతున్నాను. దాదాపుగా రెండు నెలల నుండి ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో దాదాపు 400 మంది విద్యార్థులు, ఉద్యోగస్తులు నిరాహారదీక్ష చేస్తున్నా, సరైనటువంటి స్పందన లేని పరిస్థితి అక్కడ ఉంది. దీనిని చాల తీవ్రంగా పరిగణించవలసిన అంశం . వి.సి. తన పదవీ చేపట్టినప్పటి నుండి ఈ రోజు వరకు వేలాది మంది విద్యార్థులను రోడ్ల మీద పడుకోబెట్టిన సంఘటనలను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సంవత్సరానికి 2500 మంది విద్యార్థులు అడ్మిట్ అవుతుంటే, అందులో 1400 మందికి హాస్టల్ అడ్మిషన్ ఇవ్వకుండా, నిరాకరిస్తూ , విద్యార్థులను వీధులపాలు చేస్తున్న సంఘటనను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు కానివ్వండి, అధ్యాపకులు కానివ్వండి, ఉద్యోగులు కానివ్వండి ఈ విషయాలన్నింటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి, తమ సమస్యల్ని పరిష్కరింప చేసుకోవాలనే ఆలోచనతో ఉన్నారు. వారి యొక్క హృదయ ఘోషను ఈ సభలో తెలియచేస్తున్నాను.
ఉ.11.00

అకారణంగా 130 మంది ఉద్యోగులను ఉద్యోగాలనుండి తొలగించారు. ఆరుగురు ప్రొఫెసర్స్‌ని తొలగించారు. హెచ్.ఆర్.ఎమ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డా. జాన్‌ని వ్యక్తిగత కారణాలతో ఉద్యోగం నుండి తొలగించారు. మంత్రిగారు వీటి విషయమై సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. మీకు సమాధానం వస్తుంది.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, వైస్ ఛాన్సిలర్ పై వచ్చిన ఆరోపణలపై గత తెలుగుదేశం ప్రభుత్వం, ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఎంక్వయిరీ కమిటిని వేసింది. వారు ఎంక్వయిరీ చేశారు. ఎంక్వయిరీ రిపోర్టు వైస్ ఛాన్సిలర్‌కి అనుకూలంగా ఇవ్వడం జరిగింది. ఆ కమిటి రిపోర్టుని, సభ్యులు చూపించమని అడిగితే చూపిస్తానని మనవి చేస్తున్నాను. ఏదేమైన, వైస్ ఛాన్సిలర్‌పై ఆరోపణలు ఉన్న మాట వాస్తవం. యూనివర్శిటీ క్యాంపస్ లో కొంత అలజడి ఉన్న మాట కూడా వాస్తవం. దీనిపైన సభ్యులు ఏదైనా కోరితే ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌తో గానీ, రిటైర్డ్ జడ్జీతో కానీ, విచారణ జరిపించడానికి అభ్యంతరం లేదు. వి.సి. పై సభ్యులు ఏవైతే చెపుతున్నారో ఆ ఆరోపణలను వ్రాసిస్తే దానిపై తగు విచారణ చేయించి, అక్కడ ఉన్న పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఏ. గపూర్ :- ప్రభుత్వం ఎంక్వైరీకి ఆదేశిస్తుందని చెపుతోంది. గతంలో జరిగిన ఎంక్వైరీ రిపోర్టు సభలో పెడతామని అంటున్నారు. మంచిదే. యూనివర్శిటీ నుండి తొలగించ బడిన విద్యార్థులు చాలా మంది ఉన్నారు. రిసెర్చ్ చేయడానికి వచ్చిన స్కాలర్స్‌ని తొలగించారు. అక్కడ ఇటువంటి ఇర్రెగ్యులారిటీస్ చాలా జరిగాయి. వీటిని రెక్టిఫై చేయాలి. వి.సి. పై ఎంక్వైరీ వేయడం ఒక పార్ట్, తొలగించిన విద్యార్థులను రీఇన్‌స్టేట్ చేయండని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :- సభ్యులు ఏవైతే చెపుతున్నారో ఆ ఆరోపణలను వ్రాసిస్తే, రెక్టిఫై చేయడానికి అవకాశం ఉంటే, తప్పకుండా as per the Rules and Regulations of the University Act రెక్టిఫై చేయిస్తాము. వి.సి.పై అలిగేషన్స్ ఉంటే వాటిపై ఎంక్వైరీ చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎక్కడా ఎవర్నీ షీల్డ్ చేయడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: For further information, you can write to the Minister. I have called Minister for Roads and Buildings. Please sit down.

శ్రీ నోముల నర్సింహయ్య :- ఎప్పటిలోపు చర్యలు తీసుకొంటారో చెప్పండి.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :- నర్సింహయ్య గారు ఎప్పటిలోపు చేస్తారని అడిగారు. Reinstate నిమిత్తం, మీరు వ్రాత పూర్వకంగా వ్రాసిచ్చినప్పటి నుండి ఒక నెల రోజుల లోపు యాక్షన్ తీసుకొంటాము. Other allegations కి సంబంధించి ఉంటె, వాటిపైన కమిటి ఇచ్చిన టైమ్ ప్రకారంగా చేస్తాము.

## విజయనగరం జిల్లాలోని పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి కి స్వాధీనం చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.40-బి (79-ఎఫ్.)

సర్వశ్రీ శ్రీమతి పడాల అరుణ(గజపతినగరం), తెంటు జయప్రకాష్(తెర్లాం), ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూర్)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. విజయనగరం జిల్లాలోని పంచాయతిరాజ్ శాఖ క్రింద వున్న కొన్ని రోడ్లను రోడ్లు, భవనాల శాఖకు అప్పగించిన విషయం వాస్తవమేనా?

బి. ఈ రోడ్ల కోసం ఏదేని ప్రత్యేక ప్రణాళిక ప్రభుత్వం వద్ద వున్నదా ?

సి. అయితే, వాటి వివరాలేమిటి ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు)ః**

ఎ. అవునండి.

బి. అవునండి.

సి. ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా, విజయనగరం జిల్లాలోని 834.42 కి.మీ. పంచాయితీరాజ్ రోడ్లకు చెందిన 82 రోడ్డు పనులను అభివృద్ధి, నిర్వహణ కోసం రోడ్లు, భవనాల శాఖ నియంత్రణలోకి బదిలీ చేయడం జరిగింది. 834.42 కి.మీల పంచాయతీరాజ్ రోడ్లలో 755.74 కి.మీ.లను వాస్తవంగా రోడ్లు, భవనాల శాఖ నియంత్రణలోకి తీసుకోవడం జరిగింది.

విజయనగరం జిల్లాలో, నాబార్డు క్రింద రూ. 21.85 కోట్ల మొత్తంతో 225.51 కి.మీ. పొడవుగల 27 గ్రామీణ రోడ్లను చేపట్టడం జరిగింది. 27 రోడ్డు పనులలో రూ. 14.65 కోట్ల వ్యయంతో 147.71 కి.మీ. పొడవుగల 21 రోడ్డు పనులను పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి. రోడ్డు పనులకు అదనంగా రూ. 10.93 కోట్ల మొత్తంలో 8 వంతెనల పనులను చేపట్టడమయింది. ఈ 8 వంతెనల పనులన్నింటినీ పూర్తి చేయడం జరిగింది.

కార్యాచరణ ప్రణాళిక, గ్రామీణ రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టు అమలు కార్యక్రమం ప్రకారం 2007 సంవత్సరం ఆఖరు నాటికి గ్రామీణ రోడ్లన్నింటిని రోడ్లు, భవనాల ప్రమాణాల మేరకు తీసుకురావడం జరుగుతుంది.

శ్రీమతి పి. అరుణ :- అధ్యక్షా, మంత్రి గారు 82 రోడ్లను తీసుకొన్నామని చెప్పారు. మేమూ శాసనసభ్యులుగా ఉన్నాము. 1998-99వ సంవత్సరంలో తీసుకొన్నామని అన్నారు. ఇప్పటి వరకు 27 రోడ్లు పూర్తి చేశామని అన్నారు. మిగతా రోడ్లను ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. గజపతి నగరం ఎన్.హెచ్.43, దేవులపల్లి- బి.రాజం రెండు మండలలరస లింకప్ అయిన రోడ్డు ఉంది. ఎన్.హెచ్. 43 గజపతినగరం నుండి బైరుపురం వరకు మూడు మండలాలను లింకప్ చేస్తూ రోడ్లు ఉన్నాయి. పైలాం నుండి కొండిలింగ వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు ప్యూర్‌లీ ట్రైబల్స్ ఉన్న రోడ్డు. బస్సు తిరగలేని అధ్వాన్న స్థితిలో ఆ రోడ్డు ఉంది. గత పర్యాయం జిల్లాపరిషత్ సమావేశంలో .........

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న అడగండి.

శ్రీమతి పి. అరుణ :-మార్కెట్ యార్డులో పెట్టినా ఆర్.ఐ.డి.ఎఫ్‌లో ఉంది కాబట్టి మేము ఇవ్వడానికి కుదరదని, ఎన్.హెచ్.43 నుండి దెవులపల్లి రోడ్డు తీసివేయడం జరిగింది. అక్కడ తట్టెడు మన్ను కూడా వేయలేని పరిస్థితి ఉంది. ఆ రోడ్డుని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. రీపేర్స్ కూడా చేయించలేని పరిస్థితి అక్కడ ఉంది. పంచాయితీరాజ్ వారిని అడిగితే మాకు సంబంధం లేదు ఆర్ అండ్ బి వారు టేకోవర్ చేశారని అంటున్నారు. వీటిని ఎప్పటి లోపు పూర్తి చేస్తారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ టి. జయప్రకాష్ :- అధ్యక్షా, విజయనగరం జిల్లాలో 8వందల పైచిలుకు రోడ్లను టేకోవర్ చేశారు. మా తెర్లాం నియోజకవర్గంకి సంబంధించి, ఎప్పుడో పది సంవత్సరాల క్రితం టేకోవర్ అయ్యాయి. మొత్తం 34 కి.మీ. లెంథ్ ఉంటుంది. రామభద్రపురం నుండి వృద్దవేలు రోడ్డు 16.4 కి.మీ. ఉంటుంది. అదే విధంగా రామభద్రపురం రహదారి రోడ్డు ఎన్.హెచ్.43 వయా పికరగంజి, అది ఒక 24 కి.మీ. రోడ్డు ఉంటుంది. వీటి పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. ఇవి సుమారు 15 సంవత్సరాల క్రితంవని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ :- అధ్యక్షా, సాలూరు నియోజకవర్గంలో సమారు 90 కి.మీ. రోడ్డు పంచాయితీరాజ్ నుండి ఆర్ అండ్ బి కి బదిలీ చేయడం జరిగింది. ఎన్.హెచ్.42లో కొంత, ఎన్.హెచ్.43 లో రామభద్రపురం – బొబ్బిలి రోడ్డు వయా రొంపల్లి, ఎన్.హెచ్.43 నుండి ఎనుబర్రు, కోట తెర్లాం, దండిగాం రోడ్డు, సంబరరోడ్డు వయా కందులపాద ఈ ముడు రొడ్లు గిరిజన గ్రామాలకు బాగా కలిసేవి. బస్సులు గతంలో బాగా నడిచేవి. గత నాలుగు సంవత్సరాల నుండి పంచాయితీ, ఆర్ అండ్ బి వారు, రీపేర్స్ చేయకపోవడం వల్ల బస్సులు వెళ్లడం లేదు. దీని వల్ల గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టి రోడ్లు రీపేర్ చేయడమో, లేక మంజూరు చేయడమో చేస్తే, అక్కడ ఉన్న ప్రజలు ఇబ్బంది పడకుండా ఉంటారని తెలియజేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకొన్నాను. ఆ రోడ్లను త్వరితగతినవ పూర్తి చేస్తాము. ఇక్కడ ఉన్న ఇబ్బంది ఏమంటే, నాబార్డు వారు తమ పథకాల్లో, రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని రద్దు చేశారు. గత ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు సంబంధించి ఒక ప్రణాళికను తయారు చేయడం జరిగింది. అందులో నాబార్డు ద్వారా కొన్ని రోడ్లు, తరువాత కొన్ని రోడ్లను రూ. 1500 కోట్లతో వరల్డ్ బ్యాంకు పూర్తి చేయాలి. సుమారు 20 వేల కి.మీ. గ్రామీణ రోడ్లు ఆర్ అండ్ బి వారు టేకప్ చేయడం జరిగింది.

ఉ.11.10

నాబార్డ్ రోడ్లకు అంగీకరించడం లేదు. తగు ప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా వుంటే ఆలోచించి సత్వరమే రోడ్లను పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, బస్సులు తిరగలేని దుస్థితిలో రోడ్లు ఉన్నాయి. 8, 9 సంవత్సరాల క్రితం ఈ పనులు చేయాలని నిర్ణయం తీసుకున్నా ఇప్పటికీ తట్టెడు మన్ను కూడా అక్కడ వేయలేదు. బస్సులు కూడా తిరగబోవని ఆపి వేయడం జరిగింది. కనుక వెంటనే కావలసిన విధంగా చర్యలు ఏమైనా చేపతారా?

శ్రీ జె.రామ్మోహన్ రావు : అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఫండ్స్ ఎవైలబిలిటీని బట్టి వీలైనంత తొందరలో తప్పని సరిగా ఆ రోడ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రుల స్థాయిపెంపుదల

ప్రశ్న నెం .39 (51)

శ్రీ వీర శివారెడ్డి గుండ్లూరు (కమలాపురం) - గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) కడప జిల్లాలో వైద్య విధాన పరిషత్తు పరిధి కిందకు ఇటీవల ఎన్ని ఆసుపత్రులను తీసుకువచ్చారు?
బి) అట్టి ఆసుపత్రులకు అవసరం అయ్యే మౌలిక సదుపాయాలను కల్పించారా? వాటిని ఎప్పుడు పూర్తి స్థాయి ఆసుపత్రులుగా చేస్తారు?
సి) కడప జిల్లాలోని కమలాపురం, మైదుకూరు, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వైద విధాన పరిషత్తు ఆసుపత్రులను 30 పడకల ఆసుపత్రులుగా ఎప్పుడు అప్ గ్రేడ్ చేస్తారు?

**ఆర్థిక శాఖా మంత్రి( శ్రీ కె.రోశయ్య ) :**

ఎ) కడప జిల్లాలో 6 ఆసుపత్రులను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు క్రిందకు తేవడమయింది.
బి) సిబ్బంది, సివిలు పనులు, పరికరాలు, ఫర్నీచరు, ఇతర మౌలిక సదుపాయాల మంజూరు కోసం ప్రతిపాదనలు అందాయి. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.
సి) పై ఆసుపత్రులన్నింటిని 30 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడమైంది.

శ్రీ జి. వీరశివా రెడ్డి : స్పీకర్ సార్, కడప జిల్లాలో వైద్య విధాన పరిషత్తు కిందకు 6 హాస్పటల్స్‌ను తీసుకు వస్తున్నట్లుగా జిఓ జారీ చేయడం జరిగింది. ఆ జి.ఓ ద్వారా ఆ 6 ఆసుపత్రులను చాలా కాలం కిందటనే వైద్య విధాన పరిషత్తుకు అప్పగించడం జరిగినప్పటికీ ఇంతవరకూ వాటిని అది హ్యాండోవర్ చేసుకోలేదు. ఇంతకు ముందు ఈ ఆసుపత్రులను ఆర్ అండ్ బి వారు నిర్వహించేవారు. ప్రస్తుతం వాటిని వైద్య విధాన పరిషత్తుకు అప్పగించడం మూలంగా ఆర్ అండ్ బి వారు వాటి పనులు

చూడటం లేదన్న విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. కడప జిల్లాలో ఏ ఏ హాస్పటల్స్‌ను వైద్య విధాన పరిషత్తుకు ఇచ్చారు? వాటిని అవి హ్యాండోవర్ చేసుకోకపోవడం మూలంగా ఆ హాస్పటల్స్‌లో పరిస్థితులు చాలా దుస్థితిలో ఉన్నాయి. కాబట్టి వెంటనే వైద్య విధాన పరిషత్తు వారు ఆ హాస్పటల్స్‌ను హ్యాండోవర్ చేసుకుని తగు మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఏ ఏ హాస్పటల్స్‌కు ఎంతెంత కావాలని ప్రపోజల్స్ పంపించారు? ఎప్పటిలోగా వైద్య విధాన పరిషత్తు ఈ హాస్పటల్స్‌ను హ్యాండోవర్ చేసుకుని , 30 పడకల హాస్పటల్‌గా ఎప్పటిలోగా తీర్చిదిద్దగలరు అన్న విషయాన్ని తెలియజేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సత్వరమే వైద్య విధాన పరిషత్తు వాటిని హ్యాండోవర్ చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : జి.ఓ . నెం . 355 హెల్త్ అండ్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సి–I డిపార్ట్‌మెంట్ తరపునుంచి తేదీ. 12.9.2001 సంవత్సరంలో 171 హాస్పటల్స్‌ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధి నుంచి వైద్య విధాన పరిషత్ లకు మారుస్తూ జి.ఓ చేశారు. దీనిలో కడప జిల్లాకు సంబంధించినంత వరకు రైల్వే కోడూరు, సిద్ధౌ, పోరుమామిళ్ల, కములాపురం, పాయసంపల్లి, మైదుకూరు తదితర 6 హాస్పటల్స్ ను వైద్య విధాన పరిషత్తుకు అప్పగిస్తూ జి.ఓ జారీ చేయడం జరిగింది. ఈ మొత్తం హాస్పటల్స్ ను వైద్య విధాన పరిషత్ వారు తమకు తగు స్టాఫ్‌ను, పరికరాలను , ఇస్తేనే తాము టేకోవర్ చేస్తామని చెప్పారు.

మొత్తం ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్, మాన్యువల్ మెయిన్టెనెన్స్ అన్నింటికీ రూ. 34,44,10 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఆ విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఈ విషయంలో వారు చెప్పినట్లు మూడు సంవత్సరాలు జాప్యం జరిగిన మాట వాస్తవం . అందువల్ల త్వరలో ఈ ఎక్విప్‌మెంట్ మీద పరిశీలన చేసి కడప జిల్లాలోని ఈ 6 హాస్పటల్స్‌లో ఎంతమంది అవసరం, ఏమిటి చేయాలన్న వాటిని విభాగం చేసి ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## ప్రకటన

## శ్రీ డి.నాగేందర్‌గారు తన శాసన సభ్యత్వానికి (ఆసిఫ్ నగర్ నియోజకవర్గము) రాజీనామా చేయుట గురించి

MR. SPEAKER: I am to announce to the House that Sri D. Nagender, an elected Member of Andhra Pradesh Legislative Assembly from 213 Asifnagar Assembly Constituency has resigned to his seat in the Andhra Pradesh Legislative Assembly on 25th June, 2004 and I have accepted the resignation.

Now, we go to Zero-Hour. You tell specifically during Zero-Hour and the Government will reply.

## జీరో అవర్

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో సుమారు 6,293 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 11 మండలాలలో మన్యం ప్రాంతం ఉన్న విషయం మనందరికీ తెలుసు. అటవీ ప్రాంతంలో 3,736 గ్రామాలలో ఐదున్నర లక్షల మంది గిరిజనులు నివసిస్తున్నారు. అయితే గత రెండు నెలల నుంచి ఈ మన్యం ప్రాంతాలలో విషజ్వరం సోకింది. ఆ జ్వరం సోకడం మూలంగా అక్కడ సుమారు 1415 మంది చనిపోయారు. ఈ విషయమై ఈ నాడు పేపర్ మెయిన్ ఎడిషన్‌లో వార్తలు కూడా వచ్చాయి. అయినప్పటికీ మన్యం ప్రాంతాలలో పరిస్థితులను చూసేందుకు గాను బాధ్యతగల

అధికారులుగానీ, వ్యక్తులు గానీ, జిల్లా మంత్రి, జిల్లా యంత్రాంగం పోయి పరామర్శించలేదని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. 1415 మంది ఈ జ్వరం మూలంగా చనిపోయారని తెలిసినా ఎవరూ రాకపోవడం అన్నది చాలా బాధాకరమైన విషయం . ఎవరూ ఇక్కడి పరిస్థితులను పట్టించుకోవడం లేదు. తగు విధమైన వైద్య సదుపాయాలు ఇక్కడ లేవు. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలను వెంటనే తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సుమారు 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 195 సబ్ సెంటర్స్ ఈ ప్రాంతాలలో ఉన్నాయి. పాడేరు, అరక్ ఏరియాలలో 50 పడకల హాస్పటల్స్ ఉన్నప్పటికీ, డాక్టర్స్ , స్టాఫ్ లేక పోవడం మూలంగా విష జ్వరాలు సోకుతున్నాయి. అందువల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడటమే కాకుండా చని పోతున్నారు. కాబట్టి వెంటనే స్థానిక మంత్రి గారు గానీ , జిల్లా మంత్రి గానీ, లేకపోతే ప్రక్క జిల్లా మంత్రి గానీ లేదా రోశయ్య గారు గానీ స్వయంగా వచ్చి ఆ ప్రాంతాని పరిశీలించి మన్యం ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి న్యాయం చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. తప్పని సరిగా ప్రభుత్వం , జిల్లాయంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మరోసారి కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను , తర్వాత వారికి తెలియజేస్తాను.

SRI AKBARUDDIN OWAISI(Cyandrayanagutta): Point of Order.

MR. SPEAKER: This is Zero-Hour. You make mention.

SRI AKBARUDDIN OWAISI: Sir, the House is assured and I think that with regard to any question or anything relating to Zero-Hour answer should be given in three days. But, no answer is given even after five days. It is my point of order.

جناب اکبرالدین اویسی- تین دن ہونے کے بعد بھی مجھے میرے سول کا جواب وصول نہیں ہوا-

جناب اسپیکر- اگر کسی وجہہ سے تین دن کے اندر آپ کو محکمہ کی جانب سے جواب وصول نہیں ہوا ہے تو کم از کم ایک ہفتہ کے اندر جواب ضرور وصول ہوجائیگا-

جناب اکبرالدین اویسی- تین دن گذر چکے لیکن مجھے جواب نہیں آیا-

جناب اسپیکر- آپ زیرواوور پر بات کیجئے-

جناب اکبرالدین اویسی- کانگریس کی تائید کے باوجود یہاں پر سوال یہ پیدا ہوتا ہے کہ مسلمانوں پر پولیس کا ظلم بند نہیں ہوا- counter کے زمہ دار کون ہے۔ encounter میں مسٹر عزیز اور غوری کو مار دیا گیا- 14 معصوم بچوں کو نریندر مودی کے قتل کی سازش میں گرفتار کیا گیا اور ان بچوں کو گجرات بھیج دیا گیا جہاں وہ معصوم بچے جیلوں میں پڑے ہوئے ہیں- اسی طریقہ سے حالیہ عرصہ میں بیگم پیٹ ایر پورٹ پر counter intetelligence پولیس مسٹر انیس محی الدین کو گرفتار کرلیتی ہے اس کے پاس پورٹ میں arrival stamp بھی نہیں لگایا گیا - کونٹر انٹلیجنس پولیس صرف مسلمانوں کو ہراساں اور پریشان کررہی ہے - کیا انکو حکومت اتنے بڑے اختیارات دے دیئے ہیں-

SRI AKBARUDDIN OWAISI: There is one wing in Police Department which is called as Counter Intelligence Department. The main aim and objective of the Counter Intelligence Department seems to be only to harass the Muslim youth, commit all atrocities, book false cases on them and crease some sensational news items for the media and the people of the State. This Department

جناب اکبر الجناب اکبر الدین اویسی - آندھرا پردیش کے سارے مسلمان پوری توقع اور یقین کر رہے تھے کہ کانگریس حکومت میں ہمارے ساتھ انصاف ہوگا -ہم 9سال-ہم 9سال سے پریشان تھے خون کے آنسو پی رہے تھے- ہم یہ سمجھ رہے تھے کہ ہمارے زخموں پر کانگریس حکومت مرہم پٹی کریگی-لیکن آج بھی مسلمانوںبھی مسلمانوں پر ظلم کا سلسلہ جاری ہے-کاؤنٹر سیلس کے 21 پولیس آفیسرس کو out of seniority ترقی دی گئی اس خلاف خود پولیس آفیسرس ہائی آفیسرس ہائی کورٹ سے رجوع ہوئے ہائی کورٹ نے government order کے خلاف حکم التواء جاری کردیا- حکومت نے اس حکم التواء کے خلاف انکے خلاف ایس ایل پی سپریم کورٹ میں داخل کی ہے- انیس محی الدین کے خلاف کاؤنٹر انٹیلیجنس بیگم پیٹ ایرپورٹ سے اٹھالیتی ہے اور اس پرسرونگر پولیپرسرونگر پولیس اشٹیشن میں 307 ایک کیس درج کروائی ہے -

ھ.11.20

SRI AKBARUDDIN OWAISI: A few people from the Police Department went to the Hon'ble High Court.

MR. SPEAKER: During Zero-Hour only one issue has to be mentioned.

جناب اکبر الدین اویسی - آندھرا پردیش کے سارے مسلمان پوری توقع اور یقین کر رہے تھے کہ کانگریس حکومت میں ہمارے ساتھ انصاف ہوگا -ہم 9سال سے پریشان تھے خون کے آنسو پی رہے تھے- ہم یہ سمجھ رہے تھے کہ ہمارے زخموں پر کانگریس حکومت مرہم پٹی کریگی-لیکن آج بھی مسلمانوں پر ظلم کا سلسلہ جاری ہے-کاؤنٹر سیلس کے 21 پولیس آفیسرس کو out of seniority ترقی دی گئی اس کے خلاف خود پولیس آفیسرس ہائی کورٹ سے رجوع ہوئے ہائی کورٹ نے government order کے خلاف حکم التواء جاری کردیا- حکومت نے اس حکم التواء کے خلاف ایس ایل پی سپریم کورٹ میں داخل کی ہے- انیس محی الدین کے خلاف کاؤنٹر انٹیلیجنس بیگم پیٹ ایرپورٹ سے اٹھالیتی ہے اور اس پر سرونگر پولیس اشٹیشن میں IPC 307 کے تحت ایک کیس درج کروائی ہے اور پوٹا بھی لگائی ہے - اور اسی طریقہ سے دیگر چار معصوم بچوں کے خلاف جھوٹے مقدمات درج کرتی ہے- سوال یہ پیدا ہوتا ہے کہ مسلمانوں پر ظلم کا سلسلہ بند ہوگا یا بھی نہیں! ہمارے ساتھ انصاف ہوگا یا نہیں- انیس کی گرفتاری کے خلاف میں پانچ دن پہلے اسی ایوان میں اس مسئلہ کو اٹھایا تھا لیکن آج تک بھی حکومت کی جانب سے کوئی جواب نہیں ملا- خود اسپیکر صاحب نے متعلقہ محکمہ کو ہدایت دی تھی کہ تین دن کے اندر جواب دیں-

جناب محمد علی شبیر - اکبر الدین اویسی ایم ایل اے کاؤنٹر انٹیلیجنس کے تعلق سے جو کہا ہے میں نوٹ کرلیا ہوں ہوم منسٹر صاحب کے علم میں لاؤنگا- انیس محی الدین کی گرفتاری کے تعلق سے جو آپ نے کہا ہے میں چیف منسٹر صاحب کے علم میں لاؤنگا- معصوم بچوں کو پوٹا میں گرفتار کرنے کے تعلق سے کہا ہے- پوٹا کے تعلق سے ہماری حکومت کی پالیسی بلکل صاف ہے-

جناب اکبر الدین اویسی - آندھرا پردیش کے سارے مسلمان پوری توقع اور یقین کر رہے تھے کہ کانگریس حکومت میں ہمارے ساتھ انصاف ہوگا -ہم 9سال سے پریشان تھے خون کے آنسو پی رہے تھے- ہم یہ سمجھ رہے تھے کہ ہمارے زخموں پر کانگریس حکومت مرہم پٹی کریگی-لیکن آج بھی مسلمانوں پر ظلم کا سلسلہ جاری ہے-کاؤنٹر سیلس کے 21 پولیس آفیسرس کو out of seniority ترقی دی گئی اس خلاف خود پولیس آفیسرس ہائی کورٹ سے رجوع ہوئے ہائی کورٹ نے government order کے خلاف حکم التواء جاری کردیا- حکومت نے اس حکم التواء کے خلاف ایس ایل پی سپریم کورٹ میں داخل کی ہے- انیس محی الدین کے خلاف کاؤنٹر انٹیلیجنس بیگم پیٹ ایرپورٹ سے اٹھالیتی ہے اور اس پرسرونگر پولیس اشٹیشن میں 307 ایک کیس درج کروائی ہے -

ely take a
ssue was
in Owaisi
he Home

Minister should call Mr. Akbaruddin Owaisi along with the Officers and explain all the things in this connection. As far as this Government is concerned we will not believe in harassing any citizen and especially any minority. Absolutely, no. About the issue we have made a very detailed review. May be – today, I am sure that the Minister for Home will call Mr. Akbaruddin Owaisi and explain.

SRI AKBARUDDIN OWAISI: The Police Department is continuing the same attitude. They are harassing.

MR. SPEAKER: The Hon'ble Chief Minister is very clear. He said that the Home Minister would have a meeting and you would be called for that meeting. Please resume your seat. on

శ్రీ జె.రంగారెడ్డి:అధ్యక్షా, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ రాష్ట్ర వ్యాప్తంగా చాలా నిర్మించబడ్డాయి. ఆ స్కీమ్స్ అన్నీ కూడా ఇవాళ నడిచేటటువంటి పరిస్థితి లేకుండా ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ లిఫ్టు ఇరిగేషన్సు స్కీమ్స్ అన్నీ కూడా ప్రభుత్వం నడిపించదు రైతులే నడిపించుకోవాలనేసి ఆరకంగా బాధ్యత నుంచి తప్పించుకోవడం జరిగింది. దానివల్ల ఇవాళ లిఫ్టులు అన్ని కూడా అతిగతీ లేకుండా వాటికి రక్షణ లేకుండా ఉండేటటువంటి పరిస్థితి ఏర్పడింది. మొత్తం లిఫ్టులు మూత పడ్డాయి, అక్కడ ఉన్నటువంటి మోటార్సు, స్టార్టర్స్ దొంగలు దొంగిలించడం కూడా జరుగుతావున్నది. వాటికి రక్షణ ఏర్పాటు చేయండి, వాటికి కావలసిన వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయండి . లిఫ్టులను నడిపించడానికి కావలసిన ఆపరేటర్సును నియమించండి. అవి సమర్ధవంతంగా నడవాలి. పేద రైతులను కాపాడడానికి లిఫ్టులు అన్నీ కూడా సమర్ధవంతంగా నడవాలి. ఆ రకంగా కోరినప్పటికి కూడా ఇంతవరకు వాచ్‌మెన్‌లు ఏర్పాటు చేయలేదు, ఆపరేటర్సును నియమించలేదు. ఈ లిఫ్టుల మీద సుమారుగా 4, 5 వందల మంది పనిచేశారు. 10, 15 సంవత్సరములు సర్వీస్ ఉన్నటువంటి వాళ్ల అందరిని పనినుంచి తీసివేశారు. వాళ్లుఖాళీగా తిరుగుతున్నారు. తొలగించిన వాళ్ల అందరిని ఈ లిఫ్టుల మీద నియమించాలి. ఇటు రైతులకు ప్రయోజనం వుంటుంది, అక్కడ వర్కర్సుకు కూడా పని దొరకడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం కూడా ఇరిగేషన్‌కు ప్రాధాన్య ఇస్తామని అంటున్నారు. వెంటనే తగు చర్య తీసుకోండి. ఇది ఒక జిల్లాకు సంబంధించినది కాదు ఈ లిఫ్టులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. తక్షణం ఏ మాత్రం జాప్యం చేయకుండా వాటిని కాపాడాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:అధ్యక్షా, గౌరవ సభ్యుల సమస్యనే కాకుండా వారి ఆవేదనను కూడా సంబంధించిన మంత్రిగారికి తెలియచేసి, యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ జి.దేముడు:అధ్యక్షా, ఈ రోజు నాడు పేపర్లో వచ్చింది విషజ్వరాల విషయం, తమరు కూడా చూసే వుంటారు. మొన్న నా నియోజక వర్గానికి వెళ్లి ఇప్పుడే వచ్చాను. మా జిల్లాలో విషజ్వరాలు చాలా త్రీవతరంగా వుంది. ప్రతి సంవత్సరం విషజ్వరాలు ఎందుకు వస్తున్నాయి అనేది గవర్నమెంటు ఆఫ్ ఇండియా, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వాలు సర్వే చేశారు. ప్రతి సంవత్సరం ఈ సీజన్‌లో ప్రజలు చనిపోయే విషయం ప్రభుత్వాలకు తెలుసు. కాని ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోలేదు. ముఖ్యంగా ఈ చావుల్లో ఆకలి చావులు ఉన్నాయి. ఈ సీజన్‌లో ఆదిమగిరిజనలకు తిండి వుండదు, అడవి మామిడి పండ్లు, పనస పండ్లు ఎక్కువగా వాళ్లు తింటారు. వైద్యులు వెళ్లి మాత్రలు ఇస్తే ఆ మాత్రలయొక్క టెంపరేచర్‌కు తట్టుకోలేక , అవి కూడా రెగ్యులర్‌గా వేసుకోకపోవడంవల్ల చనిపోవడం జరుగుతోంది. ఆకలి చావులు బాధలు పడుతున్నారని గతంలో క్వొశ్చన్ వేశాము, వాళ్లకి లైఫ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినాము. కాని నేటివరకు ఏమి చేయలేదు. వైద్యులను పంపుతున్నారు, ఉన్న ఆసుపత్రులలో సిబ్బంది తక్కువ, అయినా వెళుతున్నారు. మొబైల్ యూనిట్ ఏదో ఒక పాయింట్‌లో పెడుతున్నారు. సకాలంలో రోగులకు సమాచారం అందించలేకపోవడంవలన వాళ్లు రాలేకపోతున్నారు. అక్కడ ఎంత టైమ్ వుండి వెనుక్కు వస్తారో సమాచారం లే దు. మొన్న కూడ ఇద్దరు మనుష్యులు చనిపోయారు. ఒక ప్రాంతంలో మొబైల్ యూనిట్ పెట్టి కిలో మీటర్ల

దూరంలో వైద్యం అందించలేక పోతున్నారు. అదే విధంగా ఈ సీజ‌న్‌లో పశుశాలలు లేక వాళ్లు ఉన్న ఇంటిలోనే మేకలు, గొర్రెలు కట్టుకోవడంవల్లను కూడా వాళ్లకు ఇటువంటి రోగాలు వస్తున్నాయి. తక్షణమే ముఖ్యమంత్రిగారు, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో అక్కడ ఆకలి చావులు ఎక్కువ వున్నాయి, రైతులు చనిపోతే ఎక్స్‌గ్రేషియో ఇస్తున్నారు, ఆ విధంగా ఆకలి చావులు వల్ల చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి.

ఉ.11.30

శ్రీ కె. రోశయ్య: గౌరవసభ్యులు చెప్పిన విషయం నేను నోట్ చేసుకున్నాను. ఇమ్మీడియెట్‌గా పరిశీలన చేయించి మూడు రోజుల లోపల మీకు తప్పకుండా తెలియపరుస్తాను.

శ్రీమతి పద్మా దేవేందర్‌రెడ్డి(రామాయంపేట్) : అధ్యక్షా, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇచ్చి తన విశ్వసనీయతను ప్రదర్శించటంతోపాటు ట్రాన్స్‌కో అధికారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసింది. నేను ప్రస్తావించబోతోన్న విషయం మెదక్ జిల్లాకు సంబంధించినది. మా జిల్లాలో 46 మండలాలు ఉన్నాయి. 16 ట్రాన్స్‌ఫార్మర్ రిపెయిరింగ్ సెంటర్స్ ఉన్నాయి. ఈ సంఖ్యను 11కు కుదిస్తున్నారు. అందువల్ల రైతులు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది. సబ్ డివిజన్ చేశారు. చివరి విలేజ్‌నుండి రిపెయిరింగ్ సెంటర్‌కు తీసుకువెళ్లాలంటే సుమారు 54 కిలోమీటర్లు తీసుకువెళ్లాల్సి వస్తుంది. ఇది రైతులకు చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఒక్క సెంటర్ క్రింద 170 గ్రామాలు వస్తున్నాయి. అందువలన తగిన సమయంలో రిపెయిర్‌చేయటానికి వీలుకలుగదు కాబట్టి దయచేసి యథావిధిగా రిపెయిరింగ్ సెంటర్స్‌ను కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: నోట్ చేసుకున్నాను. డిపార్ట్‌మెంట్‌వారిని ఈ విషయమై పరిశీలనచేసి నివేదిక పంపించమని కోరతాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు): అధ్యక్షా, మన్యంలో జ్వరాలు వచ్చాయని పత్రికలు వ్రాశాయి. విశాఖపట్నం ఏజన్సీలో జ్వరాలు వస్తున్నాయి. ఇలా ఎందుకు జరుగుతోందని అధికారులను అడిగితే మేము వైద్యం చేస్తున్నాము, వారు మందులు వేసుకోవటంలేదని చెబుతున్నారు. ప్రజలవద్దకు వెళ్లి మందులు ఎందుకు వేసుకోవటంలేదని అడిగితే మందులు వేసుకుంటున్నప్పటికీ జ్వరాలు తగ్గటంలేదని చెబుతున్నారు. ఈవిధంగా గ్రామాల్లో కొంతమంది జ్వరాలు వచ్చి 3, 4 రోజుల్లో చనిపోతున్నారు. అంటే మందులు సరిగా పనిచేయటంలేదా? మందులు వాడినప్పటికీ జ్వరాలు తగ్గటంలేదా? మలేరియా అధికారులు, వైద్యులని ప్రజలు ఎందుకు చనిపోతున్నారని అడిగితే వారేమంటున్నారంటే జ్వరాలతో చనిపోవటంలేదని, మామూలుగానే చనిపోతున్నారంటున్నారు. అసలు వారు దేనివల్ల చనిపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే విశాఖపట్నం ఎడారిగా మారిపోతుంది. గిరిజన జాతే అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఇందుకు సంబంధించి సమస్యలు చాలా ఉన్నాయి. దీనిపై చర్చించటానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన సంబంధిత మంత్రులు, అధికారులు, ట్రైబల్ ఎమ్.ఎల్.ఎ.లు అందరితో కలిపి ఒక సమావేశం ఏర్పాటుచేసినట్లయితే అన్ని సమస్యలు కూలంకషంగా మాట్లాడుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకురావటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ కె. రోశయ్య: ఈ రోజు జీరో అవర్‌లో ముగ్గురు గౌరవసభ్యులు ఈ విషయం ప్రస్తావించటం జరిగింది. ఈ విషయం పత్రికల్లో కూడా ప్రముఖంగా వచ్చింది. ప్రభుత్వం దీని సీరియస్‌నెస్‌ను అర్థంచేసుకున్నది. ఇమ్మీడియెట్‌గా ఒక ఉన్నతాధికారిని మన్యం పంపిస్తాము. వారి నివేదిక వచ్చిన తరువాత నివేదికలో వెలిబుచ్చిన అంశాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న చర్యలను కూడా గౌరవసభ్యులకు తెలియపరుస్తాము. ఇంకా అవసరమని భావిస్తే ముఖ్యమంత్రిగారివద్ద కూర్చోబెట్టి మాట్లాడటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఇమ్మీడియెట్‌గా అధికారిని పంపించి నివేదిక తెప్పిస్తాను.

శ్రీ ఎల్. రాజారావు: వాయిదా వేయటంవల్ల సమస్య పరిష్కారం కాదు. సి.ఎమ్.గారు ఇక్కడే ఉన్నారు. వారి అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మన దేశానికి ఆగస్ట్ 15, 1947 నాడు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ సంస్థానం కేంద్రంగా పనిచేస్తున్న తెలంగాణా జిల్లాలకు సెప్టెంబర్ 17, 1948 నాడు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ సంస్థానంలో మన తెలంగాణా జిల్లాలతోపాటు కర్ణాటకలో 3, మహారాష్ట్రలో 8 జిల్లాలకు సెప్టెంబర్ 17వ తేదీనాడు స్వాతంత్ర్యం వచ్చింది. సెప్టెంబర్ 17వ తేదీనాడు తెలంగాణా విమోచన ఉత్సవాలను రెండు రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణా విమోచన కోసం నిజాం పరిపాలనా కాలంలో పనిచేసిన అమరవీరుల మరియు స్వాతంత్ర్య సమరయోధులను గౌరవిస్తూ ప్రభుత్వపరంగా ఆ రెండు రాష్ట్రాలు ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి. నిజాం పరిపాలనలో హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. విడిపోయిన కర్ణాటక, మహారాష్ట్రలు ప్రభుత్వపరంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి. గోవా, డయ్యు, డామన్‌లు కూడా నిర్వహిస్తున్నాయి. ఈ ఉత్తర్వులను వెంటనే జారీచేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్: గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని హోంమినిష్టర్‌గారికి పాస్ చేస్తాను.

శ్రీ కె. రాములు: ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన సమస్య. గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, ఓమన్, సౌదీ అరేబియా, షార్జావంటి దేశాలకు అన్‌స్కిల్డ్ లేబరర్స్ చాలామంది వెళుతున్నారు. వీసాలు, సర్వీస్ కండిషన్స్ సరిగాలేక ఆవిధంగా వెళ్లిన చాలామందిని జైళ్లలో వేశారు. మెట్‌పల్లి, ఆర్మూర్ ప్రాంతాలనుండి వెళ్లిన చాలామంది ఆవిధంగా జైళ్లలో ఉండిపోయారు.

మిష్టర్ స్పీకర్: మెట్‌పల్లి, ఆర్మూర్‌ల మధ్యలో బాల్కొండ ఉంది.

శ్రీ కె. రాములు: మీ బాల్కొండ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రిగారు చూసుకుంటున్నారు. ప్రతి దినం ఏదో ఒక గ్రామానికి సంబంధించిన వ్యక్తులు జైళ్లలో ఉంటున్న విషయం పత్రికల్లో వస్తున్నాయి. ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. గల్ఫ్ సెల్ పేరిట ఒక సెల్ ఏర్పాటుచేసి వీసాలు, సర్వీస్ కండిషన్స్ సక్రమంగా మానిటర్ చేయాలి. అదేవిధంగా ప్రస్తుతం జైళ్లలో ఉన్నవారిని విడిపించేందుకు ప్రభుత్వపరంగా ఏదైనా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్: స్పీకర్‌గారూ, గౌరవసభ్యులు కె. రాములుగారు చెప్పిన విషయాన్ని వ్రాసుకున్నాను. వాస్తవంగా నా ప్రాంతంలో కూడా అటువంటి పరిస్థితులు ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో వారు విజిటింగ్ వీసాలతో వెళ్లి అక్కడ చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఆ విషయంలో తగిన యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపైన లాఠీఛార్జ్ జరిగింది. జూన్ 6న లా కాలేజ్ స్టూడెంట్స్ హాస్టల్, గౌతమ్ ఇ-9 ప్రారంభమైనది. టిఫెన్, భోజనం బాగోలేదని, పర్చేజెస్‌లో కూడా నాసిరకం సరుకు కొనుగోలు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దానిపై సిబ్బందికి, విద్యార్థులకు గొడవ అవుతోంది. పర్మనెంట్‌గా చేసేవారు ఇంకా విధులకు హాజరుకావటంలేదని, వారు విధులకు హాజరైన తరువాత భోజనం చక్కగా చేస్తారని అక్కడ ఉన్న అధికారులు చెప్పారు. పర్మనెంట్ సిబ్బంది వచ్చిన తరువాత కూడా నాణ్యమైన ఆహారం ఇవ్వకుండా నాశి రకమైన ఆహారమై ఇస్తూ పెడుతూ ఉండటంవల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులుపడ్డారు. దానిపై 25వ తేదీనాడు, శుక్రవారంనాడు రాత్రిపూట మెస్‌కు తాళం వేయటం జరిగింది. రెండవ రోజు, 26వ తేదీనాడు వి.సి.గారికి కంప్లైంట్ చేయాలనే ఉద్దేశ్యంతో వారు ఉండే చోటుకు వెళ్లారు.

వి.సి.గారు అప్పుడు లేరు.  వి.సి.గారు అసెంబ్లీకి వెళ్లారని అక్కడి వారు చెప్పారు.  శనివారం నాడు అసెంబ్లీ లేదు కాబట్టి ఎక్కడకు వెళ్లారో చెప్పాలని విద్యార్థులు అక్కడే కూర్చున్నారు.  కాచిగూడ పోలీస్ స్టేషన్ ఎ.సి.పి. వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి వీరంతా ఇక్కడ కూర్చున్నారని చెప్పటం జరిగింది.  ఏమి జరిగింది, ఏమిటనేది తెలుసుకోకుండా ఎ.సి.పి., సి.ఐ.లు అమానుషంగా లాఠీఛార్జ్ చేయటం జరిగింది.  విద్యార్థులకు తీవ్రంగా గాయాలయ్యాయి.  ముత్యాలు అనే వ్యక్తి తల పగిలిపోయింది.  వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఫిజికల్లీ హేండీకాప్డ్.  అతను నడవలేడు, కాళ్లు లేవు.  దయాదాక్షిణ్యాలు లేకుండా అతని మీద కూడా పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.  ఉస్మానియా యూనివర్సిటీలో పర్చేజింగ్ సిస్టమ్ సెంట్రలైజ్ అయి ఉన్నది.  ఇక్కడనుండి ఏవిధంగా పంపుతున్నారోగాని, పర్చేజ్  చేసి పంపేవి నాసిరకంగా మారిపోతున్నాయి.  పర్చేజ్ చేసేవే నాసిరకంగా ఉన్నాయా, లేదా అనేది తెలియదు.  పర్చేజింగ్ సిస్టమ్‌ను డీసెంట్రలైజ్ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.  విద్యార్థుల తరపున కూడా ప్రతినిధులను పెట్టాలని కోరుతున్నారు. వేరేవేరే డిస్ట్రిక్ట్‌లలో ఉన్న హాస్టల్స్‌కు కూడా ఇక్కడనుండి పర్చేజ్ చేయటం బాగోలేదు.  దానిపైన ఎంక్వైరీ వేయాలనేదే వారి మెయిన్ డిమాండ్.

ఉ.11.40

కాబట్టి అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేసేదేమంటే  ఈ యూనివర్సిటీ విద్యార్థుల మీద జరిగిన లాఠీ చార్జ్ మీద ఎంక్వయిరీ చేయించవలసిన అవసరముంది. ఆరు నెలల క్రితం అప్పటి సి ఎల్ పి లీడర్‌గా వున్న డా. రాజశేఖర రెడ్డి గారు కూడా ఆ యూనివర్సిటీని సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తానని కూడా చెప్పడం జరిగింది. మొన్న నేను మరియు నా తోటి శాసనసభ్యులు శ్రీ పద్మారావు గారితో కలిసి అక్కడికి వెళ్లి నప్పుడు వారు  మీ గవర్నమెంటు వచ్చినప్పుడు మా కష్టాలు దూరమౌతాయని  మేము ఆశిస్తే మీ ప్రభుత్వం వచ్చినా మా కష్టాలు తీరడం లేదని  మాతో తమ ఆవేదన  వ్యక్తం చేయడం జరిగింది.  అక్కడ పోలీసులు  హ్యాండీ కాప్డ్ అని కానీ, గర్ల్స్ అని కానీ చూడకుండా అందరిపై విచక్షణా రహితంగా  లాఠీ చార్జ్ చేయడం జరిగింది. ఈ  లాఠీ చార్జ్‌కు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ యూనివర్సిటీలోని హాస్టల్ పర్చేజెస్ విషయంలో వీసీ మరియు హాస్టల్  వార్డన్ కలిసి  అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. అంతా నాసిరకమైన సరుకులను కొనుగోలు చేస్తున్నారు. ఆ తిండి కనీసం పశువులు తినడానికి కూడ పనికి రాదని విద్యార్థులు చెబుతున్నారు. అందువల్ల  హాస్టల్ పర్చేజెస్‌ను డీ సెంట్రలైజ్ చెయ్యాలని, అదేవిధంగా యూనివర్సిటీలో జరిగిన లాఠీ చార్జ్ విషయంలో యూనివర్సిటీకి సంబంధం లేని ఐ ఎ ఎస్ అధికారులతో ఎంక్వయిరీ చేయించాలని ఆ విద్యార్థులు  కోరుతున్నారు. ఇవి న్యాయమైన  కోర్కెలు కాబట్టి  ఆ విద్యార్థులు కోరుతున్న విధంగా యూనివర్సిటీ పర్చేజెస్‌ను డీసెంట్రలైజ్ చెయ్యాలని, అక్కడ జరిగిన లాఠీ చార్జ్ విషయంలో ఒక ఐ ఎ ఎస్ అధికారి చేత ఎంక్వయిరీ చేయించాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డిః అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ మెస్ గురించి, ఇతర విషయాల గురించి గౌ.సభ్యులు తెలియజేశారు. ఆ విషయాల గురించి పరిశీలన చేయడం జరుగుతుంది. అక్కడ జరిగిన లాఠీ చార్జ్ గురించి, విద్యార్థులకు జరిగిన హర్టింగ్ గురించి  పరిశీలించి ఎటువంటి పరిస్థితుల్లో అటువంటి సంఘటనలు జరిగాయో గౌ.సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.  నా దగ్గర కొన్ని డిటెయిల్స్ వున్నప్పటికీ సమగ్రమైన పరిశీలన జరిపిన తరువాత ఆ విషయాలను వారికి తెలియజేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః సార్, ఎంక్వయిరీ చేయించమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః  ఇది జీరో అవర్.   జీరో అవర్‌లో  ఇంతకంటే ఏమి చెబుతారు. పరిశీలించిన తరువాత అన్ని విషయాలపై తగిన జవాబు మీకు పంపిస్తారు.

శ్రీ కె. సత్యనారాయణ(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, మా తాడేపల్లి గూడెం పట్టణం చాలా కీలకమైన పట్టణం. ఇక్కడ నుండి స్టేట్‌వైడ్‌గా చాలా పెద్దయెత్తున హోల్‌సేల్ బిజినెస్ జరుగుతుంది. కాని ప్రస్తుతం ఇక్కడ ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా వున్నది. 1971లో అప్పుడున్న పట్టణ జనాభా 40 వేలను దృష్టిలో పెట్టుకొని ఒక ఫ్లై ఓవర్‌ను నిర్మించడం జరిగింది. కాని ఇప్పుడు దాదాపు 33, 34 సంవత్సరాల తరువాత ఈ నాడు పట్టణ జనాభా ఒక లక్షా పదివేలకు చేరుకుంది. పైగా ప్రతి రోజూ సుమారు 90 వేల నుండి లక్ష మంది దాకా రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి కూడా వ్యాపార రీత్యా వస్తూపోతూంటారు. ఈ పట్టణం మధ్యలో నేషనల్ హైవే వెళ్తుంది. పక్కనే గోదావరి కెనాల్ కూడా ప్రవహిస్తూంటూంది. పైగా హౌరా- చెన్నై మెయిన్ లైన్ కూడా ఆ పక్కనే పోతుంటుంది. పట్టణంలోని వన్ టౌన్, టు టౌన్‌ల మధ్యనున్న నాలుగున్నర కిలో మీటర్ల దూరం వెళ్లడానికి ప్రజలు అక్కడున్న ఒకే ఒక సింగిల్ బ్రిడ్జి మీదనే ఆధారపడలసి వస్తుంది. పైగా ఈ పట్టణంలో సుమారు రెండు లక్షల టన్నులవేర్‌హౌసింగ్ ఫెసిలిటీ వుండడం మూలాన దానికి సంబంధించిన లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలతో ఆ ప్రాంతం ఎప్పుడూ కిటకిటలాడుతూ వుంటుంది. ఈ ఫ్లై ఓవర్ మీద ఏ ఒక్క సింగిల్ వెహికల్ ఆగిపోయినా మొత్తం ట్రాఫిక్ అంతా స్తంభించిపోతుంది. అటువంటి సందర్భంలో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం పోలీసులకు కూడా సాధ్యం కావడం లేదు. కాబట్టి ఈ సమస్యలను తీర్చడం కోసం అక్కడ రెండవ ఫ్లైఓవర్‌ను నిర్మించవలసిన అవసరముంది. కాబట్టి మా పట్టణంలో చాలా సివియర్ ప్రొబ్లమ్‌గా వున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి తప్పని సరిగా మరొక ఫ్లైఓవర్‌ను నిర్మించవలసిన అవసరముంది. కాబట్టి మా తాడేపల్లి గూడెం పట్టణంలో రెండవ ఫ్లై ఓవర్‌నుశాంక్షన్ చేసి వెంటనే నిర్మించడానికి తగు నిధులు కేటాయించాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.రామమోహన్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు నిర్ణయ తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Now, tea break for Ten minutes.

**(The House then adjourned for tea at 11.45 AM)**

**(టీ విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.32 గంటలకు సమావేశమైనది. )**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR. SPEAKER: All Papers deemed to have been laid on the Table of the House. Both Notices given under Rule - 304 are postponed. Now, I am going for discussion on Budget. I am calling Sri Nomula Narasimhaiah garu.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1) A copy of the notification issued in G.O.Ms. No.311, General Administration (Services-A) Department, dated 17-10-2003 as required under article 320 (5) of the Constitution of India.

2) A copy in each of the notifications issued in (i) G.O.Ms.No. 2, Industries and Commerce (MI) Department, dated 2-1-2004 and (ii)G.O.Ms.No.282, Industries and Commerce (MI) Department, dated 23-9-2003 as required under Section 28 (3) of the Mines and Minerals (Development and Regulation) Act, 1957.

## సభా కార్యక్రమము

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, Point of clarification. జీరో అవర్‌లో లేవనెత్తిన అంశానికి సంబంధించిన జవాబు వెంటనే ఇవ్వబడదని, మూడు నాలుగు రోజుల తర్వాత సంబంధిత మంత్రి నుంచి జవాబు వస్తుందని బిఏసి మీటింగులో చెప్పారు, అదే విధంగా ఈ హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది. కాని మా మజ్లిస్ మిత్రులు మొన్న జీరో అవర్‌లో మాట్లాడితే దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు వెంటనే లేచి జవాబు ఇవ్వడం జరిగింది. ఇది పూర్తిగా పక్షపాత వైఖరితో కూడుకున్నది. గతంలో మేము కూడా అనేక ఇష్యూస్‌ను రెయిజ్ చేశాం, కాని ఈవిధంగా మాకు ఆన్సర్స్ రాలేదు. కావున భవిష్యత్తులో అందరికీ ఒకే విధమైన న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో అనేక ఇష్యూస్ రెయిజ్ చేస్తారు, వాటన్నింటికీ ప్రభుత్వం ప్రిపేర్ అయి వుండదు, ఇమ్మీడియేట్‌గా జవాబు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి సంబంధిత మంత్రులు వాటిని నోట్ చేసుకుని మూడు రోజుల్లో గాని లేదా మాగ్జిమమ్ ఏడు రోజుల్లో ఇష్యూ రెయిజ్ చేసిన మెంబర్‌కు జవాబు పంపిస్తారు. If the Government reacts immediately on it, it is very good. ప్రతిసారీ ఆవిధంగా స్పందించడానికి టైము వుండదు కాబట్టి మూడు రోజుల్లో మీకు జవాబు ఇస్తారు. నరసింహయ్యగారూ, it is 12.34 PM., now your time starts. Time distribution దృష్టిలో వుంచుకుని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

## 2004 – 2005వ సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ (బడ్జెట్) పట్టికపై సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ నోముల నరసింహయ్య ః అధ్యక్షా, నేను చాలా స్పష్టమైన, ఆచరణయోగ్యమైన సలహాలు ఇస్తాను, వేరే ఎటూ పోను. రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చాలా ప్రత్యేకమైన బడ్జెటుగా వుంది గత నాలుగు సంవత్సరాల బడ్జెట్లతో పోల్చినపుడు . గతంలో జీరో బేస్డ్ బడ్జెటని, ఓపెన్ బడ్జటని వారికి అవసరమైనది ఆ ప్రభుత్వం చేసుకుంటూ పోయింది. వ్యూహ పత్రాలు విడు

దల చేసి ఒక్క సలహా కూడా తీసుకోకుండా వాటిని ప్రక్కన పెట్టారు. ఏదేమైనా ఇప్పుడు బడ్జెటుకు సంబంధించి ఒక విష యాన్ని ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేయదలుచుకున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు చాలా అనుకూలంగా వారి విష యాలు చెప్పుకుంటూ వెళ్లారు. పెద్ద ఎత్తున ఉపాధి కల్పించినట్లుగా, ఈ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చినట్లుగా, అనేక రకాలుగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లుగా వారు చెప్పారు, సంతోషం . ఏదేమైనా మేము చెప్పదలుచుకుంది ఒక్కటే.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీ నాయకులు మాట్లాడుతున్నపుడు మేము ఏమీ చెప్పలేదు. ఒక్క నిముషం కూడా శ్రద్ధగా కూర్చోరు. పెద్దలు రాజేశ్వరరావు గారంటే నాకు చాలా గౌరవం, సార్ మీరైనా చెప్పండి మీవాళ్లకు . మీరు ప్రజల చేత తిరస్కరించబడిన విధానం గురించి కొంచెం చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది. గతంలో టిడిపి పరిపాలనలో ఎక్కడ చూసినా సంస్కరణల పేరుతో ప్రతి ఒక్కరి మీద భారం వేశారు. అదే రకంగా ప్రభుత్వ పదవుల్లో కాంట్రాక్టు ఉద్యోగులను ఉంచాలని ఆలోచించారు. మరొక వైపు నుంచి ఎక్కడ చూసినా సరే రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన రాయితీల గురించి, వారి పెన్షన్ ఫిక్సేషన్ విషయం కాని పట్టించుకోలేదు. వ్యవ సాయ కార్మికులు, పేదలు, రైతాంగం గురించి ఎన్ని విషయాలు చెప్పినా హైటెక్ వైపే వెళ్లారు గాని ఇటువైపు రాలేదు. మీరు చేప ట్టిన సంస్కరణల ఫలితంగానే ప్రజలు మిమ్ములను తిరస్కరించారంటే, కాదు దానికి అనేక కారణాలున్నాయని మీరంటు న్నారు. ప్రభుత్వ ఆస్తులు పూర్తిగా తరిగిపోయాయని, అప్పులు పెరిగాయని, ఉపాధి కొరవడిందని, వీటన్నింటికంటె ముందు వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ, అలాగే అనేక పార్టీలు ఉద్యమాలు చేసినట్లుగా రోశయ్యగారు స్పష్టం చేశారు. పల్లెలకు సంబంధించి, అనేక రకాలుగా ఆందోళనకు గురైన వాళ్లకు ఉపయోగకరంగా వుండేలా, ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలను ఈ బడ్జెటులో పేర్కొనడం జరిగింది. గతంలో అయితే విజన్-2020 అని, స్వర్ణాంధ్ర, ఐ.టి. మొదలైనవి తప్ప మరొకటి లేదనే ఆలోచన వుండేది. నేనెవరినీ నిందించడం లేదు. ప్రాధాన్యతలను నిర్ణయించడంలోనే పొరపాటు జరిగింది. మింగడానికి మెతుకు లేకున్నా మీసాలకు సంపెంగ నూనె రుద్దినట్లుగా మీరు(తెలుగుదేశం ప్రభుత్వం ) వ్యవహరించారు. ప్రాధాన్యతలను నిర్ణయించడంలో మీరు చేసిన పొరపాటు వల్ల ఈ రాష్ట్రం స్వర్ణాంధ్ర గా కాదు, ఆత్మహత్యల ఆంధ్ర గా మారిపోయింది. మిమ్ము లను అనడం కాదు, పరిస్థితి గురించి చెబుతున్నాను. ఆర్థిక మంత్రిగార్కి ఈ సందర్భంగా ఒక సలహా చెప్పదలుచుకున్నాను. గతంలోనైతే అప్పు లేకుండా అర నిముషం కూడా గడపలేక పోయారు వాళ్లు . పాలు తాగే పాపకు కూడా పత్యం పెట్టాలని చెప్పారు, ఆ భారంతోటే ప్రజలు క్రుంగిపోతున్నారు. కావున ఆర్థిక మంత్రిగారు కొన్ని విషయాల మీద స్పష్టమైన ఆలోచనతో ఉండవలసిన అవసరం వుంది. ఎందుకంటే తమరు మాకు సమాధానం ఇచ్చే ముందు 2001-2002 Budget in brief - 29 వ పేజీ ఒకసారి పరిశీలించండి .

మ.12.40

దానిలో గత ప్రభుత్వం చూపించిన అప్పు రు.35,999 కోట్లు . అదే సమాచార కాగ్‌కు ఇచ్చిన లెక్కల ప్రకారం చూస్తే రు.47,439 కోట్లు. అదే సమాచారం ఆర్థిక పునర్వ్యవస్తీకరణ కోసం అప్పు తెచ్చుకోవడం కోసం ప్రపంచ బ్యాంకుకు ఇచ్చిన దానిలో రు.49,465 కోట్లు. సుమారు పదిహేను వందల పై చిలుకు కోట్ల రూపాయల తేడా ఉందని ఆర్థిక మంత్రిగారు గమనించవలసింది. ఈ తేడా ఏమైనట్లు, ఎక్కడికి పోయింది? ఈ తేడా గమనించక పోతే అనేక రకాల ఇబ్బందులు వస్తాయి. ఆర్థిక మంత్రిగారి లెక్కలలో ఒక్క తప్పు కూడా ఉండదు. 2002-03కు సంబందించి ఎకనామిక్ సర్వే ప్రకారం ఉన్న తేడా రు.2,200 కోట్లు. 2003-04 బడ్జెట్ అంచనాల ప్రకారం రు.45,519 కోట్లు. ఇది రివైజ్డ్ వరకు వచ్చే సరికి రు.57,580 కోట్లు వచ్చింది. ఇదే సంవత్సరానికి సంబందించి 2004-05 వాల్యూమ్ 1/1 పేజి-26లో 2003-04కు సంబందించి రివైజ్డ్ ఎస్టిమేటెడ్ బడ్జెట్ రు.62,886కోట్లు . అంటే సుమారుగా రు.8858 బడ్జెట్ అంచనాకు రివైజ్డ్ కంటే రు.5వేల కోట్లు తేడా ఉంది. ఈ లెక్కలు స్పష్టంగా ఉండాలంటే ఆడిట్ చూస్తే తెలుస్తుంది. ఈ బడ్జెట్‌ను మీరు మోయవద్దు. దీని మీద వైట్ పేపర్‌కు సిద్ధంకండి.

నీటిని క్లియర్ చేయాలని కోరుతున్నాను. ంరాజ్యాంగంలో అప్పు ఏ మేరకు తీసుకోవాలనేది స్పష్టంగా ఉంది. కాగ్ నివేదిక ఈ విషయాలను స్పష్టంగా చెబుతుంది. అప్పును అడ్డగోలుగా తేవడానికి వీలు లేదు. కొన్ని ఇండికేషన్స్ ఉన్నాయి. రాజ్యాంగంలో ఆర్టికల్ 293 ప్రకారం " Borrowings by State ... subject to the provisions of the article, the executive power of the State extended to borrowings within the territory of India upon the security of Consolidated Fund of the State within such limits, time to time fixed by the Legislative Law." ఏనాడు ఈ శాసన సభను విశ్వాసంలోకి తీసుకొని అప్పు తెచ్చిన దాఖలాలు లేవు. కాబట్టి ఆర్థిక మంత్రిగారు ఈవిషయాలను గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడున్న పరిస్థితులలో ఉపాధి చాలా పెచ్చు పెరిగిపోయింది. ఇంత కంటే ఉపాధి ఎక్కడా లేదని ప్రతిపక్ష స్థానంలో ఉండి చెబుతున్నారు. ఎకనామిక్ రిఫార్మ్స్ అండ్ ఛాలెంజెస్‌లో చాలా స్పష్టంగా ఉంది. దానిలో ఉపాధి ఎంత పెరిగింది? ఎన్ని ఉద్యోగావకాశాలు కోల్పోయారు? ఈ ఆంధ్ర దేశం ఏ రకంగా ఎన్ని రకాలుగా నష్టపోయింది చెప్పడం కోసం ప్రతిపక్ష నాయకులు ఇంతకుముందు కంప్యూట్ చూసేవారు. కాని ఇప్పుడు కంప్యూటర్‌తో పని తగ్గిపోయింది. ఆ ప్రతిని ఒకసారి స్టడీ చేసి, దానిలో ఉన్న లోపాలను అర్థం చేసుకుంటే రిఫార్మ్స్ వల్ల వచ్చిన నష్టమేమిటో కనీసం జ్ఞానోదయం అవుతుందని ఆశిస్తున్నాను.ఈ ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడి గతం కంటే రు.2079 కోట్లు అదనంగా ఇచ్చారు. ఇరిగేషన్ మంత్రిగారు, ఆర్థికమంత్రి గారు, ప్రభుత్వం గమనించవలసింది. కొన్ని ప్రాజెక్ట్సు రెండు సంవత్సరాలలో, కొన్ని ప్రాజెక్ట్సు ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రియారిటీస్‌కు ఈ ఎలకేషన్ సరిపోతుందా? రివైజ్డ్ బడ్జెట్ వచ్చేసరికి ఎటువైపు వెళుతుందో చెప్పలేము. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రంలో ప్రజలకు సంబందించిన ప్రాజెక్టుల విషయంలో ఎక్కువ ప్రాధాన్యత తీసుకొని డబ్బులు కేటాయించవలసిన అవసరం ఉంది. గతంలో ప్రపంచ బ్యాంకు అప్పుకు రుణ బందాల క్రింద, వారి కబంధ హస్తాల కింద నలిగిపోయి ప్రతిపక్షంలో చేరిన పెద్దల పని ఇది. అటు వైపు పోకుండా చూడవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఇరిగేషన్ పేరుతో నీరు – మీరు, ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్‌లని అనుత్పాదక వ్యయం పెట్టారు. అటు వైపు పోకుండా ప్రాజెక్ట్సు పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచనలు ఇస్తున్నాను. ఈ ప్రాజెక్ట్సు పూర్తి చేయకపోతే పొలం బీడు పడి పోతాయి. వ్యవసాయ భూమి కూడా ఉపయోగంలోకి రాకుండా పోతుంది. పంటల విస్తీర్ణం బాగా దెబ్బతింటుంది. ఇందుకు సంబందించి ప్రతిపక్ష నాయకుడు చెప్పిన అనేక రకాల మాట లు వింటుంటే చాలా విచిత్రంగా ఉంది. ఎకనామిక్ సర్వేలో ఉన్న ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ అన్నీ గతంలో మీరు తయారు చేయించినవే.. వాటిని ఒకసారి గమనిస్తే 2002-03లో 115.6 లక్షల హెక్టార్లు సేద్యం అయింది. 2001-02లో 127.6 లక్షల హెక్టార్లు సేద్యం అయింది. అంటే దాదాపు 9.6 లక్షల హెక్టార్స్ విస్తీర్ణం తగ్గిపోయింది. కారణమేమిటి? ఎకనామిక్ సర్వే పేజి నెం .21లో చాలా స్పష్టంగా ఉంది. During the year 2002/03 the gross crop area was 115.6 lakh hacs. as against 127.6 lakh hacs. in 2001/02 showing a decrease of 9.4%.అంటే మీ దూరదృష్టి, మీ స్వర్ణాంధ్ర ఎటు వెళ్లాయి? వ్యవసాయం మీద ఆధారపడ్డవారు 70 శాతం మంది ఉన్నారు. మీకున్న సవతి తల్లి ప్రేమ చూపెట్టారు. ఏ రకంగా వ్యవసాయాన్ని నాశనం చేశారో అర్థం చేసుకోవచ్చు.

(అంతరాయం)

ఎరువులు, పురుగుమందుల విషయం రోజు రోజుకు ఎకానమీలో కొనుగోలు శక్తి పెరిగింది. అన్ని రకాలుగా లాభం జరిగింది. రైతాంగానికి డబ్బులు వచ్చాయి. ఎకనామిక్ సర్వేలో పెద్దలు ఆర్థిక మంత్రిగారు, రాజేశ్వరరావుగారు కాని పరిశీలన చేస్తే 2003-04లో ఉన్న పెస్టిసైడ్స్ వినియోగాన్ని చూడండి. గతంలో ఉన్న పరిస్థితి చూస్తే దయనీయమైన పరిస్థితి ఉంది.
మ.12.50

ఇకపోతే పురుగుమందుల వాడకం తగ్గడానికి కారణమేమిటంటే అఖిల భారత స్థాయిలో వున్న పరిస్థితిని గమనిస్తే మన రాష్ట్రం 0.35 వుంటే, ఆల్ ఇండియా 1.07గా వుంది. ఈ రోజున దీనికి సంబంధించినటువంటి పరిస్థితిని గమనించండి. మీరు

ఎందుకోసం వెళ్లారు, ఏమైందనేది కూడా ఆలోచించలేదు. ఒకసారి ఎకనామిక్ సర్వే పేజీ నెంబరు 25ను చూడండి. దీనిలో 2001-2002లో ఫెస్టిసైడ్స్ వాడకం 3,850 టన్నులుగా వుంటే, 2002-03లో 3,400 టన్నులుగా వుంది. 2003-04 వచ్చేసరికి 1,880 టన్నులయింది. రైతుకి ఎంత కొనుగోలు శక్తి పెరిగిందో నేను విమర్శించదలచుకోలేదు. తమరు ఒకసారి ఆలోచించాలి.

ఎరువులకు సంబంధించిన ఎన్.కె.పి. అనేది తమకు బాగా తెలుసు. ఇది ప్రధానమైనటువంటి పోషకవిలువలను ఇచ్చేది. ఇది 1999లో 24.19 వుంటే, 2003లో 16.73 అయింది. 2003-04 వచ్చేసరికి 11.46 అయింది. ఇది స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్వాకం.

దీనికి సంబంధించి ఒక సామెత వుంది అధ్యక్షా. ఇదంతా ఎందుకు తగ్గిందంటే వారు సుభాషితాలు, భాషితాలు, నిర్వచనాలు ఇస్తున్నారు. మా వాళ్లంతా బాగున్నారా అని అడిగితే మీ వాళ్లంతా దాపుడు బట్టలు కట్టుకుంటూ, విత్తన వడ్లు తింటూ చాలా బాగున్నారు అని అన్నారు. అంటే విత్తన వడ్లు తినే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి ఎలా వుందో ఒకసారి చూడండి. రైతులు ఆ విధంగా నష్టపోయి పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ వినియోగం పూర్తిగా తగ్గిపోతే, దీనికి ఎవరిని బాధ్యులను చేద్దాము? ఒక నెల క్రితం అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఎన్ని చేయాలి? మీ బాధ్యతలు వదులుకుంటారా, ఆలోచించండి. మనుష్యులకు వుండే పశ్చాత్తాప పడే గుణం మీకు లేకపోతే, అటువంటి ప్రధానమైన గుణం మీకు వుండవలసిన అవసరముంది. దానిని గురించి ఆలోచించవలసిన అవసరముంది.

ఉపాధికి సంబంధించి ఏ రకంగా వున్నదంటే ఇది వున్న వాళ్లకి సంబంధించిన వ్యూహం. జనవరి 2002లో నిరుద్యోగం రేటు ఆంధ్ర ప్రదేశ్‌కి సంబంధించి 6.27 శాతం, బి.ఆర్. 6.25గా వుంది. మన ఆంధ్ర ప్రదేశ్ బి.ఆర్. కంటె చాలా గొప్పవారం. ఆల్ ఇండియాలో కర్నాటకలో 4.89గా వుంది. అఖిల భారత స్థాయిలో 6.03గా వుంది. మన ఉపాధి ఎంత పెరిగిందో మీరు రాష్ట్రానికి ఏ రకంగా గుర్తింపు తెచ్చారో, దానిని రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో వారి చేతులలో పెట్టారో దానికి ఇదే నిదర్శనమని చెప్పి దీనిని గమనించవలసిందిగా చెబుతున్నాను. అందువలన ప్రభుత్వం కూడా చాలా జాగ్రత్తగా, వళ్లు దగ్గర పెట్టుకొని వీటిని ఎలా తక్కువ చేయాలో, ఏ రకంగా ప్రజల కోసం, నిరుద్యోగుల కోసం, పేదల కోసం అందరి కోసం పనిచేయాలని, దీని కొరకు తగిన విధంగా ఆలోచన చేయాలని చెబుతున్నాను తప్ప వారిని విమర్శించడానికి కానే కాదని మనవి చేస్తున్నాను.

వ్యవసాయరంగానికి సంబంధించి మరొక ముఖ్యమైన అంశం విద్యుత్. డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి కాగానే వారి ఎన్నికల వాగ్దానాల వలన ఎక్కువమంది బిల్లులు కట్టలేదు. ఇటువైపు పెద్దలకు కూడా రూ.1,000 మాఫీ అయినవి. కావాలంటే మీ నియోజక వర్గంలోని వారిని అడగండి. మీరు మాఫీ చేసిన 1100 కోట్ల రూపాయలలో ఉచిత విద్యుత్‌కు 400 కోట్ల రూపాయలు, మొత్తం 1600 కోట్ల రూపాయలు ట్రాన్స్‌కో పై భారం పడుతుందని అర్థమవుతుంది. మీయ ఇచ్చిన కేటాయింపులలో క్లారిటీ రావడం లేదు. ఆ క్లారిటీ లేకుండా ట్రాన్స్‌కో ఎటువైపు పోతుంది, దానిని ఏమి చేస్తారనేది కూడా మీరు అలోచించాలి.

అదే విధంగా మీరు చూపించినటువంటి ఎక్స్‌ప్లనేటరీ నోట్‌ను ఒకసారి చూస్తే కొంచెం భయంగా వుంది. సుమారు 260 కోట్లు మీరు ఎనర్జీతో ఆశిస్తున్నట్లుగా వుంది. ట్రాన్స్‌కోను మీరు సిస్టమేటిక్‌గా మానిటర్ చేస్తే లాభం రావడానికి వీలవుతుంది. మీరు ఆశించినట్లుగా ఎక్స్‌ప్లనేటరీ నోట్‌లో 250 కోట్ల రూపాయలకు పైగా వస్తుందనుకుంటే మీరు పప్పులో కాలు వేసినట్లవుతుంది. ఈ విషయంలో మీరు ఏమి చేస్తారనేది స్పష్టత కావాలి. ఒక వైపు నుండి ఉచిత విద్యుత్ అనగానే ట్రాన్స్‌ఫార్మర్స్ రోజువారీ దరఖాస్తులు పెరిగాయి. ఓవర్ లోడ్ అయినందువలన ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. సబ్ స్టేషన్స్‌లో పని లేకుండా

వుంది. దీనిని ఏరకంగా రెక్టిఫై చెయ్యాలో మీరు ఆలోచించాలి. దీనికి సంబంధించి నేను ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. మహారాష్ట్రలో వున్న దాబోలు ప్రాజెక్టు గురించి గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి తెలుసు. ఒకే ఒక్క పి.పి.ఏ. కొరకు రాష్ట్రమంతటా దివాలా తీసి, ఆఖరుకు దానిని అన్ని రకాలుగా వారు రివైజ్ చేసుకొని సుప్రీం కోర్టుకు గాని, ఎక్కడి కోర్టుకు వెళ్లినా వారి హక్కులు చెల్లలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చెబితే అదే వాలిడ్ పాయింట్‌గా మిగిలిపోయింది. ప్రజలను దృష్టిలో పెట్టుకొని మన ఆంధ్ర ప్రదేశ్ పిపిఏ.,ని కూడా రివైజ్ చేయండి. మన రాష్ట్రంలో 5,702 మెగా వాట్ల సామర్థ్యం గల పిపిఏ.,లు వున్నాయి. ఇప్పుడు మనం ఉదహరించుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఇంత వుందంటే మన కొంప ఎంత మునగబోతుందో ఆలోచించండి.

విద్యుత్ లభ్యత డిమాండ్‌కు మించి వున్న స్థితిలో వున్నప్పుడు 'ఛీబ్రుఝుఛీ జ్ఞుట్టుజో౯' ఛిజ్రాఖ్ఞు విషయాన్ని మీరు పరిశీలించండి. దీనికర్థమేమిటంటే మనది మనకున్నా, ఆయనివ్వకపోయినా ఆయనకు డబ్బులు కడతాము. ఇది ఎంతటి కిరాతకమైనది, ప్రజా ధనాన్ని దోపిడీ చేసేటటువంటి అంశమో మీరు గమనించవలసిన అవసరమున్నది. దీనికి కొన్ని మార్గాలు వున్నాయి. మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే బిహెచ్ఇయల్.,కి దీర్ఘకాలిక ఆర్డర్స్ ఇవ్వండి. జెన్‌కు, ఎన్‌టిపిసి.,కి మీరు ప్రభుత్వం నుండి ఇచ్చే డబ్బు ఇవ్వండి. దీని వలన మన విద్యుత్ మెరుగవడానికి వీలుంది. గ్యాస్‌కి సంబంధించి ఎక్కువగా ఈ పరిస్థితి వుంది. దీని గురించి మీరు ఆలోచించండి. ప్రసార పంపిణీలోని నష్టాలను తగ్గించవలసిన అవసరముంది.

ఎనర్జీ ఆడిటింగ్‌కి సంబంధించి సంప్రదాయేతర వనరులు, ఇతర విద్యుత్‌కి సంబంధించిన విక్రయాల విషయంలో మీరు వారికి లిబర్టీ ఇవ్వకుంటే కొంత ప్రయోజనమవుతుంది. విద్యుత్‌కి సంబంధించిన పెట్టుబడులను మీరు ఏ రకంగా చేయబోతున్నారో ఒకసారి ఈ విషయాలన్నింటినీ పరిగణనలోనికి తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లు ప్లాన్ క్రింద 108 కోట్ల రూపాయలు, నాన్ ప్లాన్ క్రింద 187 కోట్ల రూపాయలుగా వుంది. దీనిని బట్టి చూస్తే 87 కోట్ల రూపాయలు వ్యవసాయ పెట్టుబడి తగ్గిందని మీ అందరకూ తెలుసు. మీ ద్వారా మనవి చేసేదేమిటంటే పంజాబ్ రాష్ట్రంలో ప్రాజెక్టులు వున్నాయి. ఇర్రిగేటెడ్ ఏరియా చాలా వుంది. అది భారతదేశ ధాన్యాగారం. అయినప్పటికీ 600 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఎందుకని ఇలా జరిగింది. పంట పండకనా? పంట పండకపోవడం, నీళ్లు లేకపోవడం ఒక ప్రధాన కారణం. దానితోపాటు వ్యవసాయం మీద పెట్టవలసిన పెట్టుబడి తగ్గితే ప్రమాదం రావడానికి వీలుందని గమనించాలి. ప్రధానంగా మీరు ఇస్తున్న రుణ సౌకర్యం, దానితో పాటు గిడ్డంగులు కట్టబడిన తరువాత మీరు చేయవలసిన పని ఏమీ లేదు. దీనిలో మార్కెటింగ్ ఏర్పాటు చేయించి, రైతాంగాన్ని వ్యవసాయం మీద క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెరగకుండా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తామంటే అది సరిగా వుండదని మీద్వారా మనవి చేస్తున్నాను.

ఆర్థిక మంత్రిగారికి తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే మధ్య దళారీ దోపిడీని అరికట్టండి. ఇందులో మీకు వచ్చే ఆర్థికపరమైన ఇబ్బందులు ఏమీ లేవు. నిమ్మకాయలు హైదరాబాదులో గాని, ఇతర పట్టణాలలో రూపాయికి రెండు అమ్ముతున్నారు. ఇవి బయట అమ్ముడుపోక లారీలలో కుప్పలు పోసి దిబ్బలు చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో వ్యవసాయ పెట్టుబడికి రైతు దగ్గర ఇచ్చే రేటు, ట్రేడర్ ఇచ్చే రేటుని ఒకసారి కంపేర్ చేస్తే సుమారు 25 నుండి 30 శాతం చేతులు మారే దగ్గర పోతుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వానికి ఏమీ వ్యయం అవసరం లేదు. దీనిని ఏ రకంగా అరికడతారో మీరు ఆలోచించవలసిన అవసరముంది. ఇలా చేసినట్లయితే రైతుకి ఉపయోగం జరిగే అవకాశమున్నది. రైతు మీద జరిగే దోపిడీ తగ్గి, ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది.

మ.1.00

అధ్యక్షా, వర్షపాతం రెండు శాతం మాత్రమే తక్కువగా వున్నట్లుగా గత సంవత్సరం మనకు యిచ్చినటువంటి వివరాలను బట్టి చూస్తే తెలుస్తుంది. కానీ 900 మండలాలను కరువు మండలాలుగా పెట్టాము. కృష్ణా జిల్లాలో కూడా కరువు బియ్యం యిచ్చాము. ఈనాడు పత్రికలో మనం రోజూ చూస్తూ వచ్చాము. '' కరువు బియ్యం బుక్కిన నాగం వర్గీయులు'' అని వచ్చింది లక్షల టన్నులు బుక్కినట్లుగా. ఇదంతా ఏమిటి అధ్యక్షా ? అంబులెన్సుల కుంభకోణానికి సంబంధించి యిద్దరు మాజీ మంత్రుల బొమ్మలు వున్నాయి. మీరు యిచ్చింది కరువుకు సంబంధించి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మంత్రుల మీద కాని , సభ్యుల మీద కాని ఎలిగేషన్స్ చేసే ముందు నోటీసులు యివ్వాలి. నోటీసు యివ్వకుండా ఎలిగేషన్ చేసే సాంప్రదాయం లేదు. ధైర్యం వుంటే నోటీస్ యివ్వమనండి. డిస్కషన్ పెట్టమనండి. ఎవరెవరు ఏ అవకతవకలు చేశారనేది చెప్పుకోవచ్చు. ప్రభుత్వ చర్యలు ఏమిటో చూడవచ్చు. నోటీస్ యివ్వకుండా పాసింగ్ రిమార్క్స్ చేయడం కరెక్ట్ కాదు. నోటీస్ యిచ్చి మాట్లాడుతే నాకు అభ్యంతరం లేదు. అప్పుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం వుంటుంది. పాసింగ్ రిమార్క్స్‌గా చెప్పడం సాంప్రదాయం కాదు.

చైర్మన్: ఆయన ఎలిగేషన్ చేయలేదు. పేపర్‌లో చూసింది చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను ఎవరి మీద ఏ రకంగా ఎలిగేషన్ చేయలేదు. పత్రికల్లో వచ్చిందని మాత్రమే చెబుతున్నాను. ఇది నా ఎలిగేషన్ కాదు. ఈమాట ఎందుకు చెబుతున్నానంటే ఇది రాజకీయంగా వచ్చినటువంటి కరువు. ప్రజలకు లేదు కరువు. రాజకీయ కరువును సృష్టించి బియ్యం బుక్కినవారు ఎవరు? రెండు శాతం మాత్రమే వర్షపాతం తక్కువ వుంటే , ఈ రకంగా కృత్రిమ కరువును సృష్టించారు. ప్రజలకు అన్యాయం జరిగింది. ఆ రకంగా ప్రజలకు అన్యాయం జరిగిందనేది నా కంటెన్షన్.

పట్టణాభివృద్ధికి సంబంధించి పెద్దలందరూ తీవ్రంగా ఆలోచించవలసిన అంశాలు కొన్ని వున్నాయి. డియఫ్ఐడి కండిషన్స్‌ను ఆర్థికమంత్రిగారు చూశారో, లేదో? చాలా ప్రజా వ్యతిరేకంగా, పట్టణ ప్రజలను ముంచేవిగా ఈఆ కండిషన్స్ వున్నాయి. మరొక పది పట్టణాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం కోసం డియఫ్ఐడి అప్పు తెస్తామని అన్నారు. అప్పు తీసుకురండి, మంచిదే. 32 పట్టణాలకు వర్తిస్తుందని అంటున్నారు. తమ ప్రసంగంలోని 63 వ పేజ్‌లో 32 పట్టణాలన్నారు, తరువాత 10 పట్టణాలని, 117 అని అన్నారు. 117 పట్టణాలకు చేసే ముందు మీరు మొత్తం ప్రైవెటైజ్ చేస్తారా? మంచినీటిని కూడా ప్రైవెటైజ్ చేయాలి. ఆస్థి పన్ను, పార్కింగ్, మురుగుదొడ్లు, గుడిసెలను తొలగించే వీలు, అన్నీ చేయగలుగుతారా? ఇవన్నీ చేస్తే మన పరిస్థితి ఏ రకంగా వుంటుంది? గమనించవలసిందిగా కోరుతున్నాను. అప్పుకు సంబంధించి వున్న షరతులన్నింటిని ఒకసారి క్షుణంగా చదివి, ఆ తరువాతనే అమలుచేయండి.

చైర్మన్: మీకు యిచ్చిన టైమ్ దాదాపు అయిపోయిందనే విషయం చెబుతున్నాను. సమయాన్ని దృష్టిలో వుంచుకొని మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రతిపక్ష నాయకులు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.45 వరకు గుంజారు. ఆ వైపు పోవడం లేదు.

చైర్మన్: మిమ్మల్ని ఆపమని చెప్పలేదు. టైమ్ గుర్తు చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇప్పుడున్న పరిస్థితుల్లో పట్టణాభివృద్ధికి సంబంధించిన విషయం గమనించండి. పట్టణ పేదలు అనేక రకాలైన యిబ్బందులకు గురి అవుతున్నారు. మధ్య తరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. అందువల్ల ఈయొక్క కండిషనాలిటీస్ చూడండి.

వ్యవసాయ కార్మికులు వున్నారు. వారికి రక్షణ లేదు. ఇప్పటికే ఢిల్లీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకత్వంలో, కమ్యూనిస్టులు బలపరుస్తూ వుండగా వారి కనీస ఉమ్మడి కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులను చేర్చడం జరిగింది. ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబంధించి పూర్తిగా మెన్షన్ చేశారు. భూపంపిణీకి సంబంధించి కూడా ఒక అవగాహనకు వచ్చి వున్నాము. పేదవారికి, వ్యవసాయ కార్మికులకు మీ బడ్జెట్‌లో కేటాయింపులు అతి తక్కువగా వున్నాయి. అతి తక్కువగా కేటాయిస్తూ, ప్రాజెక్టులకు కేటాయింపులు ఎక్కువగా వున్నందున త్యాగం చేయండని అంటున్నారు. మంచిది, వ్యవసాయ కార్మికులు త్యాగం చేయడానికి సిద్ధంగా వున్నారు. ఇక్కడ ఒక్క విషయం గమనించండి. ప్రభుత్వానికి బర్డెన్ లేనటువంటి భూపంపిణీ చేస్తే వచ్చే నష్టం ఏమిటి? ప్రభుత్వానికి ఖర్చుతో సంబంధం లేనటువంటి సరండర్డ్ భూములు, కాలువ గట్ల భూములు, పట్టాభూములు కానటువంటి వాటిని యివ్వండి. సేద్యయోగ్యమైన మరికొన్ని భూములను కూడా కొనియిస్తామని వున్నందున, అటువంటి భూములను కూడా కొని యివ్వండి. కకనీస వేతనాలను అమలుచేయండి. గిరిజనులు అనేక రకాలుగా చనిపోతున్నారు. వారికి బియ్యం దొరకడం లేదు. బియ్యం తినక వివిధ రకాల జ్వరాలు వస్తున్నాయి. అంతే కాకుండా అటవీ సంపద దోపిడీ జరుగుతోంది. వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ లేకుండా పోయింది. అందువల్ల వాటికి మార్కెటింగ్ కల్పించవలసిన అవసరం వుంది. వారి అటవీ సంపదపై వారికి పూర్తి హక్కులు యివ్వండి. వ్యవసాయ కార్మికులు భూమి ఆధారంగా బ్రతుకుతున్నారు. కేంద్రీకృతమైన భూమిని వారికి యివ్వండి. అప్పుడే వ్యవసాయ కార్మికుడు తక్కువ కేటాయింపులున్నప్పటికీ మనగలుగుతాడు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ రకంగా ఆలోచన చేస్తుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయ కార్మికుల కోసం " పనికి ఆహారం" యిస్తామని అన్నారు. వంద పని దినాలను కల్పిస్తామని మేనిఫెస్టోలో, ఎన్నికల ప్రచారంలో ప్రతిసారి వై.యస్ రాజశేఖర రెడ్డి స్ట్రెస్ చేస్తూ వచ్చారు. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను గమనించవలసిందిగా కోరుతున్నాను. ఒక కోటీ 20 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఈ రాష్ట్రంలో వున్నారు. వీరందరికీ వంద పని దినాలు కల్పించాలంటే 120 లక్షల పనిదినాలు కావాలి కదా. అందుకు సరిపడా రు. 520 కోట్ల పైచిలుకు ధనం కావాలి. ఇదంతా సాధ్యమా అంటే సాధ్యపడదు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిస్తున్న బియ్యం, యితర డబ్బు తెచ్చి యిస్తూ ఆకలితో వున్న వారిని ఆదుకోవలసిన అవసరం మీపై వుంది. ఆకలితో వున్న వారికి అన్నం పెట్టాలి. మరుసటి రోజు అన్నం ఎలా సంపాదించాలో చూపించాలి . దీనికి సంబంధించి ఒక చైనా కథ వుంది. చేపలు కావాలి. చేపలు వున్నాయి. కానీ వారికి పట్టుకోవడానికి రావడం లేదు. కమ్యూనిస్టులు అధికారంలోకి రాకముందు చేపలను పట్టించే పని చేశారు. ఏదో కొంత ఉధృతమైన వాతావరణం పాలకులకు వ్యతిరేకంగా రానుంది. చేపలను పట్టుకోవడం నేర్చుకోవాలి. అప్పుడే వారి కాళ్లమీద వారు నిలబడగలుగుతారు. వ్యవసాయ కార్మికులకు సంబంధించి పనికి ఆహార పథకంతోబాటు , వారు తమ ఆదాయం ఎలా పెంచుకోవాలో తగు విధంగా చూడవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. వ్యవసాయ కార్మికులకు ఆరకంగా పెనులుబాటు రాకపోతే వారి జీవితం దుర్భరం అవుతుంది. వారికి తక్కువ కేటాయింపులు చేయడమే కాకుండా నాన్‌ప్లాన్ కేటాయింపులు పూర్తిగా తీసివేశారు. ప్లాన్‌లో డియఫ్ఐడి నిధులు పెట్టారు. అవి ఎంతగా వర్ధిల్లుతున్నాయంటే ఆసుపత్రులలో మందులు లేవు, డాక్టర్లు లేరు. బిల్డింగ్స్ మాత్రం వర్థిల్లుతున్నాయి. మా నక్రెకల్ హాస్పిటల్‌లో డాక్టర్లు , మందులు తప్ప అన్నీ వున్నాయి. ఏరకంగా మీరు చేయబోతున్నారు? వ్యవసాయ కార్మికుల మీద బర్డెన్ పడుతుంది. వారి ఆదాయం పెరగకుండా, మందులు లేకుండా వున్నప్పుడు ఏరకంగా వ్యవసాయ కార్మికుడు వైద్యం చేయించుకోగలడో ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

(బెల్)

మ.1.10

వెనుకబడిన వర్గాల వారు నూటికి 40 శాతం పైన వున్నారు. ప్రాజెక్టులకు కేటాయించారు, ఫరవాలేదు. వీరికి ఎందుకు కేటాయింపులు తగ్గించారు? కావాలంటే సంపన్నులపై భారం వేయండి. పేద వ్యవసాయ కార్మికులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గొర్రెలు కాచుకునే వారి కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రు. 86 కోట్లు కేటాయించగా, ఇప్పటి ఆర్థిక మంత్రిగారు రు. 6 కోట్లు మాత్రమే యిచ్చి 80 కోట్ల రూపాయలకు ఎగనామం పెట్టారు. వీరిని ఆదుకోవాలంటే డబ్బు అవసరం . గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, యితర కేటాయింపులు లేవు. కుమ్మరి, కమ్మరి, వడ్డెర మొదలైన చేతివృత్తుల వారికి కేటాయింపులు అతి తక్కువ వున్న విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

రోశయ్య గారు రు. 3125 కోట్లు రెవిన్యూ ట్యాక్సెస్ వస్తాయని అంచనా వేస్తున్నారు. ~~ఈ~~ అంచనాలకు సంబంధించి యిన్ని సంవత్సరాల్లో ఎందరో హేమాహేమీలు ఒకటికి నాలుగుసార్లు కేలిక్యులేట్ చేశారు. మీరు పెద్ద మనుషులు, మీకు అన్ని రకాల అనుభవం వుంది. వారికి (టిడిపి) కంప్యూటర్ అనుభవం వుంది. వారికేరాలేదు. మీకు ఎట్లా వస్తాయని అనుకుంటున్నారు? ఎట్లా ఆదాయం పెరుగుతుంది? ఏవర్గం ప్రజల మీద భారం వేయబోతున్నారు? రాష్ట్ర ఎక్సయిజ్ నుండి రు. 500 కోట్లు ఆశిస్తున్నారు. ప్రాజెక్టులు కడుతున్నారు, బాగుంది. ప్రాజెక్టులతోబాటు నీరు వస్తుంది. అప్పట్లో నీరు అడిగిన వారికల్లా మద్యమే. ఎక్కడ చెయ్యి పెట్టినా మద్యమే. ఇప్పుడు ప్రాజెక్టులతోబాటు యిది కూడా వస్తుందా? గమనించవలసిందిగా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: ఎక్సయిజ్ ద్వారా వచ్చే అదనపు ఆదాయం ఎట్లావస్తుందనే సందేహం నర్సింహయ్య గారికి వచ్చింది. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు గారు కూడా ఒక మాట అన్నారు. అప్పటికప్పుడు జవాబు చెప్పడం ఎందుకని ఆలోచిస్తూ వున్నా. నర్సింహయ్య గారికి మనవిచేసేది ఏమిటంటే, మద్యం అమ్మకాల ద్వారా కానివ్వండి, ట్యాక్సెస్ ద్వారా కానీయండి, రావలసిన ఆదాయంలో చాలా భాగం రాష్ట్ర ఖజానాకు రాకుండా పక్కదార్లు పడుతోంది. చాలా పెద్ద మొత్తంలో పక్కదార్లు పడుతోంది. పక్కదార్లు పడుతున్న డబ్బు ఖజానాకు రప్పించే ప్రయత్నం చేయడం కష్టసాధ్యం కాదు. దీనికి విధానపరమైన నిర్ణయాలు అక్కరలేదు. పక్కదార్లు పడుతున్న డబ్బును ఖజానాకు రప్పించే ప్రయత్నం మాత్రమే.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆర్థికమంత్రిగారికి ధన్యవాదాలు. ఎందుకంటే మరీ ఎక్కువ త్రాగించము, వారే ఎక్కువ త్రాగించారు అని అంటున్నారు. సేల్స్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ వల్ల వేల, కోట్ల రూపాయలు పెద్దలు కట్టకుండా వున్నవి పక్కకు వున్నాయి. గతంలో పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో చూశాము. పెద్దలు సాంబశివరాజు కూడా వున్నారు. రు. 8 వేల కోట్లు, రు. 9 వేలకోట్లు, రు. 10 వేల కోట్లు రాబట్టడానికి చూడండి. ఎక్సయిజ్‌కు సంబంధించి ఆ రకంగా రాబడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

కేటాయింపుల విషయంలో ఆర్థిక మంత్రిగారికి, ప్రభుత్వానికి ఒక విషయం తమ ద్వారా మనవి చేయదలచుకున్నాను. ఎకౌంట్స్, ఎకౌంట్స్ అంటే లెక్కలు. ఏ వర్గానికి ఎంత యిచ్చారు, ఎక్కువా, తక్కువా అనేది కాదు. అందరి వెల్ఫేర్ కావాలి. ప్రభుత్వానికి సామాజిక దృక్పథం రావాలి. సామాజిక, ఆర్థికపరమైన దృక్పథంతో కేటాయింపులు కొంతవరకు వున్నాయి. నాలుగు మాసాలు వారే (టిడిపి) నడిపారు. మీకు ఎనిమిది మాసాలే మిగిలాయి. అందుకే నేను '' తెలుగు కాంగీ బడ్జెట్'' అన్నాను. నేనన్న దానిలో పొరబాటు లేదనుకుంటాను. మాజీ ముఖ్యమంత్రి ఎవరయ్యా అంటే సియంఒ, హి ఈజ్ నాట్ సియం . లెక్కలు బాగా చేయగలుగుతారు వారు. మీరు లెక్కల వైపు పోకుండా, సామాజిక, ఆర్థిక దృక్పథంతో కేటాయింపుల విషయంలో వుండండి.

అధ్యక్షా, పరిశ్రమలకు సంబంధించి చాలావరకు మూతపడ్డాయి. ఏ రకంగా చేస్తున్నారు? పరిశ్రమల విషయంలో నిపుణుల కమిటీని వేసి ఎన్నిటిని రిఓపెన్ చేసి ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్ చేయగలరో గమనించండి. రాజశేఖర రెడ్డిగారు అపోజిషన్ లీడర్‌గా వుండగా, ఆందోళన జరిగిన ప్రతి కార్యక్రమంలో మేము పాల్గొన్నాము. కాంట్రాక్ట్ లెక్చరర్స్, విశ్వ విద్యాలయ లెక్చరర్స్, పార్ట్‌టైమ్ లెక్చరర్స్, ఐసిడియస్, అంగన్‌వాడీ వర్కర్స్, క్రింది స్థాయి వారి దగ్గరకు పోయినాము. ప్రభుత్వ విధానాల వల్ల వారి ఆందోళన పెరిగింది. ప్రత్యేకంగా ఒక విషయం ఆర్థిక మంత్రిగారికి తమ ద్వారా మనవి చేయదలచుకున్నాను. మీరు సంస్కరణలు చేస్తున్నారు. అందువల్ల నష్టపోతున్న వారి పరిస్థితి ఏమిటి? 1990– 2001 సంవత్సరాల ఆధారంగా ఎకనమిక్ సర్వే జరిగింది. 2000 సంవత్సరం నాటికి ఆసర్వే ప్రకారం 1266 పరిశ్రమలు వున్నాయి. అందులో వున్న క్యాపిటల్ రు. 23,556 కోట్లు. ఉపాధి దొరికిన ఉద్యోగులు 55 లక్షల 63 వేలమంది. కానీ ఈ సంస్కరణల అమలు తరువాత కంపెనీలు 1467కి పెరిగాయి. పెట్టుబడి మాత్రం రు. 23 వేల కోట్ల నుండి రు. 15 వేల కోట్లకు తగ్గింది. ఉద్యోగులు 55 లక్షల నుండి 21 లక్షలకు తగ్గారు. అంటే సగానికి సగం వుంది తగ్గుదల. నేను ఎకనమిక్ సర్వే 2000 సంవత్సరం ఆధారంగా చెబుతున్నాను. సంస్కరణలు ఏ విధంగా ఉపాధి అవకాశాలను మింగుతున్నాయనేది గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొందరు ఫారిన్ ఎడ్వయిజర్స్ వున్నారు. వీరు ఏమి చేస్తారు? వీరి వల్ల వేల కోట్ల రూపాయల నష్టం మన ఖజానాకు వస్తోంది. మన దేశంలోను, మన రాష్ట్రంలోను ఎడ్వయిజ్ చేయగలిగిన వారు వున్నారు. ఫారిన్ ఎడ్వయిజర్స్‌కు చరమగీతం పాడతారా, లేదా?

(బెల్)

అధ్యక్షా, ముగిస్తాను. ఈనాడు కేంద్రంలో వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది వ్యవసాయ రంగానికి, సాగునీటికి, విద్యుత్తుకు, దుర్భిక్షంలో వున్న రైతులను ఆదుకోవడానికి, పనికి ఆహారపథకం ద్వారా ఉపాధి అవకాశాలు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం రూపకల్పన, కేంద్రం వివిధ పథకాల కోసం యిచ్చే డబ్బుకు మ్యాచింగ్ గ్రాంట్ యిచ్చి, ఆయొక్క పథకాలు అమలుచేయడానికి తగు విధంగా , చక్కటి స్ఫూర్తితో ఈ ప్రభుత్వం వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను. 1998 నుండి 2004 వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్‌ను ఇటువైపున్న పెద్దలు యివ్వలేదు. అందువల్ల కేంద్రం నుండి డబ్బు రాలేదు. ఇప్పుడు మీరు ప్రభుత్వంలో వున్నారు కాబట్టి మీరు ఏమి చేయబోతున్నారనేది ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

35 లక్షల రేషన్ కార్డులను యిచ్చారు. '' కోటి వరాలు'' పెట్టినందుకు కోటి దండాలు, చాలాట సంతోషం . మేము యిక్కడి నుండి రేషన్ కార్డ్స్ అంటే , మమ్మల్ని సస్పెండ్ చేసి మార్షల్స్‌తో అప్పటి ప్రభుత్వంలో ఎత్తివేశారు. బూజుపట్టిన కమ్యూనిస్టులు అని అన్నారు. 35 లక్షల రేషన్ కార్డులకు సంబంధించి కొంతమంది అనర్హులు వున్నారు. ఆ విషయంలో రెవ్యూ చేయాలి. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలి. ఓటమి భయంతో వారు చేసినా సరే, ప్రజలు వారిని ఓడించారు. చివరగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఎవరు ఏరకంగా అనుకున్నాసరే, గతంలో వచ్చిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేక బడ్జెట్. ఇప్పటి బడ్జెట్ ప్రజలకు అనుకూలమైన బడ్జెట్‌గా కనబడుతోంది, కానీ యింకా ఎనిమిది మాసాలే మిగిలింది. గతంలో ఎస్టిమేటెడ్ బడ్జెట్‌లో కంటే రివైజ్డ్ బడ్జెట్‌లో కేటాయింపులు తక్కువగా వుండేవి. రామకృష్ణుడు గారు యిక్కడే వున్నారు. 2002 – 03 సంవత్సరంలో అంచనా వేసిన అప్పు రు. 14 వేల కోట్లు కాగా అది రు. 23 వేల కోట్లకు పెరిగింది. ఎందుకు ఆ విధంగా అప్పులు పెరిగాయి? ఏమి నేచురల్ కెలామిటీస్ వచ్చాయి? ఆ రకంగా కాకుండా మీ అంచనాలు సరియగు విధంగా వుండడం కోసం కృషి చేయండి.

ఇప్పుడున్న పరిస్థితుల్లో రిటైర్డ్ ఉద్యోగులు ఎంతో ఆందోళనతో వున్నారు. వీరిని ఏమి చేయబోతున్నారు? పెన్షన్ ఫిక్సేషన్ కొరకు ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకులు కమిటీ వేశారు. వారికి ఏదో కొంత 0ఉపశమనం కలగడం కోసం మీరు ప్రయత్నం చేయండి. అంతే కాకుండా ఉద్యోగులను యిబ్బందుల పాలు చేయడం కోసం కాంట్రాక్ట్ వ్యవస్థను పెట్టారు. కాంట్రాక్ట్ విధానం

సరి అయినది కాదు. అందువల్ల వారిలో జవాబుదారీతనం వుండదు. మీరు ఏ విధంగా చేయబోతున్నారు? అంతేకాకుండా యిందులో కొంత అవినీతికి కూడా ఆస్కారం వుంది. అవినీతి జరకకుండా వుండడం కోసం ఏ రకం చర్యలు తీసుకోబోతున్నారు? '' వెలుగు'' కు సంబంధించి మండల్ ఆఫీస్‌కు యంఆర్‌వోకు, యండివోకు సంబంధం లేదు. రోజుకు 50 రూపాయలు యిస్తే వారే తయారు చేస్తారు. ప్రణాళికల కోసం లారీల కొద్దీ, టన్నుల కొద్దీ పేపర్లు తయారు చేస్తే ప్రయోజనం లేదు. ఇది పెద్దలు మేయడానికి ఉపయోగపడుతోంది. దీన్ని ఎలా రెవ్యూ చేస్తారో చెప్పండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో చేనేత కార్మికులు ఆందోళనతో వున్నారు. వారి వద్ద వున్న బట్టను మీరు ఎలా వాడుకుంటారు? ప్రభుత్వావసరాల కోసం ఆ బట్టను తీసుకోండి. వారి నుండి ప్రభుత్వావసరాల కోసం ఖరీదు చేయవలసిందిగా కోరుతున్నాను.

మ 1.20

ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో అభద్రతా భావానికి గురైన ప్రతి వర్గానికి మీరు ఏ రకమైన సంకేతం ఇవ్వబోతున్నారు? మీరు ఆ రకమైన సంకేతం ఇవ్వలేము, మా వల్ల కాదు అంటే ఇది అన్ని రకాల ప్రజలు గమనిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా గ మనించమని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఏది ఏమైనా ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో మనం అర్థం చేసుకోవలసింది ఏమంటే ఈ అభద్రతా భావానికి గురైన అన్ని వర్గాల వారిని ఆదుకోవాలి. పి.ఆర్.సి కి సంబంధించి, పెన్షన్ ఫిక్సేషన్‌కు సంబంధించి ఒకటి అర్థం చేసుకోవాలి. రైతులకు ప్రాజెక్టులు కట్టేదాకా అంటే అప్పటి వరకు వారి ఆందోళన ఆగదు. మా దగ్గర ఒక సామెత చెబుతారు. పెద్దల అమావాస్య వచ్చేవరకు ఆగు పెద్ద రొట్టె చేసి ఇస్తాను – కడుపు నిండా తిందువుగాని అంటే అప్పటి వరకు ఆకలి ఆగుతుందా? అందుచేత మీరు ప్రాక్టికల్‌గా చూడగలిగేవారు కాబట్టి వీరికి ఎంతో కొంత ఉపశమనం కలుగజేయడానికి చూడండి. మనకు ఎంతో దుబారా పోతోంది. దానిని సేవ్ చేయండి. పోతున్న దుబారాను సేవ్ చేసి వీరిని ఆదుకోవడానికి మీ వైపు నుంచి ప్రయత్నం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు డాక్టర్. ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్లి చూస్తే అక్కడ ఏమీ ఉండదు. ఈ సారి సూపర్ స్పెషాలిటీలో డాక్టర్స్ టోటల్‌గా వన్ పర్సెంట్ మిగిలిపోయారు. ఇదే పరిస్థితి పొద్దున కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ గాంధీ హాస్పిటల్ గురించి చెప్పారు. క్యాన్సర్ హాస్పిటల్‌కు సంబంధించి కేంద్రం నుంచి డబ్బు తీసుకు రావడానికి వీలు ఉంది. రాజశేఖర రెడ్డి గారు క్యాన్సర్ హాస్పిటల్‌కు సంబంధించి అదనంగా డబ్బు తీసుకు రావడానికి వీలు ఉంది. అన్ని రకాలుగా అధునాతన సౌకర్యాలను, వైద్యాన్ని ఇవ్వడానికి ఉంది. అటువైపు నుంచి చూడాలి. నీలోఫర్ హాస్పిటల్ పిల్లలకు సంబంధించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. ఏమి వచ్చిందో – మా ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి కల వచ్చిందంట. ఎన్.సి.కె. రెడ్డి, సూపరింటెండెంట్ గారిని తీసి పక్కన పారేశారు. నేను వెళ్లి చూసినప్పుడు ఎంతో కొంత అక్కడ పని జరుగుతోంది. ఎందుకు తీసి వేశారో నాకు అర్థం కాదు. అనాలోచితమైన నిర్ణయాలు ఈ అధికారులు చేయడం వల్ల నష్టం జరుగుతుంది. మీరు ఆలోచించండి. నీలోఫర్ హాస్పిటల్ డెవలప్‌మెంట్ కోసం అన్ని రకాలుగా ప్రయత్నం జరుగుతోంది. దాని కోసం చేయూత నివ్వండి. పేద వారికి, పేదవారి పిల్లలకు వైద్యం జరుగుతున్నది. ఈ ఆందోళనకు గురైన అన్ని వర్గాల వారి కోసం మనం ఆలోచించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏదైనా ఈ బడ్జెట్‌కు సంబంధించి మీరు ఎన్నికలలొ చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం కోసం ప్రజలకు సహకరించడం కోసం, ఆందోళనకు గురైన వర్గాలను ఆదుకోవడం కోసం ఆలోచన చేయాలి. సంస్కరణలకు సంబంధించి, ప్రపంచ బ్యాంకు అప్పులకు సంబంధించి వ స్తున్న దుష్పరిణామాలను తగిన విధంగా చరిత్రలో లేని అర్థం తీసుకు రావలసిన బాధ్యత ఉంది. మనుషులకు ఉపయోగపడవలసిన మానవీయ పద్ధతులలో సంస్కరణలు ఉండాలి తప్ప మరొక రకంగా కాదని చెప్పి, ఆ రకమైన బడ్జెట్‌ను, కేటాయింపులను ఉంచాలని చెబుతున్నాను. రైతాంగాన్ని, పేదలను, అన్ని వర్గాల వారిని ఆదుకోవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మన మాజీ ఆర్థిక మంత్రి గారు నా పక్కనే ఉన్నారు. చాలా విషయాలు చెబుతున్నారు. ఇంకా డిమాండ్స్ ఉన్నాయి. వాటిలో కూడా నేను మాట్లాడతాను. ఏది ఏమైనా ఇప్పుడున్న పరిస్థితులలో తగిన విధంగా ఈ బడ్జెటకు సంబంధించి ఉపయోగం జరగాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిలో మేము చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, విద్యుత్తుకు సంబంధించిన సంస్కరణల విషయంలో తగు విధంగా చూడాలని చెప్పి మనవి చేస్తూ ముగిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 08.30 AM tomorrow.

(The House then adjourned at 01.25 PM to meet again at 08.30 AM on Tuesday, the 29th June, 2004.)